RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 12 || సంచిక : 31 || గుంటూరు || మంగళవారం, జూన్ 03, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12

## తిరిగి చలామణిలోకి రూ. 2000 నోట్లు?

- ఇంకా ఆర్థిక వ్యవస్థలో రూ.6,181 కోట్ల విలువైన రూ.2000 నోట్లు
- 2025 మే 31 నాటికి 98.26% నోట్లు మాత్రమే వెనక్కి
- ఆర్‌బీఐ ఇష్యూ ఆఫీసుల్లో మార్చుకునేందుకు అవకాశం
- పోస్టాఫీసుల ద్వారా కూడా ఖాతాల్లో జమ చేసుకునే సౌకర్యం
- 2023 మే 19న రూ.2000 నోట్ల ఉపసంహరణ ప్రకటన





### భారత్, అమెరికాల మధ్య
## వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి

- వాణిజ్యం విషయంలో రెండు దేశాలు కలిసి పనిచేయాలనే భావనతో ఉన్నాయి
- ఈ సమస్యను ఇరుదేశాలు ద్వైపాక్షికంగా పరిష్కరించుకుంటాయి
- జూన్ చివరికి ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై అంగీకారం కుదిరే అవకాశం
- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



## రాజీనామా చేస్తా..


- జగన్‌కి లోకేష్ ఓపెన్ ఛాలెంజ్
- 'వైఎస్ జగన్ గారికి ఓపెన్ ఛాలెంజ్.. మీరు చేసిన ఆరోపణలు నిరూపిస్తే నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తా
- మీరు చేసిన ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పండి చాలు.
- 'మీ ఐదేళ్ల విధ్వంస పాలనలో ఒక్క కంపెనీ తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారు.

**ఇంటర్నెట్ డెస్క్**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్, ఫన్నీ.. ఫన్నీ సెటైర్లు విసిరారు ఏపీ మంత్రి నారా లోకేష్. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ జగన్ చేసిన ఆరోపణలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు లోకేష్. బురద జల్లి ప్యాలస్‌లో దాక్కోవడం కా దు.. చేసిన ఆరోపణలు నిరూపించండంటూ - మిగతా3లో

## కొల్లేరు వాసుల సమస్యను
# పరిష్కరించాలి

- పర్యావరణ పరంగా కీలకమైన కొల్లేరు సరస్సును తప్పక రక్షించుకోవాలి
- "కొల్లేరు నీటిని సముద్రంలోకి తీసుకెళ్లే ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాలి
- కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి.
- సీఎం చంద్రబాబు



**అమరావతి**

పర్యావరణం పరంగా కీలకమైన కొల్లేరు సరస్సును తప్పక రక్షించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కొల్లేరు వాసుల సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించాల్సి ఉందన్నారు. కొల్లేరుపై కేంద్ర సంస్థల ఆదేశాలు, పర్యావరణం, కాంటూరు అంశాలపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మంది ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కొల్లేరు కాలుష్యం కాకుండా డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలన్నారు. "కొల్లేరు నీటిని సముద్రంలోకి తీసుకెళ్లే ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాలి. కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య ఉన్నందున ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రతిపాదనలను సీఈసీ, సుప్రీంకోర్టు ముందుంచి వారిని ఒప్పించాలి. పర్యావరణంతోపాటు ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి. 2033 నాటికి రాష్ట్రంలో పచ్చదనం 37శాతానికి, 2047 నాటికి 50శాతం పెరగాలి" అని చంద్రబాబు అన్నారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, కలెక్టర్లు పాల్గొనాలని ఆదేశించారు. బస్టాండు, రోడ్ల పక్కన, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ట్రీ గార్డులతో మొక్కలు నాటాలని సూచించారు.




### కమల్ హాసన్ వ్యాఖ్యలను
## రాజకీయం చేయొద్దు

- కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్
- కర్ణాటక, తమిళనాడు మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉండాలి
- ఈ విషయాన్ని రాజకీయం చేయాల్సిన అవసరం లేదు

### బాబుగారూ.. మీ అనుభవం
# ఏం నేర్పింది?

- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి
- దశాబ్దాల అనుభవానికి ఏమైంది
- ఈ ఏడాది కాలంలోనే అడ్డగోలుగా అప్పులు చేసినా ప్రజలకు ఎలాంటి మంచి చేయలేకపోయారు
- ఆ అనుభవం ఈ ఏడాదిగా ఏం రాష్ట్రానికి ఏం ఇచ్చింది?.

**గుంటూరు**



చంద్రబాబు పాలన ఏడాదికి చేరువవుతున్న వేళ.. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్య చేశారు. దశాబ్దాల అనుభవానికి ఏమైందని.. ఈ ఏడాది కాలంలోనే అడ్డగోలుగా అప్పులు చేసినా ప్రజలకు ఎలాంటి మంచి చేయలేకపోయారని ఎక్స్ ఖాతాలో లెక్కలతో సహా సోమవారం ఆయన ఓ పోస్ట్ చేశారు. ఏడాది పాలనలో ఏపీ ఆర్థిక స్థితి.. చంద్రబాబు ప్రభుత్వం దిగజార్చుటంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "చంద్రబాబు గారూ.. దశాబ్దాల మీ అనుభవానికి ఏమైంది?. రాజకీయానుభవంతో పాటు ముఖ్యమంత్రిగా పని చేసి పాలనను లోతుగా అర్థం చేసుకున్నానని మీరే తరచూ చెబుతుంటారు కదా. కానీ, ఆ అనుభవం ఈ ఏడాదిగా ఏం రాష్ట్రానికి ఏం ఇచ్చింది?. కేవలం ఈ ఏడాది పాలనలో మీరు చేసిన అప్పులు.. ఐదేళ్ల మా హయాంలో చేసిన అప్పుల మొత్తంలో 44 శాతంగా ఉంది. ఒకవైపు వాస్తవం ఇలా ఉంటే.. మరోవైపు ఈ ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమం జాడే లేదు. మీ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ సరిగ్గా లేదనే వాస్తవాలను కాగ్, మోస్పి గణాంకాలే చెబుతున్నాయి" అంటూ ఒక పోస్ట్ చేశారాయన.



## టర్కీ ఆర్థికం.. అతలాకుతలం

- 2024లో టర్కీ భారత్‌కు ఆయుధాలు, రక్షణ సామగ్రి ఎగుమతులపై రహస్య నిషేధం విధించినట్లు ఆరోపణలు
- ఈ చర్యలు భారత్–టర్కీ సంబంధాలను మరింత దిగజార్చాయి.
- టర్కీ యొక్క పాకిస్థాన్ అనుకూల వైఖరి దీనికి ప్రధాన కారణంగా చెప్పబడుతోంది
- భారత్ ఈ నిర్ణయం ద్వారా జాతీయ భద్రతను పరిరక్షించడంతో పాటు, టర్కీ యొక్క పాకిస్థాన్ మద్దతు వైఖరికి గట్టి సందేశం

### అరాచక శక్తులను కాపాడటానికి
# రాజకీయాన్ని వాడుకోవద్దు

- తెనాలిలో వాస్తవ పరిస్థితులు తెలుసుకుని పర్యటన చేయాలి
- జగన్ ప్రభుత్వ హయాంలో తెనాలిని గంజాయి అడ్డగా మార్చేశారు
- దీంతో పోలీసులు సైతం మిమ్మల్ని ఆపలేరనే విధంగా గంజాయి బ్యాచ్ తయారైంది
- గంజాయి మత్తు ద్వారా ఎంతో మంది యువత చెడు మార్గం పడుతున్నారు
- మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మంగళవారం తెనాలిలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ పర్యటనపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. సోమవారం విజయవాడలో మంత్రి నాదెండ్ల మనోహర్ విలేకర్లతో మాట్లాడుతూ.. తెనాలిలో వాస్తవ పరిస్థితులు తెలుసుకుని పర్యటన చేయాలని వైఎస్ జగన్‌కు ఆయన సూచించారు. జగన్ ప్రభుత్వ హయాంలో తెనాలిని గంజాయి అడ్డగా మార్చేశారని విమర్శించారు. దీంతో పోలీసులు సైతం మిమ్మల్ని ఆపలేరనే విధంగా గంజాయి బ్యాచ్ తయారైందన్నారు. గతంలో తన స్నేహితుడి కుమారుడిని సైతం అడ్డుకొని దాడి చేశారని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. అయితే ఎన్నికల సమయంలో వైసీపీ అభ్యర్థి బహిరంగ సభలో ఐదు నిమిషాల్లోనే ఎన్నిక - మిగతా3లో

# సంపాదకీయం

## పార్లమెంటరీ డిప్లమసీ ప్రాముఖ్యత

పహల్గాం నేపథ్యంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసేందుకు భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిందని.. ప్రపంచానికి చెప్పటానికి మన పార్లమెంటు బృందాలు పలు దేశాలు పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేప థ్యంలో పార్లమెంటరీ దౌత్యం ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడం ముదావహం. రెండు దేశాల మధ్య వుండే చుట్టరికాన్ని దౌత్య సంబంధం అంటారు. ఇది రెండు ప్రభుత్వాల మధ్య నడిచే వ్యవహారం. ఈ వ్యవహారాన్ని నడపటానికి రాయబారులు, దౌత్య కార్యాలయాలు ఉంటాయి. ఇది ఒక ఎత్తైతే, రెండు దేశాల ప్రజల మధ్య సంబం ధాలను బలోపేతం చెయ్యటానికి అనధికార మార్గా లు చాలా ఉంటాయి. ఈ అనధికార మార్గాలు ప్రభుత్వ విధానానికి అనుగుణంగానే వుంటాయి. కానీ వీటి పరిధి విశాలంగా ఉంటుంది. ఈ మార్గాల్లో పార్లమెంటరీ దౌత్యం ముఖ్యమైనది. ఒక దేశ పార్లమెంటు నెరిపే దౌత్యంతో మరో దేశం సులభంగా కనెక్ట్ అవుతుంది. ఇది ఇరు ప్రజలకు మధ్య వ్యవహారం. అందుకే పార్లమెంటరీ దౌత్యాన్ని ట్రాక్ 2 డిప్లమసి అంటారు. పార్లమెంటు సభ్యులకుండే సౌలభ్యం దౌత్యవేత్తలకు ఉండదు. దౌత్యవేత్తలు ఒక చట్రంలో పని చేస్తారు. పార్లమెంటరీ బృందాలు ఒప్పందాలు చెయ్య వు. ఒడంబడికలు కుదుర్చుకోవు. అవి చేసేదల్లా ప్రజల మధ్య సుహృద్భావ వాతావరణం కలగ చెయ్యటమే. దౌత్యవేత్తలు ఒక మాట అన్నారంటే అది ప్రభుత్వ విధానం అవుతుంది. పార్లమెంటు సభ్యులు చెప్పేది ప్రజల మనోభావన. దానిలో ఒక భావోద్వేగం వుంటుంది. దాన్ని ప్రభుత్వ విధాన ప్రకటనగా చూడరు. పైగా వారి భాష దౌత్య భాషకు భిన్నంగా వుం టుంది. అందుకే పార్లమెంటు సభ్యుల మాటలు వినే వారు బాగా కనెక్ట్ అవుతారు. పార్లమెంటరీ దౌత్యం లో మరో ముఖ్యమైన విషయం, స్వదేశంలో ప్రభు త్వానికి విపక్షాలకు అభిప్రాయ బేధాలున్నా, విదేశీ గడ్డ మీద అందరూ ఒకే మాట మీద నిలబడతారు. ఇది మన సంప్రదాయం. అందుకే పార్లమెంటు బృం దాలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పనిచేసినా, వారి మాట పార్టీ విధానంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ విధానానికి అనుగుణంగా ఉంటుంది. ఇది మన పార్లమెంటరీ సంప్రదాయపు ఔన్నత్యం. విదేశాలతో సంబంధాలు పూర్తిగా ప్రభుత్వ పరిధిలోని అంశం. ఆ విషయాన్ని పూర్తిగా అవగాహన చేసుకునే పార్లమెంటు సభ్యులు వారి దౌత్యాన్ని నెరుపుతారు. పార్లమెంటరీ దౌత్యానికి ఫ్లెక్సిబిలిటీ ఉంటుంది. ఎందుకంటే దౌత్య అధికారు లకు లేని స్వేచ్ఛ వీరికి ఉంటుంది. అందుకనే కొన్ని సందర్భాల్లో ఒక ప్రభుత్వం మరో ప్రభుత్వానికి చెప్పటానికి వెనకాడే విషయాలను పార్లమెంటరీ దౌత్యం ద్వారా సాకారం అవుతుంది. పార్ల మెంటు బృందం ఒక దేశ పర్యటనకు బయల్దేరే ముందు ఆ బృందంలో సభ్యులు ఎవరు అనేది ఆయా పార్టీల నేతలు నిర్ణయిస్తారు. ప్రస్తుత సంద ర్భంలో ఆ సంప్రదాయాన్ని ప్రభుత్వం పాటించ లేదు. ఇటువంటి సమయంలో రాజకీయ కోణం లేకపోతే బాగుండేది. దేశ ప్రయోజనం ముఖ్యమైన ప్పుడు అన్ని పార్టీలను కలుపుకొని పోవాలి కదా. అలా చేయకపోవటం అనుచితం. దానిమీద వివాదం చెయ్యటానికి ఇది సరైన సమయం కాదు. పార్లమెంటరీ బృందం పర్యటనకు ఒక దేశం వెళ్లే ముందు చాలా కసరత్తు ఉంటుంది. అక్కడ చర్చల్లో ఏ అంశాలు ప్రస్తావనకు వస్తాయి? దానికి మన వారి స్పందన ఎలా వుండాలి? అవతలి వారితో మనం ఏ అంశాలను, ఏ మేరకు కదపాలి? అన్న విషయాల మీద విదేశాంగ శాఖ అధికారులు పార్లమెంటు సభ్యుల బృందానికి బ్రీఫింగ్ ఇస్తారు. సదరు బృందం పర్యటించే దేశానికి మనకు మధ్య వున్న సంబంధాల బలం, బలహీనత లాంటి అంశా లను అధికారులు వివరిస్తారు. ఆ అవగాహనతో పార్లమెంటు సభ్యులు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తారు. ప్రభుత్వ అధినేతలుగానీ, మంత్రులుగానీ, దౌత్య అధికారులుగానీ వ్యవహరించటానికి కొన్ని ప్రోటోకాల్స్ వుంటాయి. పార్లమెంటు సభ్యులు ఈ ప్రోటోకాల్ చట్రంలో వుండరు. వీరికుండే సౌలభ్యం దౌత్యవేత్తలకు ఉండదు. పార్లమెంటు సభ్యులకు అనేక వర్గాలతో మాట్లాడుకునే స్వేచ్ఛ ఉంటుంది. ఆ వర్గాల వారు పార్లమెంటు సభ్యులతో పాటుగా, ఆ దేశ మేధావులు, కవులు, కళాకారులు, విద్యా వేత్తలు, మీడియా సంస్థలు, అక్కడ స్థిరపడిన మన దేశపు సంతతి వారు.. వీరందరితో కలివిడిగా మాట్లాడే అవకాశం పార్లమెంటు బృందాలకు ఉంటుంది. అందుకే 'ఆపరేషన్ సిందూర్'ను ప్రపం చానికి చెప్పటానికి, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కూడగట్టటానికి భారత ప్రభుత్వం పార్లమెంటరీ బందాలను పలు దేశాలకు పంపిస్తోంది. ఈ మధ్యకాలంలో దేశాల ప్రజల మధ్య ద్వైపాక్షిక సత్సంబంధాలు బలోపేతం అవ్వటానికి పార్లమెంటు దౌత్యం ఒక ముఖ్యమైన ఛానల్‌గా ప్రాచుర్యంలోకి వచ్చింది. పార్లమెంటు బృందాలు మరో దేశంలో పార్లమెంటు సభ్యులకు మన దేశం పట్ల సుహృద్భావ వాతావరణం కలిగిస్తాయి. అలాగే ఇతర దేశాల పార్లమెంటు బృందాలు కూడా మన దేశంలో పర్యటించినప్పుడు వారి దేశపు విధానాలకు అవగాహనా కల్పిస్తుంటాయి. ఇది పార్లమెంటరీ వ్యవస్థలో నిరంతరం జరిగే ప్రక్రియ. పార్లమెంటరీ దౌత్యాన్ని బలోపేతం చెయ్యటానికి మన దేశంలో పార్లమెంటరీ మైత్రీ సంఘాలు వున్నాయి. అవి రష్యా, చైనా, జపాన్, దక్షిణ కొరియా, మంగోలియా, వియత్నాం, శ్రీలంక, యూరోపియన్ యూనియన్, లాటిన్ అమెరికా లాంటి ప్రాంతాలతో అనుసంధా నమై మైత్రీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. మరోవైపు బహు పాక్షిక పార్లమెంటు సంబం ధాలు నెరపటానికి కొన్ని అంతర్జాతీయ వేదికలు న్నాయి. అందులో ముఖ్యమైనవి కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ), మరొకటి ఇంటర్ పార్ల మెంటరీ యూనియన్ (ఐపీ యూ). ఈ వేదికలు నిర్వహించే సమావేశాలు ఒక ఎజెండా ప్రకా రం నడుస్తాయి. ఉదాహరణకు పర్యావరణ సమతుల్యం, ఆహార భద్రత, బాలల హక్కుల పరిరక్షణ, లాంటి అంశాలు. ద్వైపాక్షిక సంప్రదింపులు ఒక ఎజెండా చట్రంలో ఇరుక్కొని వుండవు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేపట్టవలసి వచ్చిందీ ప్రపంచానికి చెప్పటానికి మన పార్లమెంటు సభ్యు లు సరైన ప్రతినిధులు. ఉగ్రవాద ఘాతుకాలకు మనం బలి అవుతున్నాం కాబట్టి మన పోరాటం మనం చెయ్యాలి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలను ఒప్పించాలి. మన పార్లమెంటు బృందాలు ఉగ్రవాదం మీద మన దేశం వైఖరిని వివరిస్తారు. ఈ వివరణ కేవలం విదేశీ పార్లమెంటు లకే కాక అక్కడ ప్రజా జీవితాన్ని ప్రభావితం చేసే పలుకుబడిగల వర్గాల వారికి కూడా వివరిస్తాయి. ఉగ్రవాదం జరిపే నరమేధానికి మన దేశం ఏ విధంగా నష్టపోయింది, ఏ విధంగా ఇప్పటివరకు సహనం వహించిందీ వివరిస్తారు. ఇవి ఇరు దేశాల ప్రజల మధ్య జరిగే సంప్రదింపులు. అవతలి వారు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వటం, సందేహా లను నివృత్తి చెయ్యటం, అమాయక ప్రజలు ఉగ్ర వాదానికి ఏవిధంగా బలి అవుతున్నారో వివరించటం ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఉగ్రవా దానికి వ్యతిరేకంగా మనం చేసే పోరాటానికి ప్రపం చ మద్దతు కూడగట్టటానికి గట్టి ప్రయత్నం. 'ఆపరేషన్ సిందూర్' అనే సైనిక చర్య ద్వారా పాకిస్తాన్‌లో వున్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాము. కానీ ఉగ్రవాదం ధ్వంసం కాలేదు. అది ధ్వంసం కావాలంటే ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. అందు కోసం పాకిస్తాన్ మీద ఒత్తిడి తేవాలి. ఉగ్రవాదం ముప్పు ఎప్పుడు, ఎక్కడ కాలు మోపుతుందన్న విషయంలో ప్రపంచమంతా అప్రమత్తంగా ఉండవల సిన ఆవశ్యకతను, బాధను అనుభవించిన జాతిగా మనం వివరించాలి. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో పాకిస్తాన్ అదేపనిగా అణ్వస్త్రాల ప్రస్తావన తేవటం ఒక విఫల మైన రాజ్యం చేసే బాధ్యతారాహిత్య ప్రేలాపనగా ప్రపంచానికి మనం చూపెట్టాలి. ఉగ్రవాదాన్ని ప్రపంచం ఒకింత ఉదాసీనతతో చూసినా, అణ్వ స్త్రాల విషయం అలా కాదు. 1945లో హిరోషిమా, నాగసాకి నగరాల మీద అణుబాంబులు వేసినప్పటి నుంచి నేటి వరకు అణ్వస్త్రాలను యుద్ధంలో ప్రయోగించాలన్న ఆలోచన ఎవరికీ రాలేదు, ఒక్క పాకిస్తాన్‌కి తప్ప. 1945 తరువాత ప్రపంచంలో ఎన్నో యుద్ధాలు జరిగాయి. కానీ ఏనాడూ అణు బాంబుల ప్రస్తావన తెరపైకి రాలేదు. అణ్వా యుధాలు ప్రయోగించితే మానవాళి మొత్తం న్యూక్లి యర్ నిర్యాణం ఎదుర్కోవలసి ఉంటుంది. కాబట్టి అస్థిరమైన రాజకీయ వ్యవస్థ చేతిలో అణ్వాయుధాలు ఎంత ప్రమాదమో, అ లాంటి ఆయుధాలను నిర్వీ ర్యం చేయవలసిన అవ సరం గురించి ప్రపంచానికి నొక్కి వొక్కాణించాలి. ఈ ప్రక్రియలో మన పార్లమెంటు బృందాలు అనుకున్న ఫలితాలు సాధిస్తాయని ఆశిద్దాం.

# జాతి నిర్మాణానికి యువశక్తి కీలకం

జాతి నిర్మాణంలో యువత పాత్ర చాలా కీలకం అన్నది నిర్వివాదాంశం. నేటి యువతే రేపటి భవిత అంటారు. యువతకు గల శక్తి అంతులేనిది, అపారమైనది. దేశ ఉన్నతికి, ఔన్నత్యానికి ఈ శక్తిని ఫణంగా పెడితే అన్నీ తిరుగులేని విజయాలే ఉంటాయి. వారి విజయాలు వ్యక్తిగతం మాత్రమే కాదు, సామాజికమైనవి. తద్వారా జాతీయం, అంతర్జాతీయం అయినవి. ఈ శక్తి ఎప్పుడూ అనుకూల పథంలో సాగాల్సి ఉంది. యువ శక్తి దేశానికి ఎంత మేలు చేస్తుందో .. గతి తప్పితే అంతకు రెట్టింపు కీడుచేస్తుంది. యువత సామాజిక స్పృహ కలిగి ఉండాలి. యువత మద్యపానం, దూమపానం, మాదక ద్రవ్యాలు వంటి దురలవాట్లకు బానిసలు కాకుండాఉండాలి. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి , గ్రామాభివృద్దికి కృషి చేయాలి , యువత ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోవాలి. 50 శాతం యువత నేడు ఉద్యోగాల కోసం ఆన్‌లైన్ ద్వారా అన్వేషించడం చూస్తే ఉద్యోగ వేట తీరుతెన్నులూ మారిపోతు న్నాయని తేలుతోంది. అంతేకాదు, రోజూ రవాణా రద్దీలో ఇరుక్కునే కన్నా ఇంటి నుంచి ఆన్‌లైన్‌లో పనిచేయడానికి ఇష్టపడుతున్నారు. ఐటీ విప్లవం వల్ల కంపెనీలూ దీన్ని నెమ్మదిగా ప్రోత్సహిస్తున్నాయి. పని వేళలను మార్చుకునే సౌలభ్యాన్నీ ఇస్తున్నాయి. భారత్‌లో ఇప్పటికే 43 శాతం ఉద్యోగులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించు కుంటున్నారని ఒక సర్వే తెలిపింది. అదే సమయంలో తమకు ఇష్టమైన ఉద్యోగాలను, వేతనాలను పొందగలమనే నమ్మకం యువతలో ఉండటం లేదనీ స్వయంగా రిజర్వు బ్యాంకు అధ్యయనం తెలిపింది. అందుకే భారత్‌లో సంభవిస్తున్నది...ఉపాధి రహిత అభివృద్ధి అని రాజకీయ పార్టీలు విమర్శిస్తున్నాయి. ఈ పరిస్థితిలో యువత ఉద్యోగాన్వేషణ కన్నా సొంత వ్యాపారాలు పెట్టుకోవడం మేలని భావిస్తున్నారు. నేటి తరానికి బాధ్యతలు గుర్తు చేసేందుకు, ప్రభుత్వాలు, యువతకు గల శక్తిని చాటి చెప్పేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతునే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం వారి ఆకాంక్షలకు దన్నుగా వివిధ పథకాలతో ముందుకు వస్తున్నది. వారు ఉద్యోగ వ్యాపారాల్లో రాణించడానికి కావలసిన నైపుణ్యాలను అందించడానికి స్కిల్ ఇండియా కార్యక్రమాన్ని ప్రకటించింది. కానీ, ఈ పథకాలు ఆచరణలో ఆశించిన ఫలితాలను ఇవ్వలేక పోతున్నాయి. నైపుణ్యాలను తాజా పరచుకోవడానికి, కొత్త నైపుణ్యాలను అలవరచు కోవడానికి, ఈ సహస్రాబ్ది యువత కృషి చేయక తప్పదు. అందుకు అవసరమైన వసతులను అమర్చడం తమ బాధ్యత అని ప్రభుత్వం, కార్పొరేట్ రంగం, విద్యా వ్యవస్థలు గుర్తించి కార్యోన్ముఖం కావాలి. రేపటి ప్రపంచంలో రాణించడానికి తగు నైపుణ్యాలను అలవరచు కోవాలి. కాలంతోపాటు తామూ మారుతూ సమయస్ఫూర్తితో అవకాశాలను అంది పుచ్చుకోవాలి. ఉదాహరణకు ఆటోమేషన్, ఏఐ వల్ల ఐటీ రంగంలో ఉద్యోగాలు తగ్గడంతో ఇంజినీరింగ్, సైన్స్ పట్టభద్రులు డిజిటల్ మార్కెటింగ్ వంటి కొత్తదారులు వెతుక్కుంటున్నారు. సిబ్బంది అంతా ఒకే కార్యాలయంలో లేక కారా?నాలో కలిసి పనిచేసే రోజులు పోతున్నాయి. మేనేజర్ ఒకచోట ఉండి, వేర్వేరు ప్రాంతాల్లోని సిబ్బందితో పనిచేయించే రోజులు వచ్చాయి. సామాజిక మాధ్యమాల్లో, స్మార్ట్ ఫోన్లలో మాటామంతీ జరపడంలో ఆరితేరిన నేటి తరం, ఈ తరహా రిమోట్ నిర్వహణలో సులువుగా ఇమిడి పోగలుగుతుంది. ఆశలు, ఆశయాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను గుర్తించి, వాటిని అధిగమించడానికి ఆచరణీయ ప్రణాళికలను చేపట్టడం ప్రభుత్వ విధి. కార్పొరేట్ రంగం కూడా యువ సిబ్బంది ఉద్యోగంలో, జీవితంలో విజేతలుగా ఎదగడానికి తోడ్పడే నిర్వహణ విధానాలను అనుసరించాలి. 21వ శతాబ్దంలో విజయ సాధన అంత తేలిక కాదని యువతరం అనుభవంలో తెలిసి వస్తున్నది. నేడు జీవితంలో రాణించాలంటే ఐఐటీ, ఐఐఎంల వంటి ఉత్కృష్ట విద్యా సంస్థల్లో పట్టభద్రులవక తప్పదనే భావన నెలకొంది. రేపటి కృత్రిమ మేధ యుగంలో భారత్ తరహా బట్టీ చదువులకు స్థానం ఉండదు. అలాంటి చదువులతో చేసే ఆనవాయితీ పనులను మనుషులకన్నా యంత్రాలే అత్యంత సమర్థంగా చేయ గలుగుతాయి. నాలుగో పారిశ్రామిక విప్లవానికి సృజనశీల విద్య చోదకశక్తి కానుంది. ఆ విప్లవంలో అగ్రగాములుగా ఎదగాలంటే అభ్యాస, ఆచరణలను అత్యుత్తమంగా మేళవించాలి. అటువంటి ఉత్తమ గుణ సమ్మేళనం జర్మనీ, ఫిన్లాండ్ వంటి దేశాల విద్యా విధానాల్లో కనిపిస్తున్నది. వాటి నుంచి ఇతర దేశాలు నేర్చుకోవలసింది ఎంతో ఉంది. మొక్కుబడి చదువులు, బట్టీయం చదువులకు ముమ్ముందు స్థానం ఉండదు. ఈ వాస్తవాన్ని గుర్తెరిగి విద్యార్థులు చొరవ, సృజన శీలతలను ఇనుమడింప జేసుకోవాలి. వారికి కావలసిన ప్రాతిపదికను తల్లిదండ్రులు, గురువులు, పాలకులు ఏర్పరచాలి. ఆ పని చేసినప్పుడు మాత్రమే యువతరం భారత సామాజిక, ఆర్థికాభివృద్ధికి మూలస్తంభాలుగా నిలబడగలుగుతుంది!

# సైకిల్ సామాన్యుని రవాణా సాధనం..

సైకిల్ మానవ జీవితంతో మమేకమైన ముఖ్యమైన వాహనం. మామూలుగా మనిషి పరుగెత్తే వేగం కంటే ఆరు రెట్ల వేగంతో ఇది ప్రయాణం చేయగలదు. దాని బరువు కంటే డజను రెట్ల బరువును మోసుకెళ్ళ గలదు. శబ్దం చేయకుండా ఇది ప్రయాణం చేయగలదు. ప్రధానంగా రోడ్డు ఉన్నా లేకున్నా, అన్ని రకాల రోడ్లపై వెళ్ళటం, ఎక్కడైనా సరే ఆపడానికి వీలుండటం కారణాలుగా అనేక దేశాల్లో సామాన్య మానవునికి అందుబాటులో ఉండే సాధారణ, రవాణా సాధనంగా సైకిలు పరిగణించ బడుతోంది. ఇది బహుళ ప్రయోజనకారి. ప్రయాణానికి, వ్యాయమానికి, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగ పడుతుంది. ఒకప్పుడు పనులను వేగవంతం, సులభ తరం చేయడంలో దీని పాత్ర ఎంతో ముఖ్యంగా ఉండేది. సైకిల్ సరళమైన, సరసమైన, పర్యావరణ అనుకూల రవాణా సాధనం. వైద్య, ఆరోగ్య పరంగా, క్రీడలు నిర్వహించేందుకు కూడా ఉపయో గిస్తుంటారు. ప్రస్తుతం మారుతున్న ఆధునిక కాలంలో సైకిల్ వాడకం గణనీయంగా తగ్గి పోయింది. ఎన్నెన్నో సౌకర్యాలు వచ్చి సైకిల్ వాడకం మరుగున పడిపోయింది. ప్రపంచ సైకిల్ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 3న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించ బడుతుంది. సైకిల్ వాడకం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. ప్రపంచ సైకిల్ దినోత్సవం నిర్వహణ కోసం 2016వ సంవత్సరం నుంచి ప్రపంచ సైక్లింగ్ అలయెన్స్ (డబ్ల్యూసీఏ), ఐరోపా సైక్లిస్ట్స్ సమాఖ్య (ఈసీఎఫ్)లు ఐక్యరాజ్య సమితిని విజ్ఞప్తి చేశాయి. 2018, ఏప్రిల్ లో 193 దేశాలు పాల్గొన్న ఐక్యరాజ్య సమితి 72వ సాధారణ సదస్సులో ఈ తీర్మానాన్ని ఆమోదించ బడింది. సైకిలు ఒక సాధారణమైన రవాణా సాధనము. ఇది మానవ శక్తితో నడపబడే రెండు చక్రాల వాహనము. దీనిని 19వ శతాబ్దంలో ఐరోపాలో మొదటి సారిగా ఉపయోగించారు. ప్రపంచంలో ప్రస్తుతం చైనాలో సైకిలు ఉపయోగం ఎక్కువగా ఉంది. విశ్వవ్యాప్తంగా ఇంచుమించు ఒక బిలియను సైకిళ్ళు ఉపయోగంలో ఉన్నట్లు అంచనా ఇవి మనుషులకు బొమ్మలు, వ్యాయామంలో, మిలటరీ, పోలీస్, సమాచార సరఫరా మొదలైన వివిధ రకాలుగా ఉపయోగ పడుతున్నాయి. సైక్లింగ్ ఒక రకమైన క్రీడ. రిక్షా ఒకరకమైన మూడు చక్రాల సైకిలు. సైకిలును మరింత చిన్నగానూ, వేగంగా పోయే లాగానూ చేయటంలో లాసన్ అనే ఇంగ్లండు దేశీయుడు కృతకృత్యుడయ్యాడు. రెండు చక్రాల నడుమ క్రాంక్ నీ, ఫెడల్ నీ తొలిసారిగా అమర్చింది ఇతడే. ఫెడల్ ని తొక్కినప్పుడు తొక్కేవాడి కాళ్ళ శక్తిని ఫెడల్ లకు అమర్చిన గేర్ చక్రం నుంచి వెనక ఇరుసు వద్ద ఉన్న చిన్న గేర్ చక్రానికి అందించటం కోసం స్వీడన్ కి చెందిన హాన్స్ రెనాల్డ్ ఒక గొలుసును వాడాడు. క్రమంగా చక్రాలకు స్పోక్ లు, బాల్ బేరింగులు, గేర్ లు, కూర్చోవడానికి స్ప్రింగ్ సీటు కనుక్కోబడ్డాయి. 1890 లో పెద్ద ఎత్తున సైకిళ్ళను తయారు చేయటంమొదలయ్యే సరికి అవి ఇంచుమించు ప్రస్తుతం వాడుతున్న నమూనా ప్రకారమే ఉండేవి. అయితే వాటికి అప్పట్లో టైర్లు మాత్రం లేవు. ప్రముఖ చిత్రకారుడు లియొనార్డో డావిన్సీ సైకిలును పోలిన రఫ్ స్కెచ్ లు కొన్ని గీశాడు. 1690 లో ఫ్రాన్సు జాతీయుడు దిసీవ్రాక్ సైకిలులాంటి వాహనాన్ని తొలిసారిగా రూపొందించాడు. దాన్ని "హాబీ హార్స్" అని పిల్చేవారు. దానికి పెడల్స్ లేవు. 1840 లో స్కాట్లాండు జాతీయుడైన కిర్క్ పాట్రిక్ మాక్మిలన్ పెడల్స్ ను జతచేసి నిజమైన సైకిలు రూపును కల్పించాడు. తర్వాత కొన్ని మార్పులకు గురిఅయి 1900 సంవత్సరంలో ఆధునికమైన సైకిలు తయారైంది. ఇది ఇప్పటి సైకిలు మాదిరే ఉండేది. రహదారి భద్రతను మెరుగుపరచడానికి, పాదచారులు భద్రతను కాపాడటానికి సైకిల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోంది. శారీరక శ్రమను బలోపేతం సామాజిక దూరాలను సులభతరం చేయడానికి ఉపయోగ పడుతుంది. సైక్లింగ్ కావల్సిన ఉత్తమ పద్ధతులను, సరైన మార్గాలను అవలంబించేలా సభ్య దేశాలను ప్రోత్సహిస్తోంది. డయాబెటిస్ ఉన్నవారికి ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించడానికి ప్రపంచ సైకిల్ దినోత్సవం కృషిచేస్తోంది. ఈ దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ స్వచ్ఛంద సంస్థలు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ సైకిల్ వాడకంపై, సైక్లింగ్ చేయడంవల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కలిగిస్తాయి. సమాజంలో సైక్లింగ్ సంస్కృతి తెర మరుగు కాకుండా చేయడానికి, ప్రోత్సహించడానికి కావాల్సిన ఉత్తమ పద్దతులను సరైన మార్గాలను అవలంబించేలా సభ్య దేశాలను ప్రోత్సహిస్తుంది. రహదారి భద్రతను మెరుగు పర్చడానికి సభ్య దేశాలను ప్రోత్సహించడమే కాకుండా పాదచారుల భద్రతను కాపాడడానికి సైకిల్ వాడకాన్ని ఎంతో ప్రోత్సహిస్తుంది. పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజు పెరుగుతున్న నేపథ్యంలో సైకిళ్లు కొనేందుకు, సైకిళ్లపై వెళ్లేందుకు ఇప్పటికి కొందరు ఆసక్తి చూపిస్తున్నారు. తాము వాడుకున్న సైకిళ్లను అపురూపమైన వస్తువులుగా నేటికీ భద్రంగా దాచి ఉంచిన వారూ ఉన్నారు. తాత, తండ్రుల నుంచి సైకిల్ రిపేరు జీవనోపాధిగా, కుటుంబ పోషణ చేస్తున్న వారెందరో ఇప్పటికీ ఉ న్నారు. సైకిల్ తొక్కడం వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయి. శారీరక వ్యాయమానికి సైకిల్ తొక్కడం ఎంతో మంచిది. బీపీ, మధుమోహం లాంటి వ్యాధులు దరిచేరకుండా ఉంటాయి. రోజుకు ఐదారు కిలోమీటర్లు సైకిల్ తొక్కినట్లయితే ఆరోగ్యానికి ఎంతో మంచిదని నిపుణులు సూచిస్తుంటారు. అంతేకాదు సైకిల్ తొక్కడం వల్ల శరీరం హుషారుగా పని చేస్తుంది. మానసిక ఉల్లాసం కలుగుతుంది. ఆరోగ్యం పది కాలాల పాటు పదిలంగా ఉంటుందని చెబుతుంటారు పెద్దలు. సైకిలు బొమ్మను ఒక ఎన్నికల గుర్తుగా భారతదేశంలో ఎన్నికల సంఘం వాడుతున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సమాజ్ వాది పార్టీ లకు ఎన్నికల గుర్తుగా సైకిలు బొమ్మ ఇవ్వబడింది.

# అనితర సాధ్యాలు సంగం లక్ష్మీబాయి సేవలు

తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు స్వాతంత్ర్య సంగ్రామంలో మహిళలను ముందుండి నడిపించిన ధీర వనిత ఆమె. బాలికల, స్త్రీల సంక్షేమం కోసం నిరంతరం తపించి, జీవితాంతం చిత్త శుద్ధితో పాటుపడిన సేవా నిరతికి ప్రతిరూపం ఆమె. స్వాతంత్ర్య సమర యోధురాలుగా తామ్రపత్ర గ్రహీత ఆమె. శాసన సభ్యురాలిగా, విద్యా మంత్రిణిగా, ఆంధ్రప్రదేశ్ సామాజిక, సంక్షేమ సలహా బోర్డు కోశాధికారిణిగా, హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా విభాగం కన్వీనర్‌గా, ఆంధ్ర మహిళా సభ సభ్యురా లిగా, అంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బాధ్యు రాలిగా సమర్థ వంతంగా పనిచేసి, ప్రశంసలు అందుకున్న బహుముఖ ప్రజ్ఞా శాలి ఆమె. ఆమే ఆంధ్రప్రదేశ్ నుండి లోక్‌సభ సభ్యురాలైన తొలి మహిళగా గుర్తింపు పొందిన సంగం లక్ష్మీబాయి. సంగం లక్ష్మీబాయి(జూలై 27, 1911 – జూన్ 3, 1979) 1911, జూలై 27 న ఘటకేసర్ సమీపం లోని ఒక కుగ్రామంలో జన్మిం చారు. బాల్యం లోనే తల్లి దండ్రులు, చిన్నతనం లోనే వివాహమై భర్త చని పోవడంతో ఆమె అనాథ అయ్యారు. చాలా చురుకైన బాలిక కావడంతో మద్రాసు ఆంధ్ర మహిళా సభలో చదువుకునే అవకాశం లభ్య మైంది. కార్వే విశ్వ విద్యాల యం, ఉన్నవ లక్ష్మీ బాయమ్మ ప్రారంభించిన శారదా నికేతన్, మద్రాసు ఆర్ట్స్ కళాశాలలో చదువు కున్నారు. అక్కడ ఉన్నత చదువుల అనంతరం తిరిగి హైదరాబాద్‌కు చేరు కున్నారు. నారాయణ గూడలో ఉన్న రాజా బహదూర్ వెంకట్రామి రెడ్డి ఉమెన్స్ కాలేజ్ హాస్టల్ బాధ్యతలు చూసు కుంటూనే మరోవైపు స్వాతంత్ర్యోద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఎంతోమంది మహిళలను ఉద్యమాల్లో భాగస్వాములను చేశారు. ఆమె సాంఘిక సేవలోనే పూర్తి సమయం వెచ్చించి ఆ తర్వాత రాజకీయాలలో చేరారు. ఆమె విద్యార్థిగా ఉన్న రోజులలో సైమన్ కమీషన్ ను వ్యతిరే కించారు. ఉప్పు సత్యాగ్రహం (1930–31) లో క్రియాశీలంగా పాల్గొని ఒక సంవత్సరం జైలు శిక్ష అనుభవించారు. స్వామి రామానందతీర్థ ఆధ్వర్యంలో సాగిన నిజాం వ్యతిరేక ఉద్యమంలో ముఖ్య పాత్ర వహించారు. 1932లో శాసనోల్లంఘనలో పాల్గొని అరెస్ట్ అయి రాయవెల్లూరు జైలులో శిక్ష అనుభవించారు. ఆమె వినోభా భావే యొక్క తొలి పాద యాత్రకు తెలంగాణ లో సారథ్యం వహించారు. 1950లో భూదానోద్యమ యాత్ర కోసం తెలంగాణకు వచ్చిన ఆచార్య వినోబా బావే ఉపన్యాసాలను తెలుగులోకి అనువదించారు. ఆయన సందేశాన్ని ప్రజల్లోకి తీసు కెళ్లడంతో పాటు 16 గ్రామాలు తిరిగి 314 ఎకరాల భూమిని సేకరించారు. 1947–48లో తెలంగాణ విమోచనో ద్యమం లోనూ పాల్గొన్నారు. విమోచన అనంతరం సేవా కార్యక్ర మాలలో పాల్గొన్నారు.

ఆమె 1952 లో నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజక వర్గం నుంచి హైదరాబాదు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. బూర్గుల రామకృష్ణారావు కేబినెట్‌లో విద్యాశాఖ సహాయ మంత్రిగా 1954 నుంచి 1956 వరకు బాధ్యతలు నిర్వర్తించారు. ఆమె హయాంలోనే తెలంగాణ జిల్లాల్లో బాలికల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు ప్రారంభ మయ్యాయి. మంత్రిగా సంపాదన మొత్తాన్ని స్త్రీ సేవాసదన్‌కు ఉపయోగించారు. 1955లో దాన్ని తన సహచరు లైన కేవీ రంగారెడ్డి, ఎ.శ్యామలా దేవి, పి.లలితాదేవి, పాశం పాపయ్య, ఎం.భోజ్‌రెడ్డితో కలిసి ఇందిరా సేవా సదన్‌గా రిజిస్టర్ చేయించారు. తద్వారా అనాథ మహిళలు, శిశువులకు ఉచిత విద్యనందించారు. సంతోష్ నగర్ చౌరస్తాలో ప్రస్తుతం ఐ.ఎస్.సదన్ గా పిలవబడుతున్న ప్రాంతంలో ఆమెకు రెండెకరాల స్థలంలో ఇల్లుండేది. తమ సొంత ఇంటిలోనే అనాథ శరణాల యాన్ని ప్రారంభించారు. అదే కాకుండా రాధికా మెటర్నిటీ హోమ్, వసు శిశువిహార్, మాశెట్టి హనుమంతు గుప్తా బాలికల ఉన్నత పాఠశాలల యొక్క స్థాపనలో ఆమె పాత్రలు మరిచి పోలేనివి. లక్ష్మీబాయి సేవల గురించి తెలుసుకున్న నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ స్వయంగా వచ్చి సాయం చేశారు. నాటి డిప్యూటీ సీఎం కొండా వెంకట రంగారెడ్డితో పాటు ఇందిరా గాంధీ కూడా సేవా సదనం నిర్వహణకు తోడ్పాటు అందించారు.

1957లో మెదక్ నియోజక వర్గం నుండి 2వ లోకసభకు ఎన్నికయ్యారు. 1962 లో 3వ లోకసభకు ఎన్నికయ్యారు. మూడవ సారి 1967లో 4వ లోకసభకు వరుసగా మెదక్ లోకసభ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు. హైదరాబాదు యాదవ మహా జన సమాజం అధ్యక్షురాలిగా, అఖిల భారత విద్యార్థి సంఘం ఉపాధ్యక్షు రాలిగా, హైదరా బాదు ఫుడ్ కౌన్సిల్, ఆంధ్ర యువతి మండలి అధ్యక్షు రాలిగా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ సామాజిక సంక్షేమ సలహా బోర్డుకు కోశాధి కారిణిగా, హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా విభాగ కన్వీనరుగా ఉన్నారు. ఆమె పద్దెనిమిదేళ్ల పాటు ఆంధ్ర మహిళా సభ సభ్యురాలిగా ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెసు కమిటీ బాధ్యురాలిగా కొన్నాళ్లు పని చేశారు. స్వాతంత్ర్య సమర యోధురాలిగా గుర్తించిన భారత ప్రభుత్వం ఆమెకు తామ్రపత్రం ఇచ్చి గౌరవించింది. 1979లో మరణించే వరకు లక్ష్మీబాయి స్త్రీలు, బాలికల సంక్షేమం కొరకు నిర్విరామ, అసమాన కృషి చేశారు.

# ప్రత్యేకతల సమాహారం దుగ్గిరాల జీవనయానం

తమ తాత తండ్రుల నాటినుండి నివాసముంటున్న తమ ఆవాస స్థానాలను వదిలి, కేవలం ఒక వ్యక్తి చెప్పిన మాటలను తూ.చా తప్పకుండా పాటించి ఒక నిరసన తెలియ జేయడం కోసం లక్ష్య సాధన ధ్యేయంగా గ్రామాలనే వదిలి వెళ్ళిన ఉదంతం చరిత్రలో ఎక్కడా జరిగి ఉండదు. భారత స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఒక అరుదైన స్ఫూర్తిదాయకమైన సంఘటన తెలుగు నేలపై జరిగింది. ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు కాదు వందలు కాదు, రెండు గ్రామాలకు చెందిన పదిహేడు వేల మంది ఆ సంఘటనలో స్వగ్రామాలు వదిలి సరి హద్దులు దాటి బయట సంవత్సర కాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ లక్ష్యం కోసం జీవితాలు గడపాలంటే అది సామాన్యమైన విషయం కాదు. అలా వేలాది మంది అభిమానాన్ని చూరగొని వారిని సంఘటితంగా ఒక్కటిగా నిలిపిన ఘనత ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, తెలుగు వాడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య దక్కుతుంది. 1919 లో బ్రిటిష్ ప్రభుత్వం చీరాల, పేరాల రెండు గ్రామాలను కలిపి మునిసిపాలిటీగా విలీనం చేసినపుడు, అధిక పన్నులు చెల్లించడానికి వ్యతిరేకంగా జరిగిన సహాయ నిరాకరణోద్యమానికి గోపాల కృష్ణయ్య నాయకుడు. ఇది స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యమైన గాంధీజీ సందర్శించి అభినందించిన చీరాల పేరాల సమరం సుప్రసిద్ధం, ముఖ్య ఘట్టం. స్వాతంత్ర్య సమర యోధుల్లో ప్రముఖుడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య (జూన్ 2, 1889 – జూన్ 10, 1928) ఆయన గొప్ప నాయకుడు, సాహసికుడు, వక్త, కవి, గాయకుడు. ఆంధ్ర రత్న బిరుదు బిరుదాంకితుడు. కృష్ణా జిల్లా, పెనుగంచిప్రోలు గ్రామంలో 1889 జూన్ 2 న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య జన్మించారు. ఆయన పుట్టిన మూడవ రోజునే తల్లి సీతమ్మ, మూడో ఏట తండ్రి కోదండ రామస్వామి మరణించారు. అప్పటినుండి పినతండ్రి, నాయనమ్మల సంరక్షణలో పెరిగారు. కూచిపూడిలోను, గుంటూరులోను ప్రాథమిక విద్య జరిగింది. హైస్కూలులో చదివే సమయంలోనే 'జాతీయ నాట్య మండలి' స్థాపించి సంగీత, నాటక కార్యక్రమాలు నిర్వహించారు. అయితే చదువుపై అంత శ్రద్ధ చూపక పోవడం చేత మెట్రిక్యులేషనులో తప్పారు. తరువాత బాపట్ల లో చదివి ఉత్తీర్ణుడయ్యారు. నడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావు అనే ఒక మిత్రుని సాయంతో 1911లో స్కాట్లండు లోని ఎడింబరో విశ్వ విద్యాలయంలో ఎం.ఎ. చదివారు. తరువాత ఆనంద కుమార స్వామితో కలసి కొంతకాలం పని చేశారు. 1916లో తిరిగి భారతదేశం వచ్చిన దుగ్గిరాల, నాటి జాతీయ ఉద్యమానికి కేంద్రంగా వున్న బందరులోని జాతీయ కళాశాలలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో నందికేశ్వరుడు రచించిన 'అభినయ దర్పణం' అనే గ్రంథాన్ని "The Mirror of Gesture," అన్న పేరుతో సంస్కృతం నుండి ఆంగ్లంలోకి అనువదించారు. ఇది 1917లో 'కేంబ్రిడ్జ్ – హార్వర్డ్ యూనివర్శిటీ ప్రెస్' వారిచే ప్రచురించ బడడం విశేషం. 1920లో మహానందిలో జరిగిన ఆంధ్రమహాసభకు అధ్యక్షుడిగా ఒక అంగవస్త్రం, ఒక కండువా, మెడలో రుద్రాక్షమాలతో ప్రత్యక్షమయ్యారు. నాటి నుండి దాదాపుగా ఆయన జీవితం శ్రీరామచంద్రునికే అంకితమన్న రీతిలో సాగింది. 1921 లో గుంటూరులో ఒక సభలో "ఆంధ్రరత్న" అన్న బిరుదుతో ఆయనను సత్కరించారు. 1921లో బెజవాడ కాంగ్రెస్ సమావేశాలను దుగ్గిరాల తయారు చేసిన వెయ్యిమంది ఎర్రని చొక్కా కుంకుమ బొట్టు ధరించిన ఆ రామదండు సేవా దళమే విజయవంతం చేశారు. రామదండు దుగ్గిరాలకు నమ్మిన బంట్లుగా మిగిలారు. ఆయనలోని ప్రతిభకు అలిండియా కాంగ్రెస్ కార్యదర్శి పదవి దక్కింది. ఆ పదవి దక్కించుకున్న అతి పిన్న వయస్కుడు, తొలి ఆంధ్రుడు ఆయనే. జాతీయ కాంగ్రెస్ ఆఫీసును విజయ వాడలో పెట్టించింది దుగ్గిరాల గోపాలకృష్ణయ్యే. కుటిల రాజకీయ నేతల మధ్య ఇముడలేక, 1923 తర్వాత రాజకీయాలు తనకు వద్దని దూరంగా జరిగారు. తాను వ్యక్తిగా కొత్త జీవితానికి శ్రీకారం చుట్టారు. తెలుగు నాట జానపద కళా రూపాల పునరుద్ధరణకు, గ్రంథాలయాల వ్యాప్తికి గోపాల కృష్ణయ్య ఇతోధికంగా కృషి చేశారు. ఆయన ప్రచారం చేసిన జానపద కళారీతులు – తోలు బొమ్మలాట, జముకుల కథ, బుర్రకథ, వీధి నాటకాలు, సాము గరిడీలు, గొల్ల కలాపం, బుట్ట బొమ్మలు, కీలు గుర్రాలు, వాలకాలు, గోసంగి, గురవయ్యలు, సరదా కథ, కిన్నెర కథ, కొమ్ము బూర, జోడు మద్దెల, పల్లె సుద్దులు, తూర్పు భాగోతం, చుట్టు కాముడు, పిచ్చికుంట్లవాళ్ళ కథ, సాధనా శూరులు, పలనాటి వీర విద్యావంతులు తదితరాలు ఉన్నాయి. 'సాధన' అనే ఇంగ్లీషు పత్రిక, 'రామదండు అనే తెలుగు పత్రికలు నడిపారు. కాంగ్రెస్ వారి అవలక్షణాలను నాడే ఎత్తి చూపిన పత్రికలు అవి. అటువంటి పత్రికలను మూతపడే వరకు ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు శ్రమించారు. వ్యక్తుల్లో ఇంత సంకుచిత భావం, ఈర్ష్యా ద్వేషాలు వుంటాయని దుగ్గిరాల భావించలేదు. అటువంటి నాయకుల మధ్య కలిసి పని చేయటం కన్నా రామభక్తుడిగా శేష జీవితం గడపటం మంచిదను కున్నారు. తన భార్య ఆభరణాలు, వెండికంచం అమ్మిన డబ్బులతో కోదండ రామాలయం, రామలింగే శ్వర ఆలయం నిర్మాణం చేపట్టాలని భావించి పునాదుల వరకు నిర్మించారు. తన యావదాస్తి ఆ దేవాలయాలకే చెందాలని బహిరంగ వీలునామా రాసి ఆంధ్ర పత్రికలో ప్రకటించారు. గుంటూరులో చిన్న ఇంట్లో మకాం మారగా అప్పటికే ఆయనకు క్షయవ్యాధి సోకింది. సొంత ఇంటిలో కన్ను మూయాలన్న కోరికతోనే గుంటూరులో ఊరికి చివరిలో చిన్న ఇల్లు నిర్మించే యత్నం చేశారు. కిటికీలు, తలుపులు కాకుండానే అంత్య కాలం అందులో గడపాలని గృహ ప్రవేశ తంతు ముగించారు. తనకు అన్నింటికీ ఆ రాముడే దిక్కు. అన్నీ రామలీలలే అని చెప్పుకున్నారు దుగ్గిరాల. 28 మే, 1928న గృహప్రవేశం చేసి చుట్టూ వున్న పేదలకు అన్నదానం చేశారు. తన జీవితం అయి పోయిందని ఆయనకు అర్థమై, జూన్ 10న వైద్యుడు చూసి పరవాలేదని చెప్పినా దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నమ్మలేదు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.



పరకాల జూన్ 2 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మరియు అమర ధామం వద్ద నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ..దశాబ్దాల నిరీక్షణ ఫలితం ఎన్నో ప్రాణ త్యాగాలకు సమాధానం మన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కొట్లాడు తెచ్చుకున్న మన తెలంగాణలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ లోని ప్రధాన అంశాలపై బడుగు బలహీన వర్గాల, దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారి యొక్క ఆర్థిక అభివృద్ధితోపాటుగా తెలంగాణ యొక్క రెవెన్యూ పెంచుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఇది మీ ప్రజా ప్రభుత్వం, ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలను త్రిప్పి కొట్టాలని అన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలకుల నిర్వాహకం వల్ల గాని అవినీతి వల్ల ఆంధ్ర నాయకత్వాని కంటే ఎక్కువగా కెసిఆర్ కుటుంబంవే దోచుకుతిన్నారని అన్నారు. 16వేల కోట్ల మిగులు బడ్జెట్తో ఏర్పడిన రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారన్నారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ స్ఫూర్తిని కాపాడే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు.

# మల్లు భట్టి విక్రమార్క క్యాంప్ కార్యాలయం లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





మధిర జూన్ 2 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మధిర పట్టణ సీనియర్ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం జండా ఆవిష్కరణ చేశారు. రాష్ట్ర సాధనలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలని స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చావా వేణు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్, షేక్ షన్ను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు పారుపల్లి విజయకుమార్, నిడమనూరు వంశీ, మల్లాది హనుమంతరావు, మునుగోటి వెంకటేశ్వరరావు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు : భోగి సువర్ణ సురేష్



వరంగల్ ఈస్ట్ జూన్ 2 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖిలా వరంగల్ 37వ డివిజన్ లోని తూర్పు కోట హనుమాన్ సెంటర్ లో జరిగిన వేడుకల్లో భాగంగా జాతీయ జండాను స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ ఆవిష్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు బోయిని దూడయ్య, సంగరాబోయిన చందర్, బెడదా వీరన్న,రాజు,బంగారి శ్రీనివాస్,ప్రతాప్,కిరణ్, దేవేందర్, అరుణ్, దేవర రాజు, ఐలయ్య, మధు, రాజు లతో పాటు మున్సిపల్ సిబ్బంది శ్యామ్, ప్రసాద్, రాణి, అటో యూనియన్ నాయకులు శివమ్, రాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు







నారాయణపేటటౌన్ జూన్2(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్రచైర్పర్సన్, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ గుర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా వివరించారు. ఈ వేడుకల్లో కలెక్టర్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, అదనపు కలెక్టర్ సంచిత్ గ్యా%శీ%గ్వర్, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, ఆర్డీవో రామచందర్ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలువురు రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు....

అంతకుముందు కలెక్టరేట్ ఆవరణలో అమరవీరుల స్మారక స్థూపం వద్ద రాష్ట్ర చైర్పర్సన్,. తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ గుర్నాథ్ రెడ్డి, కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, ఎమ్మెల్యే, ఆర్డీఓ తదితరులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# పరకాల ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం.

**ముఖ్యఅతిథిగా నాగూర్ల.**



పరకాల జూన్ 2 (వుదయం ప్రతినిధి): పరకాల ఎరువులు పురుగుమందులు మరియు విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం పరకాల ఫర్టిలైజర్స్ మాజీ అధ్యక్షులు సూర్యదేవర సదానందం అధ్యక్షతన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వర్ణ గార్డెన్లో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ సీడ్స్ జిల్లా అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు హాజరై జ్యోతి ప్రజ్వలనం గావించి నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగాఎన్ని కయినా అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా నవత బ్రదర్స్ శివాజీని,కోశాధికారి గా మల్లికార్జున ట్రేడర్స్ ఎర్ర లక్ష్మణ్ ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను మాజీ అధ్యక్షులు సూర్యదేవర సదానందం ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం శాలువాలతో సత్కరించి బొకే అందించి నూతన కమిటీ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... నా మీద నమ్మకంతో అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన డీలర్ మహాశయులకి ఎల్లవేళలా రుణపడి ఉంటానని బాధ్యతాయుతంగా నాకు అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా పాటిస్తానని నాతోటి వ్యాపారస్తులకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ జిల్లా కమిటీకి పరకాల అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులకి వ్యాపారస్తులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పర్వతగిరి మండల కేంద్రం లో

**తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన....**

**ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు...**



పర్వతగిరి, జూన్ 02 ( వృదయం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర మాజీ,మొదటి మరియు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ రాష్ట్ర నాయకత్వంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలతో సోమవారం జూన్ 02 న మాట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలను పర్వతగిరి మండల కేంద్రం లో మండల అధ్యక్షులు, మాజీ వైస్ ఎంపీపీ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ను జాతీయ జెండా, పార్టీ జెండాను మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో ఎగురా వేశాసి ఘనంగా నిర్వహించారు. ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ సభ్యులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ 60 ఏళ్ల కళా సహకారం రోజు నాలుగున్నర కోట్ల ప్రజల నిరీక్షణ ఫలించిన రోజు, పరాయి పాలన నుంచి సోఫారిపాలన వైపు అడుగుడిన రోజు, కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని నినాదంతో 14 ఏళ్లు సుదీర్ఘ పోరాటం చేసి ఢిల్లీకి వెళ్లి కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ గడ్డపైనే అడుగు పెడతా అని ఆ శపథకం చెసి ఆ శపాతన్ని కెసిఆర్ సాధించిన రోజు, స్వరాష్ట్ర స్వప్నం సాకారం అయిన రోజు, ప్రత్యేక తెలంగాణ రాష్టం అవతరించిన రోజు జూన్ 02 అని ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి సభ్యులు చింతపట్ల సోమేశ్వరరావు , మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, మాజీ పర్వతగిరి ఎంపిటీసీ మాడుగుల రాజు, మాజీ చౌటపల్లి సొసైటీ చైర్మన్ గంధం బాలరాజు,మాజీ దౌలత్ నాగరాజు సర్పంచ్ కొల్లూరి వెంకటేశ్వర్లు , మాజీ చింత నెక్కొండ ఉప సర్పంచ్ దేవేందర్ చారి. మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతల శీనివాస్, మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బూర శ్యామ్ గౌడ్ భూక్య రవి. మండల మహిళా విభాగం అధ్యక్షురాలు బరిగల విజయ. శశిరేఖ. వల్లబ్ దాస్ వెంకన్న. నాగుల బాబు. దబ్బెట నరేష్. . అజయ్. హరీష్, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాలుగోన్నారు.

# మధిర బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబరాన్నంటిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**మధిర పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీతో కమల్ రాజు నాయకత్వంలో కదంతొక్కిన బిఆర్ఎస్ సైన్యం**



మధిర జూన్ 2 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మధిర బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో అంబరానంటాయి. సోమవారం ఉదయం మొదటిగా మధిర బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో జాతీయ జెండాను మరియు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిందంటే దానికి కారణం కేసీఆర్ గారే అని, వారు చేసిన పోరాట ఫలితమే నేడు తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో పార్లమెంటరీ విధానంతో తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన మహనీయుడు కేసీఆర్ గారు అని కొనియాడారు.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత10 సంవత్సరాలు కెసిఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సస్యశ్యామలమైందని, దానిని చెరిపివేయాలని మూర?పు ఆలోచనతో రాష్ట్రాన్ని నాశనం చేయాలని పాలకులు చూస్తున్నారు అని కమల్ రాజు మండిపడ్డారు. అనంతరం మధిర పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ తెలంగాణ తల్లి విగ్రహం వరకు నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అమరవీరుల స్తూపం వద్ద ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల మాజీ ప్రజా ప్రతినిదులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతో పొత్తు ప్రసక్తే లేదు

సిద్దిపేట, జూన్02(వుదయం ప్రతినిధి): బీజేపీతో బీఆర్ఎస్ పార్టీ పొత్తు పెట్టుకుంటుందని జరుగుతున్న ప్రచారంపై మాజీమంత్రి హరీశ్‌రావు క్లారిటీ ఇచ్చారు. తాము బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ఒంటరిగానే పోటీచేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ తెలంగాణకు ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. బనకచర్లకు అనుమతినిచ్చి తెలంగాణకు అన్యాయం చేసిందని అన్నారు. జాతీయ ప్రాజెక్ట్ ఇచ్చారా? ఒక మెడికల్ కాలేజీ అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అమరవీరుల త్యాగాలు, సోనియా గాంధీ సహకారంతోనే స్వరాష్ట్రకలనూ సాధించా%శీ %నియోజకవర్గ ఇన్చార్జ్ అనుమండ్ల ఝాన్సీ రెడ్డి**



రాయపర్తి జూన్ 2 (వుదయం ప్రతినిధి ): అమరవీరుల త్యాగఫలం నాలుగు కోట్ల ప్రజల చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో స్థానిక నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో అమరవీరులకు నివాళులర్పించి, జాతీయ జెండాను పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాని పురస్కరించుకుని తెలంగాణ అమరవీరులకు ఈ వేడుకలు అంకితమని,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రేడ్డి అన్నారు.

ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు పూర్తైపన్నెండోసంవత్సరంలోఅడుగుపెడుతోందన్నారు,రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే అమరవీరుల ఆశయాలు నెరవేరుతాయని,గత ప్రభుత్వం అమరవీరుల త్యాగాలను విస్మరించిందని,తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉందని అన్నారు,నాడు ఏఐసీసీ నేత శ్రీమతి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర కలనూ సహకారం చేస్తే పార్టీ కీ నష్టం కలుగుతుందని తెలిసిన ప్రజలందరీ ఆకాంక్షకు తొలి ప్రాధాన్యతనీస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కళలనూ సహకారం చేసిందని తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికి ఆదర్శమని,రాష్ట్రం అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, అమరవీరుల ఆశయాలనూ సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు,బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్ ,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, మండల నాయకులు ఉల్లెంగల యాదగిరి, మహేందర్, నరసయ్య, గోవర్ధన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆకుల సురేందర్ రావు భగవాన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య, ఎస్టీ సెల్ గూగుల్లో శ్రీనివాస్ నాయక్, కిషన్ సెల్ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, యూత్ మండల అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మల్యాల నరసింహమూర్తి, గారే బిక్షపతి, మచ్చ నిలయ మచ్చ రమేష్, ప్రవీణ. గ్రామ పార్టీ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్

మెదక్, జూన్02(వుదయం ప్రతినిధి): సిద్దిపేట పట్టణంలో నిన్న రాత్రి జరిగిన మతోన్మాదుల దాడిలో గాయపడిన గోరక్షకుడు, విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి గ్యాదరి రాజారాం ని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ను ఆసుపత్రిలో పరామర్శించారు.

ఆయన రాజారాం కి ధైర్యం చెబుతూ, పరిస్థితిని సమీక్షించారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. బాధితుడికి న్యాయం జరిగే వరకు తమ మద్దతు ఉంటుందన్నారు. ఘటనపై సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



కుత్బుల్లాపూర్, జూన్ 2,(వుదయం ప్రతినిధి),మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జూన్ 2వ తేదీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారంగ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిజాతీయ పతాకమును బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. సీనియర్ నాయకులు కార్యకర్తలతో స్వీట్లు తినిపించుకొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ 14 ఏళ్ళు అలుపెరగని పోరాటంతో ఉద్యమ రథసారథి కేసీఆర్ సారధ్యంలో సాధించిన రాష్టం మన తెలంగాణ రాష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 23 క్రికెట్ జట్టుకు నాగర్ కర్నూల్ క్రీడాకారులు

## -ప్రాబబుల్స్ లో ఏడుగురు ఎంపిక



నాగర్ కర్నూల్ జూన్ 02(వుదయం ప్రతినిధి) మహబూబ్ నగర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అండర్ 23 క్రికెట్ జట్టుకు నిర్వహించిన ప్రాబబుల్స్ లో ఏడుగురు ఎంపిక అయినట్లు నాగర్ కర్నూల్ ఇన్చార్జిలు మొహమ్మద్ మోసీన్, సతీష్ లు తెలిపారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి జట్టు ఎంపికకు గాను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 2డే లీగ్ మ్యాచ్ లు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని ఇతర జిల్లాల జట్ల మధ్య నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిలో ఉమ్మడి మహబూబ్ నగర్ జట్టు కోసం నిర్వహించిన ప్రాబబుల్స్ నాగర్ కర్నూల్ జిల్లా జట్టు నుంచి ఏడుగురు ఎంపికయ్యారు. వారిలో కేతేశ్వర్, చరణ్,రామ్ చరణ్, జస్వంత్ , గగన్, రాకీ, చైతన్య అనే క్రీడాకారులు అండర్ 23 విభాగంలో ఉమ్మడి మహబూగర్ నగర్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఎంపికైన వారు ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి తుది జట్టుఎంపిక చేస్తారని వారు తెలిపారు. ఎంపికైన తుది జట్టు సభ్యులు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీ లలోపాల్గొంటారని తెలిపారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్‌లో జెండా ఆవిష్కరణ

పెద్దపల్లి జిల్లా జూన్ 2 (వుదయం) ప్రతినిధి: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్ ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీమాల జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో పూర్ణచందర్ రావు, ఎం.పి.ఓ. ఎండి ఆరిఫ్ హుస్సేన్, సూపరింటెండెంట్ డి. శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ రంగు రవి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తెలంగాణ ఉద్యమాన్ని, రాష్ట్ర సమైక్యతను గుర్తు చేసుకున్నారు. కొత్త రాష్ట్ర సాధన కోసం చేసిన త్యాగాలను కీర్తిస్తూ ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యాలయం



ప్రాంగణం తెలంగాణ జెండాలతో అందంగా అలంకరించబడింది. ఈ సందర్భంగా రాష్ట్ర సాధనలో ముందుండి పోరాడిన నాయకులు, ప్రజల సేవలు ప్రశంసించబడ్డాయి.
ఇవాళ జరిగే వేడుకలు తెలంగాణ రాష్ట్ర సాధనానికి మరింత బలాన్ని, ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని తీసుకురచ్చాయని అధికారులు తెలిపారు. స్థానిక పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, సభా ప్రాంగణంలో పాల్గొన్నవారికి స్వీట్లు, స్నాక్స్ పంపిణీ చేశారు.

## ఆదివాసీల మోహతూర్ పండుగ వేడుకలు

బోథ్, జూన్02(వుదయం ప్రతినిధి): నార్నూర్ మండలాల్లోని ఆదివాసీల గ్రామాల్లో సోమవారం మోహతూర్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పూర్వం నుంచి ఆదివాసీల సాంప్రదాయబద్ధంగా కొనసాగుతూ వస్తున్న ఈ పండుగకు గ్రామ ప్రజలు మమేకమై తమ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఏడాదంతా రైతుల పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో కనక గోపాల్ రావు, హన్మంతరావు, భీంరావు, తదితరులున్నారు.

## అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం

ఆదిలాబాద్, జూన్02(వుదయం ప్రతినిధి): గుడిహత్నూర్ అమరుల త్యాగ ఫలితం వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని బీఆర్ఎస్ గ్రామం కమిటీ అధ్యక్షులు, మాజీ కో ఆప్షన్ సభ్యుడు షైక్ జామీర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జాతీయ జెండావిష్కరించారు. దివంగత జయశంకర్, తెలంగాణ అమరవీరులకు ఘననివాళులర్పించారు. అయన మాట్లాడుతూ చరిత్ర తెలుసుకున్న వాడే భవిష్యత్తు చరిత్రను నిర్మిస్తాడని.. చరిత్ర తెలిసిన వాడే చరిత్రను నిర్మిస్తాడని ఆయన పేర్కొన్నారు.

## ఆదిలాబాద్ కలెక్టరేట్ లో ఘనంగా అవతరణ దినోత్సవ వేడుకలు

నిర్మల్, జూన్02(వుదయం ప్రతినిధి): రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఆదిలాబాద్ కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ హాజరయ్యారు. ముందుగా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి స్థానిక అమరవీరుల స్తూపం, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్.



పరకాల జూన్ 2 (వుదయం ప్రతినిధి): పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రెహనా రిజ్వానా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే లిఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ పాల్గొని గ్రామ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియచేశారు.

# దమ్మపేటలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



దమ్మపేట,జూన్02(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరిగాయి.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మాజీ
ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. మహాత్మా గాంధీ మరియు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి తెలంగాణ కోసం అమరులైన అమరవీరులకు నివాళులర్పించారు అనంతరం జాతీయ జెండా మరియు బి ఆర్ ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు,సోయం వీరభద్రం,మండల పార్టీ కార్యదర్శి దొడ్డ రమేష్,మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు,మాజీ శిషు సంక్షేమ శాఖ జిల్లా కో ఆర్డినేటర్ తూత నాగమణి,దారా యుగధర్,మాజీ ఎంపీటీసీ దేవరపల్లి అజయ్ కుమార్,జలగం వాసు,రావుల శ్రీను,మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీను,మాజీ సర్పంచ్లు ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు,తోట రాజు,ఆటో శ్రీను,పాకనాటి శ్రీనివాసరావు,బుడే,అడపా కృష్ణయ్య,అబ్దుల్ జిన్నా,నాగరాజు,మండల %బాజ% సెల్ అధ్యక్షులు రావూరి వీరయ్య,తాళ్ల వెంకటేశ్వరావు, మహేష్,పాస్యం ప్రసాద్, మండల యూత్ అధ్యక్షులు సత్య,వల్లెపు నాగేశ్వరావు,కోర్స వెంకటేశ్వరావు, కౌలూరి నాగయ్య,సిద్దిని రాముడు, తోట శ్రీను, పండు, కిట్టు,లక్ష్మీనారాయణ, రాజా, రాజేష్ కుమార్, వాడపల్లి నాని వున్నారు.

# ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారె





దమ్మపేట, జూన్02(వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ దమ్మపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించారు ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ శైలిపై అవగాహన కల్పించేందుకు ఈ మోడల్ హౌస్‌ను నిర్మించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ సొంత ఇంటి కలను నెరవేర్చుకొనే అర్హులైన లబ్ధిదారులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన నిర్మాణ సూచనల కోసం ఈ మోడల్ హౌస్ ఉపయోగకరంగా మారనుందన్నారు ఎంపికైన ప్రతిఒక్కరు ఈ నమూనాను పాటు ప్రభుత్వం నిర్దేశించిన కొలతలను అనుసరించి తమ ఇండ్లను నిర్మించుకోవాలన్నారు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ పథకం ద్వారా నిరుపేదలకు నివాస హక్కు కల్పించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు విడతల వారీగా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయనుందని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర రెడ్డి , తాసిల్దార్ భగవాన్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి , పిఎసిఎస్ చైర్మన్ ఎల్లిన రాఘవరావు ,
మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్ ,జిల్లా దిశాకమిటీ సభ్యురాలు సొంగా ఏసుమని , ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కెక్కిరాల రమేష్, అత్తులూరి వెంకటరామారావు, చిన్న శెట్టి యుగంధర్, చిన్న చిట్టిబాబు, పగడాల రాంబాబు, చక్రాల మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి భూభారతి రెవెన్యూ సదస్సులు

**దమ్మపేట తాసిల్దార్ భగవాన్ రెడ్డి**



దమ్మపేట, జూన్02(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లో 03.06.2025 నుండి 20.06.2025 తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దమ్మపేట మండలం లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయి అని దమ్మపేట తాసిల్దార్ భగవాన్ రెడ్డి తెలియజేశారు . అట్టి సదస్సులలో రెవెన్యూ సిబ్బంది ద్వారా ఆయా గ్రామ పంచాయతీ లలో నిర్ణయించిన తేదీ ప్రకారం పట్టా భూములకు పాసుపుస్తకం కొరకు దరఖాస్తులు స్వీకరించబడతాయి అందుకు సంబంధించిన దరఖాస్తులు అక్కడే ప్రభుత్వం ద్వారా అందించబడతాయి. పట్టదారులు వారి భూముకి సంబంధించిన ఆధారాలతో దరఖాస్తు చేసుకొనవొచ్చును. అందుకు సంబంధించిన మండల షెడ్యూల్ మూడో తారీకు లచ్చాపురం దిబ్బగూడెం నాలుగో తారీఖు రాచూరుపల్లి మల్కారం ఐదో తారీకు పట్వారి గూడెం గంగుల గూడెం పెద్ద గొల్లగూడెం చిన్న గొల్లగూడెంలో జరుగుతాయని ఆయన తెలియజేశారు

# జాజాపూర్ లో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నారాయణపేటటౌన్ జూన్2(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లాలోని ఉన్నత పాఠశాల జాజాపూర్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూదశాబ్దాలుగా (1969 నుండి 2014వరకు) వివిధ దశలలో సాగిన తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది ఆత్మహత్యలు చేసుకొన్నారు అని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ అంశంపై 2010లో శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటై ఆరు ప్రతిపాదనలు చేసింది. ఆ ప్రతిపాదనలతో 2013, జూలై 30న ప్రత్యేక తెలంగాణ కొరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానం చేయగా, 2013 అక్టోబరు 3న కేంద్ర మంత్రిమండలి ఆమోదం లభించిందన్నారు. 2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభలో, ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందింది. 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను ఆదేశిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 (ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లు, లేదా తెలంగాణ బిల్లు) ను ప్రవేశపెట్టింది. 2014 మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించగా, 2014 జూన్ 2వ తేదీన దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా తెలంగాణ అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో విజయ, మధుసూదన్ రావు, భాను ప్రకాష్, లక్ష్మణ్, మంగళ,నిర్మల, శశిరేఖ, ప్రతాప్, నరసింహ,రఘురాం రెడ్డి, శిరీష, శ్రీదేవి, మాణిక్యప్ప, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో జెండా ఆవిష్కరించిన మంత్రి

జడ్చర్ల, జూన్02(వుదయం ప్రతినిధి): రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మంత్రి జూపల్లి కృష్ణా రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, జి. మధు సూధన్ రెడ్డి , అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా ఎస్. పి డి. జానకి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

దుబ్బాక, జూన్02(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా సోమవారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక బస్టాండ్ ఆవరణలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్మెట ఎసురెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బానిస సంకెళ్లను నుంచి విముక్తి ప్రసాదించి 60 ఏళ్ల స్వరాష్ట కలను సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియమ్మకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేదోడి సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

మక్తల్, జూన్02(వుదయం ప్రతినిధి): పేదోడు కలలుగన్న సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మక్తల్ మున్సిపాల్టీ పరిధిలోని 10వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, అధికారులు పేదల ఇంటి వద్దకే వచ్చే ఇళ్లను మంజూరు చేస్తారని చెప్పారు. డబ్బులు ఇచ్చి ఇళ్లను మంజూరు చేసుకున్న వాటిని రద్దు చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

ముథోల్, జూన్02(వుదయం ప్రతినిధి): నిర్మల్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని మొదట పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి, బహుమతులను అందజేశారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు గుర్తింపు

రామగుండం, జూన్02(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు సేవా పతకాలను ప్రకటించింది. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ డీసీపీ కరుణాకర్ తెలంగాణ పోలీసు సేవ పతకంకు ఎంపిక కావడంతో సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీసు సేవా పతకంకు ఎంపికైన డీసీపీ కరుణాకర్ ను సీపీ అభినందించారు.

# దశబ్దాల స్వరాష్ట్ర పోరాటాలను గమ్యాన్ని చేర్చిన తెలంగాణ ఆస్తిత్వం బిర్ ఆర్ ఎస్ పార్టీ

హుస్నాబాద్ జూన్02(వుదయం ప్రతినిధి): స్వరాష్ట్ర సాధనే శ్వాసగా తెలంగాణ గడ్డపై పుట్టింది బీఆర్ఎస్తెలంగాణ సమాజానికి బీఆర్ఎస్? పార్టీనే రక్షణ కవచం. పట్టుదలతో, నిబద్ధతతో ప్రయాణం చేసి గమ్యాన్ని ముద్దాడిన ఒకే ఒక్కడు కేసీఆర్!తెలంగాణ రైతాంగం పాలిట శాపంలా మారిన కాంగ్రెస్ పాలనకాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికే యువ వికాసంహుస్నాబాద్ బిఆర్ఎస్ భవన్ లో జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూజూన్ 2. 60 ఏండ్ల కల నిజమైన రోజని, దశాబ్దాల ఆశయాలు.. ఆశలు.. ఆకాంక్షలు.. కలలు ఫలించిన సమయమని, అసాధ్యాలను సుసాధ్యం చేయడమే తెలంగాణ స్టైల్ అని, అసంభవం అనుకున్న ఎన్నో కార్యాలను సంభవం చేసి చూపించింది తెలంగాణ, దేశానికి దిక్సూచిగా మారి, దశాబ్దాలుగా స్థిరపడ్డ పెద్ద పెద్ద రాష్ట్రాలను తలదన్నేలా అనతికాలంలోనే అగ్రగామి తెలంగాణ రాష్ట్రం అవతరించిందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ భవనంలో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు స్మృతిగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్



మాట్లాడుతూ...దశాబ్దాల స్వరాష్ట్ర పోరాటాలను గమ్యానికి చేర్చిన తెలంగాణ అస్థిత్వం బీఆర్ఎస్ పార్టీ అని, పట్టుదలతో, నిబద్ధతతో ప్రయాణం చేసి గమ్యాన్ని ముద్దాడిన ఒకే ఒక్కడు కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పొజిషన్‌లో ఉన్నా.. అపొజిషన్‌లో ఉన్నా మాకు తెలంగాణ, ఇండియానే ఫస్ట్ అని చెప్పారు. మీకు పరిపాలన రాదు అన్నోల్లతోనే.. మాకు కూడా మీలాంటి నాయకులు ఉంటే బాగుండు అనేలా కెసిఆర్ పాలన కొనసాగిందన్నారు. ఒక్కసారి ధాన్యం కొనుగోళ్లు ఎందుకు ఆగిపోయినయ్ అని రైతుల వద్దకు వెళ్ళడానికి సమయం కాంగ్రెస్ నాయకులకు దొరకకపోవడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ రైతాంగం పాలిట శాపంలా మారిన కాంగ్రెస్ పాలన మారిందని దుయ్యబట్టారు. అసమర్థ పాలన, అడ్డగోలు అవినీతితో ఆర్థిక విధ్వంసం కాంగ్రెస్ హయాంలో జరుగుతుందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికే యువ వికాసం మారిందని కాంగ్రెస్ నాయకుల కుటుంబాల్లోనే యువ వికాసానికి సంబంధించిన లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. యువ వికాసం ఎంపిక పారదర్శకంగా జరగడంలేదని అందులో చాలా లోటుపాట్లు ఉన్నాయని అర్హులకు రాకుండా కేవలం కాంగ్రెస్ నాయకుల కుటుంబాల్లోనే లబ్ధిదారులు ఉన్నారని దాని చిట్టాను బయటపెడతామన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు ఈ నినాదాలే నాటి నుండి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు ఊపిరి పోశాయి. నాడు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ దీక్షతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని అన్నారు. ఆనాడు ఎన్నో పార్టీ లు తెరపైకి వచ్చాయి కానీ కాలగర్భంలో కలిసిపోయాయి. వ్యక్తులు వచ్చారు వ్యవస్థలో కలిసిపోయారు. కానీ టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు తో తెలంగాణ ప్రజల్లో మళ్ళీ ఆశలు చిగురించాయి. ఉద్యమ నేత కేసీఆర్ పిలుపు తో యావత్ తెలంగాణ విద్యార్థి లోకం ముందుకు వచ్చింది. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని చెబుతూ నిత్యం భావజాల వ్యాప్తికి కృషి చేసి విద్యార్థి లోకాన్ని తట్టి లేపారు అని అన్నారు. అరవై ఏండ్ల కల కేవలం కేసీఆర్ వల్లే సాధ్యం అయ్యిందని గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాల సంక్షేమాన్ని కొనసాగిస్తూ, రాష్ట్రాన్ని ప్రగతి వైపు నడిపించి పదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అనేక రంగాల్లో దేశానికి రోల్ మోడల్ గా నిలిచింది అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాలోన ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ....



మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా జూన్02(వుదయం ప్రతినిధి): మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకలలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ( TGLC ) డా// పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి లతో కలిసి చీఫ్ విప్ డా// పట్నం మహేందర్ రెడ్డి పోలీసు గౌవర వందనాన్ని స్వీక రించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ జిల్లా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను, వాటి ప్దగతిని సందేశం ద్వారా వివరించారు జిల్లాలోని అర్హులైన నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లును మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా గూడులేని పేదలకు నీడకల్పించి వారి భవిష్యత్తుకు భరోసాకల్పిస్తున్నట్లు ఆయన పేర్నొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించి, వారికి నమ్మకం కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వము భూ భారతి చట్టాన్ని తీసురావటం జరిగిందని, రైతులకు భూ భారతి చట్టం పై అవగహన కల్పించుటకు 3వ తేది నుండి 20 వ తేది వరకు జిల్లాలో అన్ని గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.రాజీవ్ యువ వికాస పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా రూపకల్పన చేసిందని, ఎంపికైన లబ్దిదారులకు అర్హత మేరకు రూణాలు అందించి, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని పెట్టిందన్నారు.రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి ఎకరానికి 12 వేల చొప్పున ఆర్ధిక సహాయం అందిస్తున్నారని. రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తోకలిసి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన 4 గురి కుటుంబ సభ్యులను శాలువా, పండ్ల బోకే తో సన్మానించారు. అలాగే మైనార్టీ శాఖ నుండి 5 మంది లబ్దిదారులకు కుట్టుమిషన్లు చీఫ్ విప్ పంపిణీ చేశారు. తదుపరి వ్యవసాయ పంటలలో అధిక దిగుబడులు సాధించేందుకు శాస్త్రవేతలు ఎంపిక చేసిన నాణ్యమైన విత్తనాలను 5 మంది రైతులకు చీఫ్ విప్ చేతుల మీదుగా అందజేశారు. జిల్లా నుంచి కేంద్ర, రాష్ట్రస్థాయిలో ఎంపికై ఉ



త్తమ ప్రతిభను కనబర్చి బంగారు, వెండి పతకాలు సాధించిన 17 మంది క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందించారు. 2024-2025 సంవత్సరంలో 10 వ తరగతిలో రాష్ట్రస్థాయిలో అత్యదిక మార్కులు సాధించి, జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టిన ముగ్గురు విద్యార్థులకు ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ తో కలిసి చీఫ్ విప్ అందించి, భవిష్యత్తులో వారు అనుకున్న లక్ష్యాలను సాధించాలని చీఫ్ విప్ ఆకాంక్షించారు.అంతకుముందు కీసర చౌరస్తాలోని తెలంగాణ అమరవీరులు స్మారక చిహ్నాము వద్ద పూల మాలలు వేసి, చీఫ్ విప్, TGLC డా// పట్నం మహేందర్ రెడ్డి, కలెక్టర్ గౌతమ్ పోట్రు, డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి లు అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కళాకారులు ఆలపించిన తెలంగాణ పాటలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ వేడుకలలో డిఆర్ ఓ హరిఫియ, కిసర ఆర్‌డీ ఓ, ఉపేందర్ రెడ్డి, ఇంచార్జ్ మైనార్టీ అధికారి జి. కాంతమ్మ, కలెక్టరేట్ ఎఓ ఎల్. రామోహన్, వ్యవసాయ శాఖ ఎడిఎ చంద్రకళ, డిఇఓ ఐ. విజయకుమారి, యువజన సర్వీసుల శాఖ అధికారి గోపాల్, సివిల్ సప్లై శాఖ డియం. సుగుణబాయి, డియస్ ఓ శ్రీనివాసరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



దమ్మపేట, జూన్02(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో మండలంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఉదయం 8 గంటలకు పంచాయతీ కార్యాలయంలో జెండాను ఎగరవేశారు తదనంతరం ఎండిఓ ఆఫీస్ తాసిల్దార్ కార్యాలయం విశాల సహకార పరపతి సంఘం కార్యాలయంలో జండా ఆవిష్కరించి .మహాత్మా గాంధీ మరియు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి తెలంగాణ కోసం అమరులైన అమరవీరులకు నివాళులర్పించారు

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భగవాన్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల త్యాగాల ఫలితమే ఈ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అని ఈ పండుగను చేసుకోవడం చాలా సంతోషమని ఆయన అన్నారు కార్యక్రమంలో అధికారులు రాజకీయ నాయకులు వివిధ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కాగితాలకే పరిమితమయ్యాయి

## హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఓడితుల సతీష్ కుమార్




హుస్నాబాద్ జూన్02(వుదయం ప్రతినిధి): గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణ పనులు నత్తనడకన నడుస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆరోపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కాలువల నిర్మాణం కోసం 437 కోట్ల నిధులు తీసుకువచ్చామన్న మాటలు కాగితాలకు మాత్రమే పరిమితమయ్యాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బిఆర్ఎస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కీలకపాత్ర పోషించారని ఈ సందర్భంగా సతీష్ కుమార్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప కొత్తగా మంత్రి పొన్నం ప్రభాకర్ తీసుకువచ్చింది ఏమీ లేదన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు భూ సేకరణకు సంబంధించి మిగిలిన 42 ఎకరాలకు ఎకరాకు 30 లక్షల రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు చెప్పిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పుడు 17 లక్షల ఇస్తామంటూ నిర్వాసితులను మోసం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలోని లగచర్ల భూనిర్వాసితులకు ఇచ్చిన విధంగా హుస్నాబాద్ ప్రాంత భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. హుస్నాబాద్ లో ఏర్పాటు చేస్తానన్న 150 పడకల ఆసుపత్రి, మెడికల్ కాలేజీ ఏమైందని ప్రశ్నించారు. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మాతా శిశు కేంద్రాన్ని ఇంకా ఎందుకు ప్రారంభించడం లేదన్నారు. హుస్నాబాద్ కు వచ్చిన ఇంజనీరింగ్ కాలేజ్ తమ ప్రభుత్వ హయాంలోనే ప్రపోజల్ చేశామన్నారు. ఇంజనీరింగ్ కాలేజ్ హుస్నాబాద్ పట్టణానికి దూరంగా ఎక్కడో ఏర్పాటు చేయకుండా, ప్రజలకు అందుబాటులో స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఎల్కతుర్తి లో త్రిబుల్ ఐటీ బాసర క్యాంపస్ తీసుకువస్తామని చెప్పారని కానీ ఇంతవరకు అక్కడ ఎలాంటి ఆనవాలు లేదన్నారు. ఏదో అప్పుడప్పుడు హుస్నాబాద్ కు వచ్చి వాకింగ్ చేస్తూ ప్రజలను కలిసినట్టు సోక్ టాప్ తప్ప మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రజలతో ప్రత్యక్ష సంబంధం తెగిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కౌన్సిలర్ నెంబర్లు ఏఎంసీ చైర్మన్లు మాజీ జెడ్పిటిసిలు ఎంపీపీ లు మండల అధ్యక్షులు గ్రామ సర్పంచుల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



రంగారెడ్డి జిల్లా ,జూన్02(వుదయం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డికి పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ప్రజలనుద్దేశించి గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర అభివృద్దే అమరులకు అసలైన నివాళి అని అన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఆప్యాయంగా పలుకరిస్తూ, అమరవీరుల కుటుంబాలను సత్కరించారు.జిల్లా జీవన జ్యోతి మహిళ సమాఖ్యకు 80 కోట్ల 02 లక్షల, 89 వేల చెక్కును, మెప్మా ద్వారా జిల్లాలోని 385 మహిళా సంఘాలకు 50 కోట్ల రుణాల పంపిణీ చెక్కును గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు అందజేశారు.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పాఠశాలల నుండి వచ్చిన చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరింపజేశాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన చిన్నారులకు మెమోంటోలు గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు(ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి అందజేశారు. తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు(ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి, కలెక్టర్, ప్రజాప్రతినిధులు అంతకుముందు కలెక్టరేట్ ఆవరణలో అమరవీరుల స్మారక స్థూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, ఆర్డీఓ సంగీత తదితరులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ముఖ్య అతిధి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలువురు రైతులకు





నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ శాఖలకు సంబంధించిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర పట్టణ,ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, రాచకొండ పోలీస్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, డీఆర్ఓ సంగీత, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన



జయశంకర్ భూపాలపల్లి జూన్ 02(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకునే విధంగా ప్రభుత్వ పథకాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ లెంకలగడ్డ గ్రామ మైనార్టీ నాయకుడు వలీ హైదర్ అన్నారు సోమవారం ఆయన వుదయం ప్రతినిధితో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుంటే అది చూసి జీర్ణించుకోలేక బిజెపి టిఆర్ఎస్ పార్టీల నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్యపు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరతోపాటు అదనంగా 500 బోనసు రైతులకు అందిస్తుందని నూతన రేషన్ కార్డులు జారీ చేయడం రేషన్ కార్డులలో పేర్లు నమోదు చేయడం లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుపరిచి ప్రజలు అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాల వారు ఆదర్శంగా తీసుకుంటున్నారని అన్నారు బిజెపి టిఆర్ఎస్ పార్టీల నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలని అన్నారు

# నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం తెలంగాణ రాష్ట్రం



పెద్దపల్లి, జూన్ 2 (వుదయం) ప్రతినిధి:తెలంగాణ రాష్ట్రం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా అవతరించిందని, అమరవీరుల త్యాగఫలంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఆ త్యాగాలను ఎప్పటికీ మరవదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మరియు మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన అనంతరం, జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మకు రాష్ట్ర ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ కోసం ఎంతోమంది ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఈరోజు నివాళులు అర్పించడం అత్యంత అవసరమని అన్నారు. అలాగే, "100 రోజుల ప్రణాళిక – ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు" అనే నినాదంతో రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించి, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మెప్మా ఎస్ఎస్‌హెచ్ సంఘం మహిళలకు 2 కోట్ల 69 లక్షల రూపాయల చెక్కులు అందజేశారు.మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప, మాజీ కౌన్సిలర్లు నూగిళ్ల మల్లయ్య, భూతాగడ్డ సంపత్, సాయద్ మాసర్త్, సందవేణి రాజేందర్, బండారు రామూర్తి, కదర్ల శ్రీనివాస్, కట్కూరి సుధాకర్ రెడ్డి, బొంకురి అవినాష్, జెగదీష్, శ్రీమ్మన్, సుభాష్, నాదేం, బొద్దుపల్లి శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయంలో ఘనంగా అవతరణ దినోత్సవ వేడుకలు



నారాయణపేటటౌన్ జూన్2(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతన పార్టీ కార్యాలయం దగ్గర జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా ఆ పార్టీ నాయకులు జరుపుకున్నారు.

జిల్లా అధ్యక్షులు కే సత్య యాదవ్ చే జాతీయ పతాకావిష్కరణ గావించి తదుపరి తెలంగాణ ఉద్యమ అమరవీరులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్, సాయిబన్న, రమేష్, గోపాల్ యాదవ్, మిర్చి వెంకటయ్య, రఘువీర్ యాదవ్,కృష్ణ,ఆశప్ప,క్యాతన్ రఘునాథ్, మన్నె రామకృష్ణ, కుంటిమారి నరసింహులు, కమలాపూర్ శ్రీనివాస్,నక్క సత్యనారాయణ, జంగం శేఖర్, ప్రభ%శీ%జన్, జమీర్ పాష, సూర్యకాంత్ నామాజీ, ఉషన్న, జాజాపూర్ మణిశంకర్, మోహన్, అన్వేష్,కురువ శీను,భీమప్ప లు పాల్గొన్నారు.

## పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

జయశంకర్ భూపాలపల్లి జూన్ 02(వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. నేటి నుండి జరిగే సప్లమెంటరీ పదవ తరగతి పరీక్షలలో సీసీటీవీలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు పరీక్షల నిర్వహణ కొరకు పోలీసు,వైద్య విద్యుత్తు, మునిసిపల్, పోస్టల్, రవాణా శాఖల అధికారుల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు తెలిపారు. అదేవిధంగా పరీక్షా కేంద్రంలో అన్ని మౌలిక వసతుల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, పరీక్షల నిర్వహణ కొరకు చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారి, ఇన్విజిలేటర్లను నియమించినట్లు పేర్కొన్నారు. పరీక్షలు పకడ్బందీగా ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారు. తెలుగు 73 హిందీ 11 ఆంగ్లం 9 గణితం 112 సామాన్య శాస్త్రము 109 సాంఘిక శాస్త్రం 25 మంది విద్యార్థులు పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు

# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి

దేవరకద్ర, జూన్02(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని మహబూబ్ నగర్ జిల్లా డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమరుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరులకు జోహార్లు

గద్వాల, జూన్ 2(ఎ.ఎం.ఎస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని స్మృతివనంలో తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డిల్లీ అధికార ప్రతినిధి ఎపి జితేందర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజేయుడు, జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి జూన్ 02(వుదయం ప్రతినిధి) రెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు జూన్ 3వ తేదీ నుండి ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులు సమర్థవంతంగా, లక్ష్యాలను చేరుకునే విధంగా నిర్వహించాలని సోమవారం క్యాంపు కార్యాలయం నుండి రెవెన్యూ సదస్సులపై రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూకు సంబంధించిన సమస్యలు గ్రామ స్థాయిలోనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడానికి రెవెన్యూ సదస్సులు ప్రభుత్వం. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహణకు మండల వారిగా తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, సదస్సులపై అన్ని మండలాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. భూ సంబంధించిన అంశాలలో ప్రజలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో పారదర్శకత ఉండాలని సూచించారు. ప్రతి మండలంలో ప్రజల సమస్యలు, భూ సంబంధిత వివాదాలు, పట్టాదారుల రికార్డులు, జనరల్ రెవెన్యూ పనితీరు మొదలైన అంశాలను ప్రాధాన్యంగా తీసుకొని సమీక్షించాలని తెలిపారు. అధికారులందరూ పూర్తిస్థాయిలో పాల్గొని ప్రజలకు న్యాయం జరగాలన్న లక్ష్యంతో ఈ సదస్సులను విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి సదస్సులో వచ్చిన అభ్యర్థనలపై తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని, అవసరమైతే పక్కా రికార్డుల ఆధారంగా సమస్యలను పరిష్కరించాలని, ప్రతి దరఖాస్తు పక్కాగా రిజిస్టర్ లో నమోదులు చేయాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తున్నందున, ఈ సదస్సులు విజయవంతంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ సదస్సులు నిర్వహణపై ముందస్తుగా టామ్ టామ్ ద్వారా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహసిల్దార్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానం

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, పౌర సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు



మంచిర్యాల జిల్లా జూన్02(వుదయం ప్రతినిధి): గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానం అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, పౌర సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, నోడల్ అధికారి డా. ప్రవీణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ, తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో పంటల సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ వర్సిటీ సహకారంతో ఈ సంవత్సరం నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం నినాదంతో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిక చేసిన రైతులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆలోచన ప్రకారం ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేయబడిన ముగ్గురు నుండి ఐదుగురు అభ్యుదయ రైతులకు అందజేయబడుతుందని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతు సోదరులకి తక్కువ ధరకే అందజేయాలని, ఎంపిక చేయబడిన రైతులకు విత్తన ఉత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారుల ద్వారా సలహాలు, సూచనలు ఇవ్వడం ద్వారా రానున్న 2, 3 సంవత్సరాలలో ప్రతి గ్రామాన విత్తన స్వయం సమృద్ధి సాధించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని, తద్వారా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయమని తెలిపారు. రైతు సోదరులు ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యాన్ని గుర్తించి సహకరించాలని, విత్తనం వేసినప్పటి నుండి కోత వరకు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని, రైతు స్థాయిలో విత్తనోత్పత్తి చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ వర్సిటీలో రూపుదిద్దుకున్న నాణ్యమైన విత్తనాన్ని గ్రామ గ్రామానికి తీసుకువెళ్తున్న వర్సిటీ శాస్త్రవేత్తల ప్రయత్నం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త నాగరాజు, మండల వ్యవసాయ అధికారులు మహేందర్, కృష్ణ, రజిత, ఎంపిక చేయబడిన రైతులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ లో జాతీయ జెండా ఆవిష్కరణ

– రెడ్ క్రాస్ పరిపాలన భవన ముఖ్య ద్వారంకు పూజ చేసిన పెసరు, పెద్ది, బొమ్మనేని, ఈవి



హనుమకొండ, జూన్ 02(వుదయం జిల్లా ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, పాలకవర్గం, సుబేదారి హనుమకొండలోని రెడ్ క్రాస్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్, పాలకవర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రెడ్ క్రాస్ సిబ్బందికి వారి సేవలను ప్రశంసిస్తూ ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం, రెడ్ క్రాస్ ఆవరణలో నూతనంగా నిర్మించనున్న పరిపాలన భవనానికి సంబంధించిన ముఖ్య ద్వారం పూజ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులతో కలిసి కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యుడు ఈ. వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు డా. మాగంటి శేషుమాధవ్ పొట్లపల్లి శ్రీనివాస్ రావు, బిళ్ళ రమణారెడ్డి, జూనియర్ రెడ్ క్రాస్ విద్యార్థులు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





ఊర్కొండ జూన్02(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండ పేట గ్రామంలో ఈరోజు MKG యువసేన ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల స్మారకార్థం నిర్వహించే %ఖ్రా% క్రికెట్ టోర్నమెంట్ లో 2 నిమిషాలు మౌనం పాటించి ఆ తర్వాత మ్యాచ్ ప్రారంభోత్సవానికి..ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఊర్కొండ మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ గారు, ఊర్కొండ మండల మాజీ సర్పంచ్ ప్యాకట శ్రీనివాసులు, ఊర్కొండ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొండ గిరి గారు, ఆంబోజు రాజేష్, చారి, గుణగుంట్లపల్లి మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాసులు, బండి మల్లేష్, కంఠం సందీప్, ఆలకుంట మల్లేశ్ లతో ఇరుజట్ల క్రీడాకారులకు టాస్ వేయడం జరిగింది. ఊర్కొండపేట MKG యువసేన సభ్యులు అందరూ కలిసి ముఖ్య అతిథులను సన్మానించడం జరిగింది. ఊర్కొండపేట మొదటి బహుమతి ప్రదాత 10,000 రూపాయలు, ఊర్కొండపేట మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ గారు రెండో బహుమతి దాత 5,000 రూపాయలు, ఊర్కొండ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొండ గిరి అన్నదాన దాత మో ౦ డెల్ల శ్రీశైలం, క్రికెట్ బాల్స్ %ఓ% కూల్ డ్రింక్స్ దాతలు, తిరుమోని బాలు, ఆలకుంట మల్లేష్,

ఈ కార్యక్రమంలో. మండల నాయకులు ఊర్కొండపేట క్రీడాకారులు మరియు నాయకులు తదితరు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలలో జాతీయ జెండాను ఎగురవేసిన మంత్రి కొండ సురేఖ**

**వేడుకలలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,**





హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

హనుమకొండ, జూన్ 02 (వుదయం జిల్లా ప్రతినిధి): హనుమకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలోని పరేడ్ గ్రౌండ్స్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక వాహనం లో మంత్రి కొండా సురేఖ, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీస్ పరేడ్ ను పర్యవేక్షించారు. వివిధ పోలీస్ విభాగాల పరేడ్ లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, జిల్లా సమగ్ర ప్రగతి ని వివరిస్తూ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ సందేశం ఇచ్చారు. రాష్ట్ర సాధనలో అమరులైన వారి కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, వైద్య ఆరోగ్య, వ్యవసాయ, ఆర్టీసీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి, పౌరసరఫరాలు, మత్స్య, తదితర శాఖలు ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ తయారు చేసిన శకటాలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేస్తూ ఆకట్టుకునేలా రూపొందించిన ఆయా శకటాలు సంబంధిత శాఖల అధికారులకు మంత్రి కొండా సురేఖ అభినందనలు తెలియజేశారు. పలు గీతాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. పలువురు పోలీస్ అధికారులకు మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా సేవా పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర జిల్లా అధికారులతో పాటు ప్రజలు పాల్గొన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ వేడుకలకు ముందుగా అదాలత్ జంక్షన్ లోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అమరవీరులకు నివాళులు అర్పించిన అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు బయలుదేరారు.

# పర్వతగిరి మండలంలో

## జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ అధికారులు....



పర్వతగిరి, జూన్ 02 ( వుదయం ప్రతినిధి ): తెలంగాణ రాష్ట్ర 12 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి ఎం నీరజ జాతీయ పతాక ఆవిష్కరణగావించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్, కార్యాలయ సిబ్బంది, విలేజ్ ఈజీఎస్ సిబ్బంది గ్రామ పెద్దలు హాజరైనారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ టి. వెంకటస్వామి జాతీయ పతాక ఆవిష్కరణ చేసారు. పర్వతగిరి పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై బి ప్రవీణ్ కుమార్, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు, మండల విద్యుత్ కార్యాలయంలో తిరుపతి, ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్, పశువుల వైద్యశాలలో డాక్టర్ రాజు, ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో ప్రిన్సిపాల్ లు మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో హెడ్మాస్టర్లు, 33 గ్రామపంచాయతీలలో అవాడి సెంటర్లలో, జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవరం ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు.



కోదాడ రూరల్, జూన్ 2(వుదయం) కోదాడ మండల పరిధిలోని ఎర్రవరం పి ఏ సి ఎస్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు చైర్మన్ నలజాల శ్రీనివాసరావు ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు జాతీయ పతాక ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ఇచ్చిందని పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన నడుస్తోందని, నియోజక వర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు నిరంతరం నియోజక వర్గ అభివృద్ధికి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం గ్రామ ప్రజలకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొప్పుల సుభాష్ రెడ్డి సంఘం డైరెక్టర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

తహశల్దార్ ఎం శ్రీనివాస్



రాయపర్తి జూన్ 2 (వుదయం ప్రతినిధి) మండల తహసిల్దార్ కార్యాలయంలో ఎం శ్రీనివాస్, మండల అభివృద్ధి కార్యాలయంలో జి కిషన్ నాయక్, పోలీస్ స్టేషన్లో కొంగ శ్రవణ్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఉపాసాని, వెటర్నరీ కార్యాలయంలో డాక్టర్ శృతి, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎం సరిత, కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రిన్సిపాల్ బుర్ర కవిత, మండల విద్యాధికారి కార్యాలయంలో వెన్నంపల్లి శ్రీనివాస్, ఇంద్ర కాంతి పథక కార్యాలయంలో ఏపీఎం కిరణ్ కుమార్, మేజర్ గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి పల్లె వినోద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గారె కృష్ణమూర్తి, కొనకం పద్మలత, 40 గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు ఇల్లందుల అంబేద్కర్, భూక్య మహేందర్, శాంతిరాజ్, సోమ్ రాజ్, బిర్రు రాధిక, పవన్ సాగర్, శ్రీనివాస్, వెంకటేష్, రాజు, రాజేష్, రాకేష్, జెరిపోతుల రాజబాబు, అనిల్, విజేందర్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆవిర్భావ దినోత్సవం ఉద్దేశించి వారు మాట్లాడుతూ మేధావులు, కవులు కళాకారులు, విద్యార్థులు, ఉద్యమకారులు ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు పూర్తి చేస్తున్న సంవత్సరంలో అడుగుపెడుతోంది. రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు కొయ్యాడ చంద్రమోహన్, శోభారాణి, మండల పంచాయత్ అధికారి కూసం ప్రకాష్, వీఆర్ఏలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బెల్లంపల్లి, జూన్2 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం తాండూరు మండలం లో ఘనంగా నిర్వహించారు. ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఎంపిడిఓ శ్రీనివాస్ , తాసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ జ్యోత్స్న , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద చైర్మన్ దత్తుమూర్తి, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏవో సూస్మా జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని గ్రామ పంచాయతీల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి ఏటా ఘనంగా పండుగలాగా జరుపుకోవడం గొప్ప విషయమని అధికారులు అన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురలీధర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, మాజీ గ్రంధాలయం చైర్మన్ మహేందర్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు ఈసా, మాజీ జెడ్పిటీసీ సాలిగామ బాణయ్య, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, తాళ్ళపల్లి శంకర్ గౌడ్, బిఆరెస్ నాయకులు ఎలుక రాం చందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో రాష్ట్ర అవతరణ వేడుక




హనుమకొండ, జూన్ 02(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా ముందుకు పోవాలంటే మనమందరం కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. తెలంగాణలో వ్యవసాయ రంగం పారిశ్రామిక రంగం విద్యా వైద్య రంగాలు కూడా పురోగమిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ వైస్ ప్రిన్సిపాల్ రెహ్మాన్ కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నకిరేకల్, జూన్02వుదయం ప్రతినిధి): నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే వేముల వీరేశం క్యాంపు కార్యాలయంలో సోమవారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాతీయ జెండాను ఎగరవేశారు.
తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని తెలిపారు.

# జేఈఈ అడ్వాన్సుడ్ లో పాగి శశాంక్ ప్రతిభ

**ఆల్ ఇండియా స్థాయిలో క్యాటగిరి విభాగంలో 3354 ర్యాంక్**



మధిర జూన్ 2 (వుదయం ప్రతినిధి) దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర విద్యాసంస్థలైన ఐఐటి, ట్రిబుల్ ఐటీ కళాశాలలో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ అడ్వాన్సుడ్ పరీక్ష ఫలితాలను కాన్పూర్ ఐఐటి సోమవారం విడుదల చేసింది. ఈ పరీక్షా ఫలితాల్లో పాగి శశాంక్ జాతీయస్థాయిలో క్యాటగిరి విభాగంలో 3,354 ర్యాంక్ సాధించి ప్రతిభ కనబరిచారు. శశాంక్ 1 నుండి 10వ తరగతి వరకు మధిర శ్రీ చైతన్య పాఠశాలలో చదివారు. పదవ తరగతిలో 10 జిపిఎ సాధించి ప్రథమ ర్యాంకును పొందారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ ఖమ్మం న్యూ విజన్ కళాశాలలో పూర్తి చేశారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో 1000కి 986 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఇపి సెట్లో రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించారు. జేఈఈ అడ్వాన్సుడ్ లో ప్రతిభ కనపరిచిన శశాంక్ ని పలువురు అధికారులు, వివిధ రాజకీయ పార్టీ నేతలు, పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ శిబిరం

గజ్వేల్, జూన్02వుదయం ప్రతినిధి): రాష్ట్ర, జిల్లా విద్యాశాఖ సూచన మేరకు తోగుట మండలం ప్రాథమికోన్నత పాఠశాల పెద్ద మాసాన్ పల్లిలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు తెలియజేశారు. పది రోజులపాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమం సోమవారం గ్రామ పెద్దలు తల్లిదండ్రుల సమక్షంలో ప్రారంభమైంది. ముఖ్యంగా విద్యార్థుల దృష్టిని సెల్ ఫోన్ నుండి మరిపించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయి.

# ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రాథమిక విద్యకు గొడ్డలి పెట్టు

**–ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు విరమించుకోవాలి**



కొత్తగూడ జూన్ 02(వుదయం ప్రతినిధి ):ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రాథమిక విద్యకు గొడ్డలి పెట్టని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నెల్లూట్ల భాస్కర్ అన్నారు. సోమవారం చాట్ల. పోట్టయ్య అధ్యక్షతన ఎంపీ యుపిఎస్ కొత్తగూడ లో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు నెల్లూట్ల. భాస్కర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించి జిల్లా కలెక్టర్లకు అధికారమిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విడుదల చేసిన ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూనే,మరోవైపు పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య కుదింపుకు ఉత్తర్వులు జారీ చేయడమేమిటని ప్రశ్నించారు. వేసవి కాలమంతా ఉపాధ్యాయులకు,అధికారులకు శిక్షణ మరియు బడిబాట పేరుమీద అనేక కార్యక్రమాలు చేపడుతూనే మరొకవైపు పిల్లలు తక్కువగా ఉన్నారన్న ఉద్దేశంతో టీచర్లను వేరే పాఠశాలలకు సర్దుబాటు చేయడం ద్వారా ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలపై తీవ్రమైనప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఒక తరగతి గది ఉండాలని చాలా కాలంగా ఉపాధ్యాయ సంఘాలు, విద్యావేత్తలు, మేధావులు డిమాండ్ చేస్తున్నప్పటికీ, అందుకు భిన్నంగా విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను నియమించడం సరికాదని అన్నారు. సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా, పదిమంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు అదేవిధంగా 60 మంది విద్యార్థుల వరకు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండాలనడం పూర్తిగా అశాస్త్రీయం అసంబద్ధం అన్నారు. ఒకటి నుంచి 5వ తరగతులకు 18 సబ్జెక్టులు, 60 మంది విద్యార్థులు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యా బోధన సరైన రీతిలో చేయగలుగుతారని ప్రశ్నించారు. ఈ చర్యలన్నీ ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేటుకు అప్పగించే విధానాలే తప్ప మరొకటి కాదన్నారు. అదే ప్రైవేటు పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఒక తరగతి గది ఉండటం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు వైపు మొగ్గు చూపించడం జరుగుతున్నదన్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా తరగతి ఒక ఉపాధ్యాయుడు, ప్రతి తరగతికి ఒక గది ఉండేలాగా చూస్తూ వీటికి విరుద్ధంగా విడుదల చేసినటువంటి ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని లేకపోతే ఉద్యమ కార్యక్రమం చేపడతామని తెలియజేయడం జరిగింది. విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తి 1:30 అనేది కేవలం ఉన్నత పాఠశాలకే పరిమితం చేయాలని,ప్రాథమిక పాఠశాలకు ఈ నియమం వర్తింపజేస్తే ప్రాథమిక విద్య పూర్తిగా నిర్వీర్యం అవుతుందన్నారు. ఉన్నత పాఠశాలలో కూడా సెక్షన్ ల వారిగా ఉపాధ్యాయుల సంఖ్య నిర్ణయించాలని,భాషా ఉపాధ్యాయులను కూడా విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా సెక్షన్ ల ప్రకారం చూడాలన్నారు. ఈ చర్యలతో పాటుగా అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చి,విద్యారంగానికి బడ్జెట్ పెంచి అవసరమైన మేరకు ఉపాధ్యాయుల నియామకం,మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వాసం .ప్రభాకర్ మండల ప్రధాన కార్యదర్శి జిల్లా కౌన్సిలర్లు ఎల్ రమేష్, డి.సరస్వతి మరియు మండల ఉపాధ్యక్షులు డి సుధాకర్, జుమ్యాలాల్, అజ్మీర కోటి వాసం .ప్రమీల మండల కార్యదర్శులు ఎన్ .సుమన్ ,వెంకన్న ,, ఎండి. పాషా మియా, ఎం .సూరయ్య, ఎన్.కృష్ణమోహన్ మరియు బి.సరియా తదితరులు పాల్గొన్నారు.

# 'భూభారతి' రెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వహించాలి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.

రంగారెడ్డి జిల్లా జూన్02వుదయం ప్రతినిధి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద భూసంబంధిత సమస్యలపై రైతులు, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించేందుకువీలుగా జూన్ 03 నుండి అన్ని మండలాలలో గ్రామాల వారీగా చేపట్టనున్నరెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సి. నారాయణరెడ్డి సూచించారు. సోమవారం ఆర్డీఓలు, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూఇన్స్పెక్టర్లు, సర్వేయర్లకు రెవెన్యూ సదస్సుల నిర్వహణ, దరఖాస్తులపరిశీలన, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌సి. నారాయణ రెడ్డి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే పైలెట్ ప్రాతిపాదికనజిల్లాలోని కొందుర్గు మండలంలో గల గ్రామాలలో రెవెన్యూ సదస్సులను జరిపి,క్షేత్రస్థాయి విచారణ నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదేతరహాలో ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సదస్సులనుపకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చతప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపర్చిన నిబంధనలకుఅనుగుణంగా దరఖాస్తుల స్వీకరణ, వాటి పరిశీలన, విచారణ ప్రక్రియలనునిర్వహించాలని అన్నారు. జూన్ 03 నుండి 23వ తేదీ లోపు రెవెన్యూ సదస్సులనువిజయవంతంగా పూర్తి చేయాలని గడువు విధించారు.

ప్రతిరోజూ ఉదయం 9.00 గంటలకుసదస్సులు ప్రారంభం కావాలని, సాయంత్రం వరకు అందుబాటులో ఉంటూ దరఖాస్తులుస్వీకరించాలన్నారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ రెవెన్యూ బృందాలుసకాలంలో గ్రామాలకు చేరుకోవాలని, సదస్సుల నిర్వహణకు సంబంధించినసమాచారాన్ని ఒకటి, రెండు రోజుల ముందే ఆ ప్రాంత రైతులు, ప్రజలకు తెలిసేలావిస్తృత ప్రచారం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే చోటతాగునీరు, సరిపడా కుర్చీలు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలాచూడాలన్నారు. దరఖాస్తుల స్వీకరణ కోసం కౌంటర్ ఏర్పాటు చేయాలని,దరఖాస్తుదారులకు సహకరించేలా హెల్ప్ డెస్క్ ను అందుబాటులో ఉంచాలనిసూచించారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా దరఖాస్తులు దాఖలు చేసేలాచూడాలని, రిజిస్టర్లలో సమగ్ర వివరాలను నమోదు చేస్తూ, పూర్తి డాటానుకంప్యూటర్ ఆన్లైన్ లోనూ పొందుపర్చాలని ఆదేశించారు. వచ్చిన ప్రతిదరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, పక్కాగా ఫీల్డ్ వెరిఫికేషన్‌నిర్వహించాలని, మొక్కుబడిగా కాకుండా ప్రతి అంశాన్ని ఎంతో జాగ్రత్తగా,సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, భూభారతిలోనినిబంధనలపై పరిపూర్ణమైన అవగాహనను కలిగి ఉన్నప్పుడే, తప్పిదాలకుతావులేకుండా దరఖాస్తుల పరిశీలన, విచారణ ప్రక్రియలను నిర్వహించగల్గుతారనితెలిపారు. ముందుగా డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతోదరఖాస్తులోని వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని, అనంతరంక్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణంగా విచారణ జరపాలన్నారు. ఎలాంటి ఆరోపణలు, విమర్శలకు తావు లేకుండా, విచారణ ప్రక్రియను పూర్తినిబద్ధత, నిజాయితీగా నిర్వహించాలని సూచించారు. అవకతవకలకు తావు కల్పిస్తేప్రభుత్వ యంత్రాంగానికి, రెవెన్యూ వ్యవస్థకే చెడ్డ పేరు వచ్చే ప్రమాదంఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకుతలొగ్గకుండా భూభారతి దరఖాస్తుల విచారణలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ,భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా
రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలనికలెక్టర్ అన్నారు. సంబంధిత అధికారులు ఎవరైన కావాలని పొరపాట్ల చేస్తే,బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని, సస్పెండ్ చేసేందుకు కూడా వెనుకాడబోమని ఈసందర్భంగా హెచ్చరించారు. భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థను అమలుచేస్తున్నందున, ప్రతి దరఖాస్తును ఎంతో జాగ్రత్తగా పరిష్కరించాల్సిఉంటుందని, దరఖాస్తుదారుడు తిరిగి అప్పీలుకు వెళ్లే పరిస్థితి ఉత్పన్నంకాకుండా నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ జరిపి వాస్తవపరిస్థితులతో కూడిన అభిప్రాయాలను నివేదికలో పేర్కొనాలని కలెక్టర్‌సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ ప్రక్రియలు నిర్వహించే సమయంలోప్రతి ఒక్కరు సంయమనంతో వ్యవహరించాలని అన్నారు. సాదాబైనామాలు, పీ.ఓ.టీదరఖాస్తులకు సంబంధించి రికార్డుల పరిశీలన, ప్రభుత్వం వెలువరించేమార్గదర్శకాలకు అనుసరిస్తూ సాదాబైనామా, పీ.ఓ.టీలను క్రమబద్దీకరించడంజరుగుతుందని దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఒకేదరఖాస్తులో ఒకటికంటే ఎక్కువ సంఖ్యలో భూ సమస్యలను పొందుపరిస్తే, ప్రతిసమస్యను తప్పనిసరిగా పరిశీలిస్తూ వేర్వేరుగా విచారణ జరపాలని అన్నారు. ప్రభుత్వ భూములను, అసైన్డ్ భూములను పరిరక్షించాలని అన్నారు. రెవెన్యూసదస్సులు రైతులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్వహించాలని సంబంధితరెవెన్యూ అధికారులకు సూచించారు.

# కాపుగల్లు గ్రామ పంచాయతీ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



కోదాడ రూరల్ సూర్యాపేట జూన్2(వుదయం) కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ పంచాయతీ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ వెంకటనారాయణ, పి ఏ సి ఎస్ చైర్మన్ నంబూరి సూర్యం తో కలిసి తెలంగాణ అమరవీరుడు మీగడ సాయికుమార్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం నివాళి అర్పించి ర్యాలీగా గ్రామ పంచాయతీ కి చేరుకుని తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన అనంతరం సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ప్రభుత్వం తరపున శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాపుగల్లు పి ఏ సి ఎస్ చైర్మన్ నంబూరి సూర్యం, ముత్తవరపు వీరయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ మండలంలో రెవిన్యూ సదస్సులు ప్రారంభం

మరికల్ మండలంలోజూన్02వుదయం ప్రతినిధి): మంగళవారం నుండి రెవిన్యూ భూభాగతి సదస్సులు నిర్వహిస్తామనితహసిల్దార్ అనిల్ కుమార్ తెలిపారు 3 న వెంకటాపురం ఎక్లాస్పూర్ 4 న తీలేదు జిన్నారం 5 న ఇబ్రహీంపట్నం
6 న రాకుండా పసుపుల 9 న పూసల్ పాడ్ ఎలిగేండ్ల 10 న మరికల్ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు

# గంగమ్మ జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ, మోతే సూర్యాపేట జూన్ 2(వుదయం)
గంగమ్మ తల్లీ అనుగ్రహముతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం మెతె మండల పరిధిలోని సర్వారం గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లి జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు. ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా గంగమ్మ చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏలూరీ వెంకటేశ్వరరావు , యువత అధ్యక్షులు పాషా, గ్రామ శాఖ అధ్యక్షులు మల్సూర్ , పెద్దగొల్ల ఉప్పుల నాగయ్య, మల్లయ్య, గ్రామ ప్రజలు, భక్తులు, యాదవులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా అవతరణ దినోత్సవ వేడుకలు



నారాయణపేటటౌన్ జూన్2(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.
ఎంతోమంది త్యాగమూర్తుల ప్రతిఫలమే ఈ తెలంగాణ ఏర్పడిందని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బండి వేణుగోపాల్, సరాఫ్ నాగరాజు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాయపర్తికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాక...



రాయపర్తి జూన్ 2 (వుదయం ప్రతినిధి ) : ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను నేడు మధ్యాహ్నం 2.00 గం.లకు పాలకుర్తి నియోజక వర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి చే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలు ను అందజేయనున్నారని మండల అభివృద్ధి అధికారి గుగులోత్ కిషన్ నాయక్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు, ఇందిరమ్మ కమిటీల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ప్రత్యేకఅధికారులు, మండల అధికారులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరారు.


## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జనగామ, జూన్02వుదయం ప్రతినిధి): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం బచ్చన్నపేట మండలంలోని కట్కూర్ లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పుట్ట నర్సింహులు ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గద్దె దగ్గర జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో పనిచేసే సిబ్బందిని పంచాయతీ సెక్రటరీని శాలువాలతో సన్మానించారు.

# బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



కొత్తగూడ జూన్ 2(వుదయం ప్రతినిధి ): బి ఆర్ఎస్ కొత్తగూడ మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేణు యాదవ్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా పోరాటాలు చేసి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా స్వరాష్ట్ర సాధన కోసం ఎందరో వీరులు ఉద్యమం చేసిన చరిత్ర తెలంగాణ మట్టికి ఉందని అన్నారు.
ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈసం సాయి కిరణ్, అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధనసరి శ్రీరాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సల్లూరి సారంగపాణి, మైనార్టీ సెల్ అధ్యక్షులు యాకుబ్ పాషా,మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ వెంకటేష్. మాజీ సర్పంచ్ బానోత్ వీరన్న, గుంజేడు ముసలమ్మ ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ వాసం వెంకన్న, కొత్తగూడ గ్రామ పార్టీ అధ్యక్షులు దారం సమ్మయ్య, పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల సాంబయ్య,తేజవత్ మురళి నాయక్, అజ్మీర రాజన్న నాయక్, జిమ్మిడి శ్రీనివాస్, పస్తం ఎల్లయ్య, పినబోయిన అశోక్, బొల్లు శ్రీను,తదితరులు పాలుగోన్నారు.

# బిజినెస్



## కారుకు సీఎన్‌జీ కిట్ విడుదల చేసిన నిసాన్..




భారతదేశంలోని మెజార్టీ ప్రజలకు కారు అనేది ఓ ఎమోషన్. ఈ దేశంలో కారులో ప్రయాణించడాన్ని ఓ హోదా కింద ఫీలయ్యే వారు చాలా మంది ఉంటారు. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు కారు ప్రయాణాన్ని ఇష్టపడినా కారు నిర్వహణ విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ నేపథ్యంలో ప్రముఖ కంపెనీ నిస్సాన్ తన మ్యాగనైట్ వెర్షన్‌కు తాజాగా సీఎన్‌జీ కిట్‌ను విడుదల చేసింది. భారతదేశంలో మాగ్నైట్ కోసం నిస్సాన్ సీఎన్‌జీ రెట్రోఫిట్ ఎంపికను ప్రవేశపెట్టింది. ప్రభుత్వం ఆమోదించిన సీఎన్‌జీ కిట్‌ను మోటోజెన్ అందిస్తుంది. ఈ కిట్‌ను ఫిట్మెంట్ స్టేషన్లలో మాత్రమే ఇన్స్టాల్ చేయవచ్చు.సీఎన్‌జీ కిట్ కోసం మాగ్నైట్‌కు సంబంధించిన ఎక్స్-షోరూమ్ ధర పైన నిస్సాన్ అదనంగా రూ. 74,999 వసూలు చేస్తుంది. ఇది మోటోజెన్ అందించే మూడు సంవత్సరాలు లేదా 100,000 కి.మీ ప్రామాణిక వారంటీతో వస్తుంది. ఈ సీఎన్‌జీ రెట్రోఫిట్ ఎంపిక మాగ్నైట్‌కు సంబంధించిన 1.0 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ మాన్యువల్ వేరియంట్ కోసం ప్రత్యేకంగా అందుబాటులో ఉంది. దీనిని 1.0-లీటర్ ఏఎంటీ, 1.0- లీటర్ టర్బో మాన్యువల్ లేదా 1.0-లీటర్ సీవీటీ వేరియంట్లలో ఇన్స్టాల్ చేయలేము. మాగ్నైట్లోని నాన్-టర్బో 1.0 లీటర్ పెట్రోల్ ఇంజన్ 72 హెచ్‌పీ, 96 ఎన్ఎం పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. సీఎన్‌జీ నడుస్తున్నప్పుడు ఇంజిన్‌కు సంబంధించిన పవర్ అవుట్‌పుట్‌ను నిస్సాన్ ఇంకా వెల్లడించలేదు. నిస్సాన్ మాగ్నైట్ రూ.6.14 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతాయి. సీఎన్‌జీ కిట్ ధరతో కలిపి రూ. 6.89 లక్షల వరకు ఉంటుంది.




## పాలసి వెల్లడికి తక్షణ పాలసి వెల్లడికి తక్షణ పార్లమెంట

## బుల్లెట్ రైలు ట్రయల్ రన్ ప్రారంభం..

భారతదేశంలో మొట్టమొదటి బుల్లెట్ రైలు ప్రాజెక్టు 2016లో ప్రారంభమైంది. దీని కోసం ముంబై-అహ్మదాబాద్ మధ్య 508 కి.మీ. పొడవైన ట్రాక్ నిర్మిస్తున్నారు. ముంబై-అహ్మదాబాద్ మధ్య దూరాన్ని బుల్లెట్ రైలులో 2 గంటల 7 నిమిషాల్లో చేరుకోవచ్చు. ఈ మార్గంలో 352 కి.మీ గుజరాత్‌లోని తొమ్మిది జిల్లాల గుండా వెళుతుంది. మిగిలిన భాగం మహారాష్ట్రలోని మూడు జిల్లాల గుండా వెళు తుంది. భారతదేశంలో తొలిసారిగా హై-స్పీడ్ బుల్లెట్ రైలు సేవలను ప్రారంభించే దిశగా ఒక కీలక అడుగు పడింది. నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబై అహ్మదాబాద్ మధ్య 508 కి.మీ పొడవైన హై-స్పీడ్ రైలు మార్గాన్ని నిర్మిస్తోంది. ఈ మార్గంలో 352 కి.మీ గుజరాత్‌లోని తొమ్మిది జిల్లాల గుండా వెళుతుంది.

మిగిలిన భాగం మహారాష్ట్రలోని మూడు జిల్లాల గుండా వెళుతుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కింద నడుస్తున్న బుల్లెట్ రైలు పరీక్ష జపాన్‌లో ప్రారంభమైంది. వ్యూహాత్మక భాగస్వామ్యం కింద జపాన్ భారతదేశానికి రెండు షింకన్‌సెన్ రైలు సెట్‌లు %జు5, జు%3 సిరీస్‌లను బహుమతిగా ఇవ్వనుంది. ఇవి 2026 ప్రారంభంలో డెలివరీ చేయనున్నట్లు సంస్థ తెలిపింది. ఈ రైళ్లు గంటకు 320 కిలోమీటర్ల వేగంతో పరిగెత్తనున్నాయి. భారతదేశానికి చేరుకున్న తర్వాత, ఈ రైళ్లు దేశ భౌగోళిక, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పరీక్షలు చేయించుకోవలసి ఉంటుంది. ఈ రైళ్లలో అత్యాధునిక తనిఖీ వ్యవస్థలు అమర్చబడి ఉంటాయి. ఇవి ట్రాక్ స్థితి, ఉష్ణోగ్రత సహనం, దుమ్ము నిరోధకత వంటి సమాచారాన్ని నమోదు చేస్తాయి. ఈ డేటాను భవిష్యత్తులో మేక్ ఇన్ ఇండియా కింద తదుపరి తరం E 10 సిరీస్ బుల్లెట్ రైళ్ల తయారీలో ఉపయోగిస్తారు. ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైలు కారిడార్‌లో థానే, విరార్, బోయిసర్, వాపి, సూరత్, వడోదరతో సహా మొత్తం 12 స్టేషన్లు ఉంటాయి. ఈ కారిడార్ ప్రయాణ సమయాన్ని కేవలం 2 గంటల 7 నిమిషాలకు తగ్గిస్తుంది. ఇది ప్రస్తుతం దాదాపు 7 గంటలు. ఈ ప్రాజెక్టులో జపాన్ రైలు భద్రత, విశ్వసనీయత ప్రమాణాలను అవలంబిస్తున్నారు. 2016లో భారతదేశం-జపాన్ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం, ఈ ప్రాజెక్టు ఖర్చులో దాదాపు 80% జపాన్ యెన్ రుణం ద్వారా అందిస్తోంది. ఈ ప్రాజెక్ట్ వేగవంతమైన ప్రయాణానికి మాత్రమే పరిమితం కాకుండా, దీని ద్వారా దేశంలో ఉపాధి అవకాశాలు, సాంకేతిక నైపుణ్యాలు, పర్యాటకం, వ్యాపారం కూడా ప్రోత్సహించడం జరుగుతుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత, భారతదేశంలో వేగవంతమైన, సురక్షితమైన, నమ్మదగిన ప్రజా రవాణా నూతన యుగం ప్రారంభమవుతుందని భావిస్తున్నారు.

## అసలు బాండ్ అంటే ఏంటి?..
## ఇందులో పెట్టుబడి పెడితే లాభమా..?




ఇటీవలి కాలంలో 'బాండ్' అనే పదం గురించి ఆర్థిక చర్చల్లో తరచుగా వినిపిస్తోంది. పెట్టుబడి ప్రపంచంలో బాండ్‌లు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఇవి మీ పోర్ట్‌ఫోలియోకు ఆదాయం, స్థిరత్వం వైవిధ్యాన్ని అందిస్తాయి. అసలు బాండ్ అంటే ఏమిటి? అవి ఎలా పనిచేస్తాయి? షేర్ మార్కెట్‌ను ఎలా ప్రభావితం చేస్తాయి? బాండ్ అనేది ఒక రకమైన రుణ సాధనం. దీనిని ప్రధానంగా ప్రభుత్వాలు కార్పొరేషన్లు డబ్బును అప్పుగా తీసుకోవడానికి జారీ చేస్తాయి. దీనిని భవిష్యత్తులో పూర్తిగా తిరిగి చెల్లిస్తారు జారీ చేసే సంస్థ ప్రతి సంవత్సరం దీనిపై వడ్డీని (కూపన్ రేటు) చెల్లిస్తుంది. కంపెనీ దృక్కోణం నుండి, బాండ్ ఈల్డ్ వారి అప్పు తీసుకునే ఖర్చును సూచిస్తుంది. ఒక పెట్టుబడిదారుని దృక్కోణం నుండి, బాండ్ ఈల్డ్ సంభావ్య రాబడిని జారీ చేసే సంస్థకు సంబంధించిన నష్టాలను సూచిస్తుంది. బాండ్ ఈల్డ్ అనేది బాండ్ యొక్క ప్రస్తుత మార్కెట్ ధర, దాని కూపన్ దాని మెచ్యూరిటీ వ్యవధిపై ఆధారపడి ఉంటుంది.ఇది బాండ్ ప్రస్తుత మార్కెట్ విలువతో విభజించబడిన వార్షిక వడ్డీ చెల్లింపును నిర్ణయించడం ద్వారా లభిస్తుంది. ఇది బాండ్ ప్రస్తుత విలువ ఆధారంగా మీరు పొందే ఆదాయం రేటును అంచనా వేస్తుంది. ఇది మరింత సమగ్రమైన కొలత. ఇది బాండ్ ద్వారా చెల్లించిన వడ్డీ ఏదైనా మూలధన లాభం లేదా నష్టాలను పరిగణనలోకి తీసుకుని, పెట్టుబడిదారుడు ఆశించదగిన మొత్తం రాబడిని నిర్ణయిస్తుంది. వడ్డీ రేట్లు పెరుగుతున్నప్పుడు, మీరు అధిక ఈల్డ్‌తో కొత్త బాండ్‌లను కొనుగోలు చేయవచ్చు. కాలక్రమేణా, వడ్డీ రేట్లు తక్కువగా ఉన్నప్పుడు పోర్ట్‌ఫోలియో ఎక్కువ ఆదాయాన్ని ఆర్జిస్తుంది. బాండ్‌లను ప్రధానంగా ప్రభుత్వాలు కార్పొరేషన్లు నిధులు సేకరించడానికి జారీ చేస్తాయి. సేకరించిన మొత్తాన్ని వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు, వీటిలో ఆస్తులు పరికరాలు కొనుగోలు చేయడం, కొత్త ప్రాజెక్టులు ప్రారంభించడం, పరిశోధన అభివృద్ధి మొదలైనవి ఉన్నాయి. బాండ్ జారీ చేసేవారు సాధారణంగా నిబంధనలు, వడ్డీ చెల్లింపులు బాండ్ అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిన సమయాన్ని నిర్దేశిస్తారు. భారతదేశంలో, ప్రభుత్వం కార్పొరేషన్లు రెండూ బాండ్‌లను జారీ చేస్తాయి. ప్రభుత్వ బాండ్‌లు అధిక సురక్షితమైన ఈల్డ్‌ను కలిగి ఉంటాయి, అయితే కార్పొరేట్ బాండ్‌లు అదనపు నష్టంతో పాటు అధిక ఈల్డ్‌ను కలిగి ఉంటాయి. బాండ్ ఈల్డ్ ఎక్కువగా ఉన్నప్పుడు, ముఖ్యంగా స్థిరమైన రాబడిని కోరుకునే పెట్టుబడిదారులకు బాండ్‌లు ఈక్విటీల కంటే మరింత ఆకర్షణీయంగా మారతాయి. దీనివల్ల కొంత డబ్బు ఈక్విటీల నుండి బాండ్‌లలోకి మారవచ్చు, స్టాక్ డిమాండ్ ధరలు తగ్గవచ్చు.అధిక బాండ్ ఈల్డ్ కంపెనీలకు రుణాలు తీసుకునే ఖర్చు పెరిగే అవకాశం ఉందని కూడా సూచిస్తుంది.

## బంగారం ధర మళ్లీ తగ్గింది..



దేశంలో ఈ రోజు 24 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ. 9,730లుగా ఉంది. అదే 22 క్యారెట్ల గోల్డ్ రేట్ గ్రాముకు రూ.8,919లు కాగా, 18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.7,298లు పలుకుతోంది. అయితే, మీరు బంగారం కొనాలని అనుకున్నట్లయితే ఈ రోజు ధరలు తెలుసుకోవడం అనేది అత్యవసరం. కనుక ఏయే నగరాలు, పట్టణాల్లో గోల్డ్ రేట్స్ ఎలా ఉన్నాయో తెలుసుకొని మీ షాపింగ్ ప్లాన్ చేసుకోవచ్చు. నేడు బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. ప్రస్తుతం తులం బంగారం ధర లక్షకి చేరువలో 97 వేలకి పైగా ట్రేడవుతుంది. గత వారంలో హెచ్చుతగ్గులు చూసిన బంగారం ధర నేటికీ ఎలాంటి మార్పు లేకుండా స్వల్ప తేడాతోనే కొనసాగుతూ వస్తోంది. జూన్ రెండో తేదీ సోమవారం బంగారం ధరలు ఇలా ఉన్నాయి. దేశంలో ఈ రోజు 24 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ. 9,730లుగా ఉంది. అదే 22 క్యారెట్ల గోల్డ్ రేట్ గ్రాముకు రూ.8,919లు కాగా, 18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.7,298లు పలుకుతోంది. అయితే, మీరు బంగారం కొనాలని అనుకున్నట్లయితే ఈ రోజు ధరలు తెలుసుకోవడం అనేది అత్యవసరం. కనుక ఏయే నగరాలు, పట్టణాల్లో గోల్డ్ రేట్స్ ఎలా ఉన్నాయో తెలుసుకొని మీ షాపింగ్ ప్లాన్ చేసుకోవచ్చు. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,340, 24 క్యారెట్ల ధర రూ.97,450 గా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,190, 24 క్యారెట్ల రేటు రూ.97,300 గా ఉంది.బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.

వరంగల్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.ఖమ్మంలోనూ 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.నిజామాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది. భారతదేశం - నేటి వెండి ధర గ్రాము రూ.110.80లు కాగా, కిలో వెండి ధర రూ.1,10,800లుగా ఉంది.

## స్టీల్ దిగుమతులపై సుంకాలు రెట్టింపు


అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. తాజాగా స్టీల్ దిగుమతులపై టారిఫ్‌లను రెట్టింపు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. యుఎస్ స్టీల్ పరిశ్రమను కాపాడేందుకు ఉక్కు దిగుమతులపై సుంకాలను 25 శాతం నుంచి 50 శాతానికి పెంచుతున్నామన్నారు. పెన్సిల్వేనియాలోని యుఎస్ స్టీల్, మోన్ వ్యాలీ వర్క్స్-ఇర్విన్ ప్లాంట్‌లో ట్రంప్ మాట్లాడుతూ.. సుంకాల పెంపు దేశీయ ఉక్కు ఉత్పత్తిదారులను రక్షించడంతో పాటు, అమెరికన్ తయారీని గణనీయంగా పెంచనుందని పేర్కొన్నారు. దీని వల్ల యుఎస్ మరింత సురక్షితంగా ఉంటుందన్నారు. పెంచిన సుంకాలు జూన్ 4వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని ట్రంప్ పేర్కొన్నారు. ప్రతిపాదిత సుంకాల పెంపు అమల్లోకి వస్తే గృహ నిర్మాణం, ఆటోమోటివ్, నిర్మాణ రంగాలతో సహా ఉక్కుపై ఎక్కువగా ఆధారపడిన పరిశ్రమలకు ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తగా ఉన్న ఉక్కు తయారీదారులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు యుఎస్‌కు స్టీల్ ఎగుమతులు చేసే దేశాల్లో ఆందోళన నెలకొంది. ఉక్కుపై ఇప్పటికే పెంచిన సుంకాల ప్రభావం దక్షిణ కొరియా వంటి దేశాలపై కనిపిస్తోంది. మార్చి నెలలో అమెరికాకు సియోల్ నుంచి స్టీల్ ఉత్పత్తుల ఎగుమతులు గత ఏడాదితో పోలిస్తే దాదాపు 19 శాతం తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి 2024లో అమెరికా 26.2 మిలియన్ టన్నుల ఉక్కును దిగుమతి చేసుకుంది. యూరోపియన్ యూనియన్‌ను మినహాయించి ప్రపంచంలోనే అతిపెద్ద ఉక్కు దిగుమతిదారుగా ఉంది. భారత్ నుంచి గతేడాది ఏప్రిల్ - నవంబర్‌లో అమెరికాకు 2.3 బిలియన్ డాలర్ల స్టీల్ ఎగుమతులు జరిగాయి. అల్యూమినియం ఉత్పత్తుల ఎగుమతి 516 మిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. ట్రంప్ 2018లో తొలిసారి ఎన్నికైన సమయంలోనూ భారత స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులపై భారీగా సుంకాలు పెంచారు. తాజా టారిఫ్‌ల పెంపు భారత ఉక్కు పరిశ్రమపై ఎలాంటి ప్రభావం చూపనుందో వేచి చూడాలి.

# జాతీయం – అంతర్జాతీయం



## మిజోరాంలో భారీ వర్షాలు..

ఐజ్వాల్ : మిజోరాంలో కుండపోత వర్షం కురిసింది. ఈ వర్షాల కారణంగా కొన్ని ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. ఇళ్లల్లోకి విపరీతంగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో విద్యార్థుల భద్రతరీత్యా సోమవారం (జూన్ 2) పాఠశాలల్ని మూసివేయాలని అధికారులు ఆదేశించారు. భారత వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఐజ్వాల్ డిప్యూటీ కమిషనర్ ఇటి లాల్రెంపుయా ప్రకటించారు. కాగా, ఆదివారం రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి లల్దుహోమా ఐజ్వాల్‌లో సిఎం కాన్ఫరెన్స్‌లో హాలులో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాల డిప్యూటీ కమిషనర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల విపత్తు నిర్వహణ సంస్థలకు తగిన నిధులను కేటాయించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే వర్షాల వల్ల ప్రభావితమైన బాధితులకు తక్షణమే సహాయం అందించాలని.. వాటికి సంబంధించి సహాయ నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విపత్తు నిర్వహణ, పునరావాస శాఖ (డిఎం అండ్ ఆర్) పర్యవేక్షణలో విపత్తు ప్రభావిత ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాలని ఆయన సూచించారు. భారీ వర్షాల వల్ల మిజోరాంలో 211 ప్రదేశాల్లో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉంది. 60 ఇళ్లు ధ్వంసమయ్యాయని విపత్తు నిర్వహణ, పునరావాస శాఖ వెల్లడించింది. ఇక ఇల్లు కూలిపోయే ప్రమాదం ఉన్నందున 96 కుటుంబాలను ఖాళీ చేయించారు. 83 రోడ్డు రాకపోకలకు అడ్డంకులు ఏర్పడ్డాయి. 4 రిటైనింగ్ వాల్స్ కూలిపోయాయి. ఒక విద్యుత్ స్తంభం కూడా కూలిపోయింది. రెండు చోట్ల కొండచరియలు విరిగిపడడంతో నలుగురు మరణించారు. నదీ తీర నివాస ప్రాంతాలలో నీటిమట్టాలు పెరిగాయని విపత్తు శాఖ వెల్లడించింది.

## 3 వేలు దాటిన కొవిడ్ కేసులు




భారత్‌లో కరోనా మహమ్మారి మరోసారి పంజా విసురుతోంది. గత పది రోజులుగా దేశంలో కొవిడ్ బారిన పడుతున్న వారిసంఖ్య క్రమంగా పెరుగుతోంది. శనివారం నాటికి దేశంలో కరోనా కేసుల సంఖ్య 3000 దాటిపోయింది. అత్యధికంగా కేరళలో 1,336 కేసులు ఉన్నట్లు కేంద్ర వైద్య, ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆ తర్వాత ఢిల్లీ, మహారాష్ట్ర తర్వాతి స్థానాల్లో ఉన్నాయని తెలిపింది. గత 24 గంటల్లో దేశంలో కొత్తగా685 కొవిడ్ కేసులు నమోదయ్యాయని, ఢిల్లీ, కేరళ, కర్ణాటక, ఉత్తరప్రదేశ్‌లలో ఒక్కొక్కరు చొప్పున మొత్తం నలుగురు ఇప్పటివరకు చనిపోయారని మంత్రిత్వశాఖ తెలిపింది. దేశంలో కొవిడ్ పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని అధికార వర్గాలు తెలిపాయి. వ్యాధి సోకిన వారిలో ఇన్‌ఫెక్షన్ తీవ్రత తక్కువగా ఉన్నట్లు పేర్కొంది. చాలా మంది రోగులు ఇంటివద్దనే చికిత్స తీసుకుంటున్నారని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. 'కాగా ఈ నెల 22న దేశంలో 257 కేసులు మాత్రమే ఉండగా 26 నాటికి ఆ సంఖ్య 1,010కి, శనివారం నాటికి 3,395కు పెరిగిపోయాయి. కేరళలో అత్యధికంగా 1,336 యాక్టివ్ కేసులు ఉండగా, మహారాష్ట్రలో 467, ఢిల్లీలో 375, గుజరాత్‌లో 265, కర్ణాటకలో 234, పశ్చిమ బెంగాల్‌లో 205, తమిళనాడులో 185, ఉత్తరప్రదేశ్‌లో 117 కేసులు ఉన్నట్లు వెల్లడించింది. పశ్చిమదక్షిణ ప్రాంతాల్లోని నమూనాల్లో జనుశ్రేణిని పరిశీలిం చినప్పుడు, ప్రస్తుత కేసుల పెరుగుదలకు కారణమైన వైవిధ్యాలు అంత తీవ్రమైనవేమీ కాదని, ఒమిక్రాన్ సబ్ వేరియంట్స్ అని తేలిందని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్( ఐసిఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బెహ్ల్ చెప్పారు. ఒమిక్రాన్ నాలుగు సబ్ వేరియంట్లు ఎల్ఎఫ్.7, ఎక్స్ఎఫ్‌జి, జెఎన్.1, ఎన్‌బి1.8.1లను గుర్తించామని, వీటిలో మొదటి మూడు వేరియంట్లకు చెందిన కేసులే ఎక్కువగా ఉన్నాయని ఆయన చెప్పారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని, ఈ సమయంలోఅన్నిటినీ పర్యవేక్షించాలని, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అయితే ఆందోళన చెందడానికి ఎలాంటి కారణం లేదని బెహ్ల్ చెప్పారు.

## ఫలితమివ్వని మరో కేంద్ర పథకం

న్యూఢిల్లీ : ఎంపిక చేసిన ఉన్నత విద్యా సంస్థలలో అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలను పెంచేందుకు 2017లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఎమినెన్స్ (ఐఓఈ) పథకం ఆశించిన ఫలితాలు పొందలేకపోతోంది. కేంద్రం నుండి పూర్తి స్థాయిలో నిధులు అందకపోవడమే దీనికి ప్రధాన కారణం. ప్రభుత్వ నిధులతో నడుస్తున్న ఎనిమిది విద్యాసంస్థలకు 2018–19 నుండి ఏడు ఆర్థిక సంవత్సరాలలో వెయ్యి కోట్ల రూపాయల చొప్పున సాయం అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దానిని నిలుపుకోవడంలో విఫలమైంది. 2021 ఫిబ్రవరి నుండి పథకం అమలును పర్యవేక్షించేందుకు విద్యా శాఖ కనీసం సాధికారత నిపుణుల కమిటీని (ఈఈసీ) పునర్నిర్మించలేకపోయింది. మూడు సంవత్సరాల కాలపరిమితితో ఏర్పాటు చేసిన తొలి కమిటీ గడువు 2021 ఫిబ్రవరితో ముగిసింది. అప్పటి నుండి పథకాన్ని పట్టించుకున్న నాథుడే లేడు. గత ఏడు ఆర్థిక సంవత్సరాలలో ఎనిమిది విద్యా సంస్థలకు మొత్తం రూ.8,000 కోట్లు అందజేయాల్సి ఉండ గా ప్రభుత్వం కేవలం రూ.6.198.97 కోట్లు మాత్రమే మంజూరు చేసింది. 2018–19 నుండి 2024–25 వరకూ ఒక్కో సంస్థకు వెయ్యి కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా ఐఐటీ ఢిల్లీకి రూ.736.31 కోట్లు, ఐఐటీ బాంబేకు రూ.905.59 కోట్లు, ఐఐటీ మద్రాస్‌కు రూ.1,000 కోట్లు, ఐఐటీ ఖరగ్‌పూర్‌కు రూ.672.05 కోట్లు, ఐఐఎస్‌సీ బెంగళూరుకు రూ.916.86 కోట్లు, బనారస్ హిందూ యూనివర్సిటీకి రూ.712.48 కోట్లు, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌కు రూ.775.06 కోట్లు, యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీకి రూ.480.62 కోట్లు మాత్రమే మంజూరయ్యాయి. ఐఐటీ మద్రాస్‌కు మాత్రమే ఇచ్చిన హామీ మేరకు పూర్తి స్థాయిలో రూ.1,000 కోట్ల ఆర్థిక సాయం అందింది. అన్నింటి కంటే యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీకి అతి తక్కువగా కేవలం రూ.480.62 కోట్లు మాత్రమే వచ్చాయి. ఐఓఈ పథకం కింద ఎంపిక చేసిన నాలుగు ఐఐటీలలో ఖరగ్‌పూర్ ఐఐటీకి అతి తక్కువగా రూ.672.05 కోట్లు మంజూరు చేశారు. 2018, 2019 సంవత్సరాలలో ఈ పథకం కింద పది ప్రైవేటు సంస్థలు సహా 20 సంస్థలను ఎంపిక చేశారు. ఐఓఈ హోదా లభించిన సంస్థలు అధ్యాపకుల నియామకంలోనూ, విద్యార్థుల ప్రవేశంలోనూ, ఆఫ్‌షోర్ క్యాంపస్‌ల ఏర్పాటులోనూ స్వతంత్ర ప్రతిపత్తి కలిగి ఉంటాయి. అంతేకాక ప్రపంచ ర్యాంకింగ్స్‌లో తొలి 500 స్థానాలలో ఉన్న విద్యా సంస్థలలో వీటికి కూడా పది సంవత్సరాల పాటు చోటు లభిస్తుంది. నిపుణుల కమిటీని పునర్నిర్మించడంలో జరిగిన జాప్యం కారణంగా నాలుగు ప్రైవేటు సంస్థలకు ఐఓఈ హోదా లభించడంపై నీలినీడలు కమ్ముకున్నాయి. జియో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిలయన్స్ ఫౌండేషన్, వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్), భువనేశ్వర్‌లోని కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండిస్ట్రియల్ టెక్నాలజీ (కేఐఐటీ), కోయంబత్తూరులోని అమృత విశ్వ విద్యాపీఠం.. ఈ నాలుగు సంస్థలు 2018, 2019లో ఈ హోదా పొందేందుకు ఎంపికయ్యాయి.

### ఈశాన్య రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు.. 25 మంది మృతి

ఈశాన్య రాష్ట్రాల్లో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తం అయ్యింది. కుండపోత వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు సంభవించడంతో దాదాపు 25 మంది మరణించారని అధికారులు వెల్లడించారు. అస్సాం రాజధాని గౌహతిలో బురద కొండచరియలు విరిగిపడి అనేక ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సభ్యులు సహా ఐదుగురు మరణించారు. వరదల కారణంగా గోలాఘాట్‌లో ఇద్దరు, లఖింపూర్‌లో ఒకరు సహా మరో ముగ్గురు ప్రాణాలను కోల్పోయారు. ఇక, అరుణాచల్ ప్రదేశ్‌లో సంభవించిన భారీ వరదల్లో ఓ వాహనం కొట్టుకుపోవడంతో ఏడుగురు మరణించినట్లు అధికారులు తెలిపారు. మరో ఇద్దరు వ్యక్తులు వరద నీటిలో మునిగిపోయి చనిపోయారు.

## మస్క్‌కు ట్రంప్ షాక్



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన సలహాదారు ఎలన్ మస్క్‌కు షాక్ ఇచ్చారు. నాసా అధిపతిగా మస్క్ సూచించిన బిలియనీర్ జేర్డ్ ఐసాక్‌మాన్ నామినేషన్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఐసాక్‌మాన్ 'పూర్వ సంబంధాల'ను కూలంకషంగా సమీక్షించిన తర్వాత ఈ నిర్ణయానికి వచ్చానని శనివారం రాత్రి ట్రంప్ తెలియజేశారు. కాగా ఈ నిర్ణయం వెనుక ట్రంప్ ఉద్దేశమేమిటో స్పష్టంగా తెలియడం లేదు. వివరణ కోరుతూ శ్వేతసౌధానికి ఈ–మెయిల్ పంపగా సమాధానం రాలేదు. 'ఐసాక్‌మాన్ పూర్వ సంబంధాలను కూలంకషంగా సమీక్షించిన తర్వాత నాసాకు నేతృత్వం వహించేందుకు ఆయన నామినేషన్‌ను వెనక్కి తీసుకుంటున్నాను' అని ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదికలో తెలిపారు. త్వరలోనే నూతన నామినీని ప్రకటిస్తానని, ఆయన అంతరిక్షంలో అమెరికాను అగ్రస్థానంలో నిలుపుతారని చెప్పారు. అమెరికా అంతరిక్ష సంస్థ నాసాకు తదుపరి అధినేతగా ఐసాక్‌మాన్‌ను ఎంపిక చేసుకున్నానని గత డిసెంబరులో అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన సమయంలో ట్రంప్ ప్రకటించారు. 42 సంవత్సరాల ఐసాక్‌మాన్‌కు మస్క్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. 2021లో మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ కంపెనీ నుండి ఐసాక్‌మాన్ తన తొలి ఛార్టర్డ్ విమానాన్ని కొనుగోలు చేసినప్పటి నుండి వీరిద్దరి మధ్య సంబంధాలు బలపడ్డాయి. ఐసాక్‌మాన్ క్రెడిట్‌కార్డ్ ప్రాసెసింగ్ కంపెనీ షిఫ్ట్4కు సీఈఓగా, వ్యవస్థాపకుడిగా కొనసాగుతున్నారు. ఆయన స్పేస్‌ఎక్స్ నుండి అనేక అంతరిక్ష నౌకలను కొనుగోలు చేశారు. తొలిసారి ప్రైవేటుగా అంతరిక్షంలో నడిచారు. స్పేస్‌ఎక్స్ కంపెనీకి నాసాతో విస్తృత కాంట్రాక్టులు ఉన్నాయి. కాగా సెనెట్‌కు చెందిన వాణిజ్య, శాస్త్ర, రవాణా కమిటీ ఏప్రిల్‌లో ఐసాక్‌మాన్ నామినేషన్‌ను ఆమోదించింది. దీనిపై త్వరలోనే సెనెట్‌లో పూర్తి స్థాయి ఓటింగ్ జరగాల్సి ఉంది. ఈ లోగానే ట్రంప్ ఆయన నామినేషన్‌ను వెనక్కి తీసుకున్నారు. ట్రంప్ నిర్ణయంపై మస్క్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 'ఇంతటి సమర్థుడు, మంచి మనసున్న మనిషి దొరకడం చాలా అరుదు' అని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మస్క్ ఇటీవలే ప్రభుత్వ సమర్థతా విభాగమైన డోజ్ నుండి తప్పుకున్న విషయం తెలిసిందే.

### రష్యా సైనిక స్థావరాలే లక్ష్యంగా

## ఉక్రెయిన్ డ్రోన్ దాడులు

రష్యాలోని వైమానిక స్థావరాలే లక్ష్యంగా ఉక్రెయిన్ పెద్ద ఎత్తున డ్రోన్ దాడులకు తెగబడింది. రష్యాతో సంక్షోభం ప్రారంభమయ్యాక ఇంత భారీ మొత్తంలో ఉక్రెయిన్ డ్రోన్ దాడులకు పాల్పడటం ఇదే తొలిసారి. తూర్పు సైబీరియా సరిహద్దులోని సైనిక స్థావరాలే లక్ష్యంగా సుదీర్ఘంగా ప్రయాణించ గలిగే డ్రోన్లను కీవ్ ప్రయోగించింది. ఉక్రెయిన్ దాడి చేసినట్లు రష్యాలోని ఇర్కుట్స్ గవర్నర్ ధ్రువీకరించారు. ఆ దేశానికి చెందిన రిమోట్ పైలట్ ఎయిర్‌క్రాఫ్ట్ తమ మిలటరీ యూనిట్‌ను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఒలెన్యా, బెలయా సహా నాలుగు మిలటరీ ఎయిర్‌బేస్‌లపై దాడులు జరిగినట్లు వెల్లడించారు. కీవ్ మీడియా వెల్లడించిన కథనాల ప్రకారం.. ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీస్ చేపట్టిన ఆపరేషన్‌లో 40కి పైగా రష్యన్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు ధ్వంసమయ్యాయి. ఇందులో టియు–95, టియు–22ఎం3 బాంబర్లు, కీలకమైన ఎ–50 ఎయిర్ క్రాఫ్ట్ కూడా ధ్వంసమైనట్లు సమాచారం. ఇరుదేశాల మధ్య యుద్ధం మొదలైన తర్వాత ఇంత భారీ మొత్తంలో ఉక్రెయిన్ దాడులకు తెగబడటం ఇదే తొలిసారి. దాడికి సంబంధించిన వీడియోలు రష్యా మీడియాలో ప్రసారమయ్యాయి. రష్యా వద్ద అపారమైన క్షిపణి సంపద ఉంది. ఆ దేశంతో పోలిస్తే ఉక్రెయిన్ దగ్గర భారీ ఆయుధాలు లేవు. దీంతో రిమోట్ సాయంతో సుదీర్ఘంగా ప్రయాణించగలిగే డ్రోన్ల వ్యవస్థను అభివృద్ధి చేసుకుంది. గతంలోనూ రష్యా సైనిక స్థావరాలు, చమురు బావులపై దాడులు చేసేందుకు వీటిని ప్రయోగించింది. కాగా, మరోవైపు పశ్చిమ రష్యాలో అర్ధరాత్రి పేలుళ్లతో రెండు బ్రిడ్జీలు కూలిపోగా, రెండు రైళ్లు పట్టాలు తప్పాయి. ఈ ఘటనల్లో ఏడుగురు మరణించగా, పలువురు గాయపడ్డారు. ఈ పేలుళ్లను 'ఉగ్రవాద చర్యలు'గా పేర్కొంటూ దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. పేలుళ్లకు గల కారణాన్ని వెల్లడించలేదు. రెండు పేలుళ్లు ఉక్రెయిన్ సరిహద్దులో ఉన్న రష్యన్ ప్రాంతాల్లో చోటుచేసుకున్నాయి. జూన్ 2న జరగనున్న రష్యా ఉక్రెయిన్ చర్చలకు ఒకరోజు ముందు ఈ పేలుళ్లు జరిగాయి. సమీపంలో ఉన్నాయని అన్నారు.

## పాలసీ వెల్లడికి తక్షణ పార్లమెంట్ కేంద్రానికి కాంగ్రెస్ డిమాండ్ తీవ్రతరం



న్యూఢిల్లీ : పార్లమెంట్ ప్రత్యేక సమావేశం నిర్వహించాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఇటీవల చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) అనిల్ చౌహాన్ మన సైనిక చర్యలపై కొన్ని విషయాలను ప్రస్తావించారు. మనం యుద్ధ విమానాలను పోగొట్టుకోవల్సి వచ్చిందని అంగీకరించారు. ఈ దశలో ఇక జాప్యం లేకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ సెషన్ కు పిలుపు ఇవ్వాల్సి ఉంది. దేశ సైనిక, విదేశాంగ పాలసీ వ్యూహాలపై పార్లమెంట్ ద్వారా జాతికి సరైన వివరణ ఇచ్చుకోవల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వంపై ఉందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఆదివారం డిమాండ్ చేశారు. ఆపరేషన్ సిందూర్ వాస్తవాలు జాతికి తెలియాల్సి ఉంది.

భిన్న కథనాలతో ప్రజలలో గందరగోళానికి దారితీస్తుందని ఆయన తెలిపారు. ఇప్పుడు మన దేశ రక్షణ సన్నద్ధత, మన వ్యూహాలు ఏ విధంగా ఉన్నాయనేది ప్రజలకు తెలియాల్సి ఉంది. ఇందుకు పార్లమెంట్ సెషన్ అత్యవసరం అని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపక్షాలను ఈ కీలక విషయాలలో పరిగణనలోకి తీసుకుని వ్యవహరించడం మేలని హితవు పలికారు. జనరల్ అనిల్ చౌహాన్ సింగపూర్‌లో ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్న విషయాలు రక్షణ విషయంలో మన వైఫల్యాలను చాటుతున్నాయని రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. దేశ భద్రత విషయాలలో దాపరికాలతో ఇకపై పరిస్థితి మరింత దిగజారుతుందని , ఈ విషయం కేంద్రం గుర్తించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

## ఫ్రాన్స్‌లో హింసాకాండ

### ఫుట్‌బాల్ అభిమానుల సంబురాల్లో ఘర్షణ..

పారిస్ : ఫుట్‌బాల్ అభిమానుల మధ్య ఘర్షణలు ఉద్రిక్తతకు దారి తీయడంతో ఆదివారం పారిస్ వీధులు హింసాత్మకంగా మారాయి. ఈ హింసా కాండలో ఇద్దరు మరణించగా, 21మంది పోలీస్ అధికారులు సహా 200 మంది గాయపడ్డారని పోలీసులన్నారు. పారిస్‌లో సుమారు 491మందిని అరెస్ట్ చేయగా, ఫ్రాన్స్ వ్యాప్తంగా మొత్తం 559 మందిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. ఛాంపియన్స్ లీగ్ ఫైనల్‌లో పారిస్ సెయింట్– జర్మైన్ (పీఎస్‌జీ) జట్టు, ఇంటర్ మిలన్ జట్టుపై 5–0 స్కోరుతో విజయం సాధించింది. బిగ్‌స్క్రీన్స్‌తో పాటు ప్రత్యక్షంగా ఈ మ్యాచ్‌ను చూసేందుకు సుమారు యాభైవేల మంది అభిమానులు పారిస్‌లోని చాంప్స్ –ఎలీసీస్ అవెన్యూ, పీఎస్‌జీకి చెందిన పార్క్ డెస్ ప్రిన్సెస్ స్టేడియానికి చేరుకున్నారు. పీఎస్‌జీ విజయం సాధించడంతో అభిమానులు పెద్దఎత్తున బాణాసంచా కాల్చారు. ఇదే సమయంలో ఇంటర్ మిలన్ జట్టు అభిమానుల మధ్య ఘర్షణలు చెలరేగాయి.

ఈ ఘర్షణలు హింసాకాండకు దారితీశాయని అధికారులు తెలిపారు. పారిస్ వీధుల్లో మొదలైన వేడుకలు హింసాత్మకంగా మారడంతో భద్రతాదళాలు రంగంలోకి దిగాయి. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు భాష్ప వాయువు ప్రయోగించారు. రెచ్చిపోయిన ఆందోళనకారులు భద్రతా దళాలపై దాడులకు దిగారు. బస్‌షెల్టర్లను ధ్వంసం చేయడంతో పాటు 200కి పైగా వాహనాలకు నిప్పుపెట్టారని ఫ్రాన్స్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదివారం ప్రకటించింది.

## అమెరికావి తప్పుడు ఆరోపణలు

ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య సుంకాలను తగ్గించే ఒప్పందాన్ని ఉల్లంఘించామని అమెరికా చేసిన వాదనలను గట్టిగా తిరస్కరిస్తున్నట్లు చైనా సోమవారం తెలిపింది. జెనీవాలో ఉన్నత అధికారుల మధ్య జరిగిన చర్చల తర్వాత బీజింగ్, వాషింగ్టన్ గత నెలలో 90 రోజుల పాటు ఒకరిపై ఒకరు విధించుకున్న అధిక సుంకాలను తగ్గించుకునేందుకు అంగీకరించాయి. కానీ అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ బీజింగ్ "ఒప్పందాన్ని నెమ్మదిస్తోంది" అని మీడియాతో అన్నారు. దీనిపై చైనా స్పందిస్తూ అమెరికా వాస్తవాలకు విరుద్ధంగా తప్పుడు ఆరోపణలు చేస్తుందని సోమవారం ఎదురుదాడి చేసింది. ఈ అసమంజసమైన ఆరోపణలను తాము గట్టిగా తిరస్కరిస్తున్నామని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. చైనాపై వరుసగా అనేక వివక్షతతో కూడిన నియంత్రణ చర్యలను వాషింగ్టన్ ప్రవేశపెట్టిందని పేర్కొంది. కృత్రిమ మేధస్సు చిప్‌లపై ఎగుమతి నియంత్రణలు, యునైటెడ్ స్టేట్స్‌లో చైనీస్ విద్యార్థి వీసాలను రద్దు చేయడాన్ని ఉటంకించింది.

# చక్కని ఆరోగ్యం

## డయాబెటిస్ రోగులు తేనె తీసుకోవచ్చా?

తేనె అనేక ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన ఒక సహజ స్వీటెనర్. తేనెలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. తేనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అవి మన కణాలను రక్షిస్తాయి. తేనెలో విటమిన్ సి, పొటాషియం, కాల్షియం, జింక్ వంటి విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కూడా ఉంటాయి. అందుకే ప్రస్తుతం చాలా మంది చక్కెరకు బదులుగా తేనెను ఉపయోగిస్తున్నారు. అయితే, ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన తేనెను మధుమేహం ఉన్నవారు తేనెను మితంగా తినవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. తేనెలోని తియ్యదనం రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుందని చెబుతున్నారను.

అయితే, తేనెలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఇది మన రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతుందని చెబుతున్నారు. అలాగే తేనెలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇది బరువు పెరగడానికి దోహదం చేస్తుంది. అందుకే మధుమేహం ఉన్నవారు తేనెను తక్కువ పరిమాణంలో మాత్రమే తీసుకోవాలని చెబుతున్నారు.. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి తక్కువ పరిమాణంలో తేనె తీసుకోవాలి. ఒక టేబుల్ స్పూన్ తేనెలో 17 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. తేనెను ఇతర కార్బోహైడ్రేట్లతో కలిపి తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఆయుర్వేద వైద్యంలో తేనెను విలువైన ఔషధ పదార్థంగా పరిగణిస్తారు. తేనె జీర్ణ, శ్వాసకోశ సమస్యలను నివారించే అనేక పోషకాలు కలిగి ఉంటుంది. ఖాళీ కడుపుతో కాకుండా ఏదైనా ఆహారంతో తేనె తీసుకుంటే, రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.. అయితే, తేనె ఆరోగ్యకరమైనది అయినప్పటికీ, డయాబెటిక్ రోగులు తమ ఆహారంలో తేనెను చేర్చుకునే ముందు వైద్యుడి సలహా తీసుకోవడం మంచిది. ఆరోగ్యకరమని తేనెని ఎక్కువగా తీసుకోవడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు.. ఏదైనా సరే ఆరోగ్యకరమైనప్పటికీ వాటిని తక్కువ మొత్తంలో తీసుకున్నప్పుడే ఆరోగ్యానికి మంచిదని సూచిస్తున్నారు. దీంతో పాటు ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం పనికిరాదని సూచిస్తున్నారు.



## సన్నబడాలని ఉందా?



శరీర బరువు అదుపులో ఉంచుకోవాలని ఆశించేవారికి శుభవార్త! మన సంప్రదాయ భారతీయ ఆహారంలో ఒక అద్భుతమైన పోషకాహారం ఉంది. అదే సత్తు. కేవలం రుచిలో గొప్పదైన ఈ ఆహారం, బరువు తగ్గడానికి కూడా అద్భుతంగా పనిచేస్తుంది. ప్రొటీన్లు, పీచు పదార్థాలు పుష్కలంగా ఉండే సత్తు, మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతూనే బరువును నియంత్రించడంలో ఎలా సాయపడుతుందో ఇప్పుడు చూద్దాం. సత్తు, శనగలు లేదా ఇతర పప్పులను ఎండబెట్టి, వేయించి, మెత్తగా చేసిన పిండి. ఇది ప్రొటీన్, ఫైబర్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలతో నిండిన సంప్రదాయ భారతీయ సూపర్‌ఫుడ్. బరువు తగ్గాలనుకునేవారికి సత్తు గొప్ప ఎంపిక. ఇది త్వరగా కడుపు నింపుతుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. దీనితో అనవసరమైన చిరుతిళ్లు తగ్గించుకోవచ్చు, బరువు తగ్గించే ఆహారంలో ఇది ఉత్తమమైనది. సత్తులో ఉండే ప్రొటీన్ కండరాల నిర్మాణానికి సాయపడుతుంది, ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. దీంతో అనవసరంగా తినడం తగ్గుతుంది, బరువు తగ్గడానికి ఇది కీలకం. సత్తులో గల ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, కడుపు ఉబ్బరం, మలబద్ధకం నివారిస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ పోషకాలను సరిగా గ్రహిస్తుంది, జీవక్రియ మందగించడం వల్ల వచ్చే బరువు పెరుగుదలను అడ్డుకుంటుంది. ఐరన్, మెగ్నీషియం, కాల్షియం లాంటి ముఖ్యమైన పోషకాలు సత్తులో ఉంటాయి. ఇవి జీవక్రియ ప్రక్రియలకు మద్దతు ఇస్తాయి. జీవక్రియ పెరిగితే క్యాలరీలు సమర్థంగా ఖర్చవుతాయి, వేగంగా బరువు తగ్గవచ్చు. సత్తుకు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంది. అంటే ఇది శక్తిని నెమ్మదిగా విడుదల చేస్తుంది, రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరగడాన్ని, తగ్గడాన్ని నివారిస్తుంది. స్థిరమైన రక్తంలో చక్కెర ఆకలి బాధలను నియంత్రిస్తుంది, ఎక్కువగా తినే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

సత్తు సహజమైన డిటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది, శరీరం నుండి విష పదార్థాలను బయటకు పంపుతుంది. శుభ్రమైన వ్యవస్థ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, జీవక్రియను పెంచుతుంది, వ్యర్థాలను సమర్థంగా తొలగించడం ద్వారా బరువు తగ్గడానికి సాయపడుతుంది. అధిక క్యాలరీల ప్రాసెస్ చేసిన ఆహారాలకు భిన్నంగా, సత్తు సహజమైన శక్తి బూస్టర్. ఇది అనవసరమైన కొవ్వులు, చక్కెరలు లేకుండా నిరంతర శక్తిని అందిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి వ్యాయామానికి ముందు లేదా తర్వాత ఇది అద్భుతమైన పానీయం. సత్తును మజ్జిగ, జీలకర్ర పొడి, నల్ల ఉప్పుతో కలిపి తాగాలి. ఇది ప్రొటీన్ నిండిన, జీర్ణక్రియకు అనుకూలమైన పానీయం. మజ్జిగ జీర్ణక్రియకు, గట్ ఆరోగ్యానికి సాయపడుతుంది, సత్తు ప్రొటీన్, ఫైబర్ అందిస్తుంది. సత్తు రోటీ లేదా పరాటా: సత్తును గోధుమ పిండితో కలిపి పోషకమైన రోటీ లేదా పరాటా చేయాలి. ఈ కలయిక నిరంతర శక్తిని అందిస్తుంది, ఆకలి బాధలను తగ్గిస్తుంది, ఎక్కువగా తినకుండా చేస్తుంది. సత్తును బెల్లం, కొద్దిగా నెయ్యి కలిపి లడ్డూలు చేయాలి. ఈ ఆరోగ్యకరమైన శక్తి లడ్డూలు తీపి కోరికలను తీరుస్తాయి, బరువు పెరగకుండా చూస్తాయి. చక్కెర చిరుతిళ్లకు ఇది మంచి ప్రత్యామ్నాయం. సత్తు, తరిగిన కూరగాయలు, మసాలా దినుసులతో పిండి కలిపి పాన్‌కేక్‌లా కాల్చాలి. ఈ ప్రొటీన్ అధికంగా ఉండే వంటకం తేలికైనది, కడుపు నింపేది. ఇది ముఖ్యమైన పోషకాలను అందిస్తూ క్యాలరీల తీసుకోవడాన్ని నియంత్రిస్తుంది. ఈ వివిధ రూపాల్లో సత్తును రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా బరువు తగ్గించవచ్చు, అదే సమయంలో సరైన పోషణను, శక్తిని పొందవచ్చు.

## పాలలో లవంగాల పొడి కలిపి తాగితే..?



ప్రాచీన ఆయుర్వేద శాస్త్రంలో లవంగానికి ప్రత్యేక స్థానం ఉంది. దీని వాసనతో పాటు ఆరోగ్యానికి ఇచ్చే మేలు వల్ల ఇది మన జీవితంలో భాగమైంది. లవంగాలను పొడి చేసి పాలలో కలిపి తాగితే ఇది సాధారణ పానీయంగా కాకుండా శరీరానికి ఎన్నో రకాల లాభాలను అందించే ఔషధంగా మారుతుంది. లవంగాల్లో ప్రోటీన్, ఐరన్, కాల్షియం, కార్బోహైడ్రేట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి తగినంత శక్తిని అందించి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. పాలతో కలిపిన లవంగాల పొడి ఈ పోషకాలను శరీరానికి త్వరగా అందజేసే శక్తిని కలిగి ఉంటుంది. లవంగాన్ని పాలలో కలిపినప్పుడు.. అందులో కార్మినేటివ్, స్టిమ్యులెంట్ లక్షణాలు బలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని రక్తప్రసరణను మెరుగుపరచడమే కాకుండా.. రక్తపోటును కూడా నియంత్రించడంలో సహాయపడతాయి. అధిక బీపీ సమస్య ఉన్నవారు ఈ పానీయం రోజూ తాగితే క్రమంగా ఆ సమస్యలో ఉపశమనం కనిపించవచ్చు. ఏకధాటిగా పని చేసి అలసటకు లోనయ్యే వారు లేదా శారీరక శక్తి తగ్గినట్లు అనిపిస్తే లవంగాల పొడి కలిపిన పాలు తాగడం వల్ల తక్షణ శక్తిని అందుకోవచ్చు. ఈ మిశ్రమం శరీరంలోని బద్ధకాన్ని పోగొట్టి చురుకుదనాన్ని పెంపొందించగలదు. ముఖ్యంగా ఉదయాన్నే లేదా రాత్రి నిద్రకు ముందు తాగితే మంచి ఫలితం కనిపిస్తుంది. లవంగాల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, మెటబాలిజాన్ని వేగంగా నడిపించే గుణాలు.. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఫలితంగా బరువు తగ్గాలనుకునే వారికి ఇది సహాయకారిగా మారుతుంది. ఆహారం సరైన రీతిలో జీర్ణమవడానికి ఇది దోహదం చేస్తుంది. పేగుల వ్యవస్థను శుభ్రపరచడం, హానికరమైన బ్యాక్టీరియా చేరకుండా చూడడం లవంగాల ముఖ్యమైన లక్షణాల్లో ఒకటి. పాలతో కలిపిన లవంగాల పొడి మిశ్రమం గ్యాస్ సమస్యలు, కడుపులో గందరగోళాలు, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించగలదు. దీని వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా పనిచేస్తుంది. ఇంకా లవంగ పాలను నిత్యం తాగడం వల్ల ఎముకలు, దంతాలు బలంగా మారతాయి. ముఖ్యంగా వయస్సుతో వచ్చే ఎముకల బలహీనత, బోలు ఎముకల వ్యాధిని తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ఇందులోని కాల్షియం, ఫాస్ఫరస్, మాంగనీస్ వంటి ఖనిజాలు ఎముకల పటుత్వాన్ని పెంపొందిస్తాయి. సాధారణంగా మనం లవంగాన్ని వంటలలో రుచి కోసం ఉపయోగిస్తుంటాము. కానీ దీన్ని పొడిగా తయారు చేసి పాలలో కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి చాలా విలువైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఇది సహజసిద్ధమైన రోగనిరోధక శక్తిని పెంచే ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఈ డ్రింక్ రోజువారీ ఆహారంలో భాగంగా తీసుకుంటే శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే అధిక మోతాదులో తీసుకోకూడదు. మితంగా మాత్రమే తీసుకోవాలి.

## ఈ చపాతీలు తింటే ఆరోగ్యానికి మంచిదే..

పాతకాలం నుంచే మన దేశీయ వంటకాల్లో రాగి పిండికి ప్రత్యేకమైన స్థానం ఉంది. ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరమైన ఈ ఆహార పదార్థం అనేక పోషక విలువలతో నిండి ఉంటుంది. ముఖ్యంగా శక్తి, సహజ పోషణను ఆశించే వారికి రాగి పిండి ఉత్తమమైన ఎంపికగా నిలుస్తుంది. ప్రతిరోజూ శరీరానికి అవసరమైన ప్రోటీన్ ను పొందాలనుకుంటే.. రాగితో తయారైన చపాతీలను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వీటిలో ప్రోటీన్ శాతం మంచి స్థాయిలో ఉండటం వలన కండరాల అభివృద్ధికి సహాయపడుతుంది. రక్తంలో షుగర్ స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవాలనుకునే వారు రాగి చపాతీలను తినడం అలవాటు చేసుకోవాలి. ఎందుకంటే ఇవి తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉండటంతో రక్తంలో చక్కెర స్థాయి అకస్మాత్తుగా పెరగకుండా ఆపుతాయి. ఉదయాన్నే రాగి చపాతీని తీసుకుంటే శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుంది. ఇవి ఆహారాన్ని నెమ్మదిగా జీర్ణం అయ్యేలా చేయడం వల్ల ఆకలి త్వరగా కాకుండా ఉంటుంది. దీని వల్ల మీరు రోజువారీగా తక్కువ కేలరీలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఇలా బరువును నియంత్రించుకోవడానికి ఇది చాలా సహాయపడుతుంది. రాగి పిండిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వలన చర్మానికి నెమ్మదిగా మెరుపు వస్తుంది. చర్మంలోని మలినాలను తొలగించడంలో ఇవి సహాయపడతాయి. ఫలితంగా చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా కనిపిస్తుంది. ఐరన్, జింక్ వంటి ఖనిజాలు కూడా రాగిలో చాలా ఎక్కువగా ఉండటం వలన జుట్టు ఆరోగ్యంగా ఉండేందుకు ఇది తోడ్పడుతుంది. జుట్టు రాలడం, పొడి జుట్టు సమస్యలు ఉన్నవారికి ఇది సహాయకారి. రాగి పిండి తినే అలవాటు ఉన్నవారిలో ఎముకల బలాన్ని పెంచే కాల్షియం సరిపడా అందుతుంది. ఎముకల దృఢత్వానికి ఇది అవసరమైన సహాయాన్ని అందిస్తుంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు దీన్ని



ఆహారంలో భాగం చేసుకుంటే చాలా మంచిది. ఈ పిండిలో ఫైబర్ మోతాదు అధికంగా ఉండటంతో జీర్ణవ్యవస్థ సజావుగా పని చేస్తుంది. మలబద్ధకాన్ని నివారించడానికి ఇది సహాయపడుతుంది. గోధుమలలో ఉండే గ్లూటెన్ కు అలర్జీ ఉన్నవారికి రాగి పిండి ఉత్తమ ప్రత్యామ్నాయంగా ఉంటుంది. ఇది పూర్తిగా గ్లూటెన్ ఫ్రీ కాబట్టి అలాంటి సమస్యలు ఉన్నవారు ఈ ఆహారాన్ని భయపడకుండా సురక్షితంగా తినొచ్చు. రాగి పిండితో చేసిన చపాతీలు ఆరోగ్యానికి అనేక విధాలుగా ఉపయోగపడతాయి. ఇది సులభంగా జీర్ణమయ్యే ఆహారం కావడంతోపాటు, శరీరాన్ని పుష్టిగా ఉంచుతుంది. అందుకే ప్రతిరోజూ ఆహారంలో రాగి చపాతీలకు స్థానం ఇవ్వడం చాలా మంచిది.

## ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తున్నారా..?

ఆరోగ్యం మెరుగుపరచడానికి చాలా మంది ఉదయం ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తుంటారు. దీనిని సాధారణంగా ఫాస్టెడ్ కార్డియో అంటారు. అంటే ఉదయాన్నే ఏం తినకుండా వ్యాయామం చేయడం. ఇది కొవ్వు కరుగుదలకు బాగుంటుందని కొందరు పాటిస్తుంటారు. అయితే దీని వెనక ఉన్న నిజాలు తెలుసుకోకపోతే శరీరానికి నష్టం కలిగే అవకాశముంది. ఉపవాసం ఉన్నప్పుడు శరీరం వెంటనే అందుబాటులో ఉన్న ఇంధనాన్ని వాడుకుంటుంది. ఖాళీ కడుపుతో వ్యాయామం చేస్తే నేరుగా శరీరంలో పేరుకున్న కొవ్వు కరుగుతుందని కొందరు భావిస్తారు. కానీ నిజానికి



శరీరానికి అవసరమైన శక్తిని అందించకపోతే.. శరీరం కండరాల ప్రోటీన్లను కూడా శక్తిగా వాడే ప్రమాదం ఉంది. దీని వల్ల కండరాలు బలహీనపడతాయి. కండరాలు దెబ్బతినకుండా ఉండాలంటే వ్యాయామం ప్రారంభించే ముందు తేలికపాటి ఆహారం తీసుకోవడం చాలా అవసరం. ఇది శక్తిని అందించడమే కాదు.. శరీరం అలసట, తలనొప్పుల నుంచి తప్పించుకుంటుంది. కనీసం 40 నుంచి 45 నిమిషాల ముందు కొద్దిగా స్నాక్ తీసుకుంటే మంచిది. ముఖ్యంగా 50 ఏళ్లు దాటిన వారు ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయడం మంచిది కాదు. వీరు వ్యాయామం మొదలు పెట్టే ముందు తక్కువ మొత్తంలో అయినా శక్తినిచ్చే ఆహారాన్ని తీసుకోవడం అవసరం.

ఇది బీపీ, షుగర్ వంటి సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. తక్కువ క్యాలరీలతో శక్తినిచ్చే డ్రింక్ లు వ్యాయామానికి ముందు తీసుకోవచ్చు. ఉదాహరణకు బ్లాక్ కాఫీ లేదా కెఫిన్ ఉన్న ప్రీ వర్కవుట్ డ్రింక్స్. ఇవి అలసటను తగ్గించి.. శక్తిని పెంచుతాయి. అయితే ఇవి పరిమితంగా మాత్రమే తీసుకోవాలి. ఆయాసం లేకుండా శక్తి పొందాలంటే చిన్న అరటిపండు, యాపిల్ లేదా పాలతో కలిపి తీసుకునే డ్రైఫ్రూట్స్ బాదం, అంజీరా చాలా మంచివి. ఇవి శక్తిని త్వరగా అందిస్తూ.. వ్యాయామాన్ని సజావుగా కొనసాగించడానికి సహాయపడతాయి. కొంతమందికి ఉదయాన్నే ఏమీ తినాలనిపించదు. అటువంటప్పుడు తేలికపాటి గ్లూకోజ్ నీరు తాగడం ఒక మంచి ఎంపిక. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. వర్కవుట్ మధ్యలో కూడా దీనిని తీసుకోవచ్చు. ఖాళీ కడుపుతో వ్యాయామం చేసే ముందు మీ శరీరానికి తగిన శక్తిని అందించడం చాలా ముఖ్యం.

## చింతపండు ప్రయోజనాలు..!

చింతపండును రోజువారీ వంటలలో ఉపయోగిస్తే దాని నుండి మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు అంటున్నారు పోషకాహార నిపుణులు. చింతపండులో విటమిన్ సి, విటమిన్ బి, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఫైబర్ అధికంగా ఉండే చింతపండు తీసుకోవడం వల్ల శరీర జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. చింతపండు మంచి ప్రేగు కదలికను ప్రోత్సహిస్తుంది.

మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అధిక బరువు ఉన్నవాళ్లు చింతపండును తీసుకోవడం వల్ల బరువు కంట్రోల్లో ఉంటుంది. ఊబకాయం సమస్యతో బాధపడేవారు చింతపండు తీసుకుంటే మంచిది. చింతపండు శరీరం గ్లూకోజ్ వినియోగాన్ని పెంచడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. గుండె సమస్యల్ని పోగొట్టడానికి చింతపండు బాగా పనిచేస్తుంది. చింతపండు చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. చింతపండు తింటే శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెరుగుతుంది. దీంతో గుండె సమస్యలు రావు. షుగర్ ఉన్న వాళ్లు చింతపండు తీసుకుంటే మంచిది. షుగర్ ఉన్న వాళ్ళు చింతపండు తీసుకోవడంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. చింతపండును తీసుకోవడం వల్ల చర్మం హైడ్రేట్‌గా ఉంటుంది. పొడి చర్మం సమస్య దరి చేరదు. చర్మం పగలడం వంటి సమస్యలు రావు. జీర్ణక్రియను మెరుగుపరచడానికి చింతపండు అద్భుతంగా పనిచేస్తుంది. చింతపండులో పొటాషియంతో పాటుగా పాలీఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. చింతపండులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వలన కలిగే నష్టాన్ని తగ్గించగలవు. చింతపండును తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది. చింతపండులో యాంటీ ఇన్ఫ్లమెటరీ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వాపు, మంటను తగ్గించడానికి ఉపయోగపడతాయి. చింతపండు తింటే ఆర్థరైటిస్ లాంటి సమస్యలను కూడా తగ్గుతాయి. చింతపండును తీసుకోవడం వలన రోగ నిరోధకశక్తి కూడా పెరుగుతుంది. వివిధ రకాల అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు. ఆరోగ్యం బాగుంటుంది.



# సినిమా

## కిరణ్ అబ్బవరం కొత్త మూవీ అప్‌డేట్!



క మూవీ సూపర్ హిట్ తర్వాత యంగ్ హీరో కిరణ్ అబ్బవరం దిల్ రుబా అంటూ ప్రేక్షకుల ముందుకొచ్చారు. అయితే ఈ లవ్ స్టోరీ టాలీవుడ్ సినీ ప్రియులకు అంతగా కనెక్ట్ కాలేదు. మార్చిలో థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు ఫర్వాలేదనిపించినా కలెక్షన్లపరంగా రాబట్టిలేకపోయింది. ఈ మూవీ తర్వాత మరోసారి ప్రేమకథతోనే అభిమానుల ముందుకు రానున్నారు. తాజాగా తన కొత్త మూవీకి సంబంధించిన అప్‌డేట్ ఇచ్చారు కిరణ్ అబ్బవరం. అయితే ఈ సారి కాస్తా భిన్నంగానే ఉంటుందని అంటున్నాడు కిరణ్. 'ప్రేమ కథలు చాలానే ఉంటాయి%ొ%. కానీ ఇది మాత్రం .. రేపు కలుద్దాం' అంటూ అభిమానుల్లో అంచనాలు పెంచేశాడు. ఈ సినిమాకు సంబంధించి టైటిల్, గ్లింప్స్ సోమవారం విడుదల చేస్తామని ట్వీట్ చేశారు. ఈ మేరకు ఆయన పోస్టర్‌ను పంచుకున్నారు. పోస్టర్ చూస్తుంటే ఫుల్ లవ్ అండ్ ?రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గానే తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో గౌరీ ప్రియ హీరోయిన్‌గా నటిస్తోంది.

## తనకి బతకాలని లేదనే బాధని రష్మికతో పంచుకున్న అభిమాని..




ఛలో అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులని పలకరించి ఆ తర్వాత మంచి విజయాలు అందుకొని బాలీవుడ్‌లోను సత్తా చాటుతుంది. ఇప్పుడు పాన్ ఇండియా స్టార్‌గా మారిన ఈ ముద్దుగుమ్మ గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండతో ఎఫైర్ విషయంలో ఎక్కువగా వార్తలలో నిలుస్తూ ఉంటుంది. అయితే రష్మిక ఈ స్థాయికి రావడానికి చాలా కష్టాలు పడింది. ఆమె జీవితం పూలపాన్పు ఏమీ కాదు. చిన్నప్పుడుఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఈ అమ్మడు ఎన్నో అవరోధాలని ఎదుర్కొంటూ ఈ స్థాయికి చేరింది. బాల్యంలో తన తల్లిదండ్రులు అద్దె కట్టలేక ఎన్నోసార్లు ఇళ్లు మారాల్సి వచ్చిందని, పేరెంట్స్ పడుతున్న కష్టాలు చూసి కనీసం ఓ బొమ్మ కొనివ్వమని కూడా అడిగేదాన్ని కాదంటూ అప్పట్లో ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. అయితే చిన్నప్పుడు పడ్డ ఆ ఆర్థిక కష్టాలే తనకు డబ్బు విలువ తెలియజేసేలా చేసిందని పేర్కొంది. కెరీర్ విషయంలో స్థిరంగా ఉండాలని, మనసుకు నచ్చిన పని చేయాలని తాను అందరికీ సలహా ఇస్తానంటూ రష్మిక పేర్కొంది. కూర్గ్ లాంటి ఒక చిన్న పట్టణంలో పుట్టిన తాను, ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు కారణం వచ్చిన ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగడమే అని తెలియజేసింది. ఈ ప్రయాణంలో ఎదురయ్యేవి కఠినమైన పాఠాలు కావు, అన్నీ విలువైన అనుభవాలే. ఎల్లప్పుడూ ఉత్తమంగా ఉండేందుకు ప్రయత్నించండి. కానీ, ఇతరులను సంతోషపెట్టాలనే భారాన్ని మాత్రం మోయకండి. మీ ఆనందంపై దృష్టి సారించండి అని స్ఫూర్తిదాయకమైన సలహాలు ఇచ్చింది. ఇక ఒక అభిమాని, "జీవితంలో ప్రతిదీ తప్పుగా జరిగే సమయంలో, కనీసం బతకాలని కూడా అనిపించకపోతే, ఎలా ఎదుర్కోవాలి? నేను విలువలేని మనిషినిగా అనిపిస్తోంది. దయచేసి సూచనలివ్వండి" అంటూ రష్మికను అడిగారు.దానికి స్పందించిన రష్మిక.. , "నీకు నమ్మకంగా ఉన్న వాళ్ళ మధ్య ఉంటే ఈ రోజు కూడా గడిచిపోతుంది అని నమ్మాలి. అదే పనిని రేపూ, ఎల్లుండీ కొనసాగిస్తూ ఉంటే ఆ తరువాత నీకే అర్థం అవుతుంది.. నీవు ఎదుగుతున్నావు అని, కష్టాలని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నావు అని. ఆ తర్వాత నీ శక్తిని చూసి నీకే గర్వంగా అనిపిస్తుంది అంటూ రష్మిక చాలా తెలివిగా అభిమానికి సమాధానం ఇచ్చింది. ఆమెపై ప్రశంసల జల్లు కురుస్తుంది. కాగా, రష్మిక మందన్న గత రెండేళ్లలో నటించిన మూడు బ్లాక్‌బస్టర్ సినిమాలు యానిమాల్, పుష్ప 2, ఛావా ప్రపంచవ్యాప్తంగా ఏకంగా 3వేల 300 కోట్లకుపైగా వసూళ్లు సాధించిన విషయం తెలిసిందే.



## మ్యాడ్ హీరో గ్యాంబ్లర్స్ ట్రైలర్ మాములుగా లేదుగా.. పక్కా హిట్టేనా?

'మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్' సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన సంగీత్ శోభన్ ఇప్పుడు తన ప్రధాన పాత్రలో గ్లాంబ్లర్స్ అనే చిత్రంతో ప్రేక్షకులని పలకరించేందుకు సిద్ధమయ్యాడు. ఎప్పుడో విడుదల కావలసిన ఈ చిత్రాన్ని ఇప్పుడు థియేటర్స్‌లోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రమోషన్స్ జోరుగా చేస్తూ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నారు. నాలుగు రోజుల క్రితం టీజర్, ఫస్ట్ సాంగ్ ను రిలీజ్ చేసారు. తాజాగా ట్రైలర్ ను ఆవిష్కరించారు.'ఆడటం చేతగాని వాడికి జూదం అంటే నేరం అనిపిస్తుంది.. ఆడటం తెలిసిన వాడికి జూదం నేరం కాదు ' అంటూ ప్రారంభమైన ఈ ట్రైలర్ లో ఒక క్లబ్ లో జరిగే సన్నివేశాలను చూపించారు. ఇందులో కొందరు వ్యక్తులు క్లబ్ లో గేమ్ ఆడటం, హీరో వాళ్ళతో ఏదో డీల్ సెట్ చేసుకోవడం, దాని వెనుక ఇంకేదో మిస్టరీ ఉందని అనుకునేలా ఈ ట్రైలర్ ఉంది.ఈ చిత్రంలో మిస్టరీతో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ దండిగా ఉంటుందని అర్థమవుతుంది. మ్యాడ్, 'మ్యాడ్ స్క్వేర్' సినిమాల్లో కామెడీతో ఆకట్టుకున్న సంగీత్ శోభన్.. గ్యాంబ్లర్స్ అనే చిత్రంలో చాలా భిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. కౌబాయ్ తరహా కాస్ట్యూమ్స్ లో కనిపించి ఆకట్టుకున్నారు. ప్రశాంతి చారులింగా, రాకింగ్ రాకేష్, పృథ్వీరాజ్, సాయి శ్వేత, జస్విక, భరణి శంకర్, మల్హోత్ర శివ, శివారెడ్డి, శ్రీకాంత్ అయ్యంగార్, మధుసూదన్ రావు తదితరులు ఈ చిత్రంలో ఇతర పాత్రలు పోషించారు. ప్రముఖ రచయిత, దర్శకుడు విజయేంద్రప్రసాద్ దర్శకత్వంలో శ్రీవల్లి అనే సైన్స్ ఫిక్షన్ సినిమాను నిర్మించిన నిర్మాతలు సునీత, రాజ్‌కుమార్ బృందావనంలు రేష్మాస్ స్టూడియోస్, స్నాప్ అండ్ క్లాప్ ఎంటర్‌టైన్ మెంట్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కేవీస్‌కే చైతన్య ఈ చిత్రానికి దర్శకుడు. పూర్తి వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని రూపొందించగా, ఈ చిత్రం చిత్రం అన్ని వర్గాలను అలరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జూన్ 6న చిత్రాన్ని విడుదల చేయనున్నారు. మరి ఈ సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

## హిట్ మూవీ సీక్వెల్.. ఆఫర్ నేనే వదులుకున్నా

ఇంటర్నెట్‌డెస్క్: ఒకానొక సమయంలో దక్షిణాదిలో స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుని అనంతరం బాలీవుడ్‌లో పలు సినిమాల్లో యాక్ట్ చేశారు నటి ఇలియానా గత కొంతకాలంగా ఆమె సినిమాలకు దూరంగా ఉంటోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె ఇన్‌స్టా వేదికగా అభిమానులతో ముచ్చటించారు. నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు బదులిచ్చారు. ఇందులో భాగంగా ఓ నెటిజన్.. ఆమె నటించిన ఓ హిట్ మూవీ సీక్వెల్ గురించి ప్రశ్నించాడు. దానిపై ఆమె స్పందించారు. సీక్వెల్‌లో నటించే అవకాశం తొలుత తనకే వచ్చిందని.. కాకపోతే తానే దానిని వదులుకోవాల్సి వచ్చిందని వెల్లడించారు.

"మేడమ్.. 'రైడ్ 2' సినిమాలో మీరెందుకు నటించలేదు? మీ కమ్‌బ్యాక్ ఎప్పుడు ఉంటుంది?" అని నెటిజన్ అడగ్గా.. "సినిమాలను నేనెంతో మిస్ అవుతున్నా. నాక్కూడా ఆ సినిమాలో భాగం కావాలనిపించింది. 'రైడ్' నాకెంతో ప్రత్యేకమైన చిత్రం. మాలిని పాత్రలో మరోసారి ఒదిగిపోవాలనుకున్నా. మా దర్శకుడు రాజ్‌కుమార్ గుప్తా, నటుడు అజయ్ దేవ్‌గణ్‌తో కలిసి వర్క్ చేయాలని నాక్కూడా ఉంది. నిజం చెప్పాలంటే, సీక్వెల్ తెరకెక్కించాలనుకున్నప్పుడు టీమ్ నన్ను సంప్రదించింది. మళ్లీ యాక్ట్ చేయమని అడిగింది. కాకపోతే, అదే సమయంలో నాకు బాబు పుట్టాడు. దానివల్ల నా ప్రాధాన్యతలు మారిపోయాయి. 'రైడ్ 2' ప్రమోషన్స్‌లో వాణి కపూర్ ఎంతో యాక్టివ్‌గా పాల్గొన్నారు. ఈ పాత్రకు ఆమె కూడా ప్రత్యేకతను తీసుకువచ్చే ఉంటుందని నమ్ముతున్నా" అని ఇలియానా చెప్పారు. "భవిష్యత్తులో సినిమాల్లోకి వచ్చే అవకాశం ఉందా?" అని మరో నెటిజన్ ప్రశ్నించగా.. తప్పకుండా వస్తానని బదులిచ్చారు. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తితో ఇలియానా వివాహం జరిగింది. అదే ఏడాది ఒక బాబుకు ఆమె జన్మనిచ్చారు. "గర్భం ధరించాకా పనిచేయాలనుకున్నా.. కానీ ఈ సమయంలో తలెత్తిన కొన్ని ఆరోగ్య సమస్యల కారణంగా ఇంటికే పరిమితమవ్వాల్సి వచ్చింది. ఈ ప్రతికూల పరిస్థితుల్లో మా అమ్మ, నా భర్త మైఖేల్ నాకు అండగా నిలిచారు. ఈ సమస్యల నుంచి బయటపడే ధైర్యాన్ని నాలో నింపారు" అని గతంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. అజయ్ దేవ్‌గణ్ - ఇలియానా జంటగా నటించిన 'రైడ్' 2018లో విడుదలై విజయాన్ని అందుకుంది. దీనికి సీక్వెల్‌గా నిర్మించిన 'రైడ్ 2' మే ఆరంభంలో విడుదలైంది.



## ఒకే సినిమాకు రెండు క్లైమాక్స్‌లు.. 'హౌస్‌ఫుల్ 5' కొత్త ప్రయోగం!





బాలీవుడ్ కామెడీ ఫ్రాంచైజీ సిరీస్‌లో భాగంగా వస్తున్న 'హౌస్‌ఫుల్ 5' ఒక కొత్త ప్రయోగానికి సిద్ధమైంది. సాధారణంగా ఏ సినిమాకు అయిన ఒకే క్లైమాక్స్ ఉంటుందన్న విషయం తెలిసిందే. అయితే, ఈ సినిమా మాత్రం రెండు వేర్వేరు క్లైమాక్స్‌లతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. హౌస్‌ఫుల్ 5హౌస్‌ఫుల్ 5 అనే రెండు వెర్షన్లలో సినిమా విడుదల కానుంది. ఈ రెండు వెర్షన్లలో కేవలం క్లైమాక్స్‌లు మాత్రమే కాదు, 'కిల్లర్స్' (సినిమాలోని విలన్ పాత్రలు) కూడా భిన్నంగా ఉంటాయని తెలుస్తోంది. సాజిద్ నదియాద్‌వాలా నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో అక్షయ్ కుమార్, అభిషేక్ బచ్చన్, రితీష్ దేశ్‌ముఖ్, నానా పటేకర్ వంటి స్టార్ నటీనటులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుండి విడుదలైన "ఫుగ్గీ డ్యాన్స్" వంటి పాటలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. జూన్ 6, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న 'హౌస్‌ఫుల్ 5' ఈ వినూత్న ప్రయోగంతో ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో వేచి చూడాలి.

# కేబినెట్ లో ఎర్త్...బెర్త్...

# పది రోజుల్లో విస్తరణ...

**విజయవాడ :** కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. జూన్ 4 నాటికి కూటమి ఏడాది పాలన పూర్తి చేసుకోనుంది. గత ఏడాది జూన్ 4న ఫలితాలు వచ్చాయి. టిడిపి కూటమి సూపర్ విక్టరీ సాధించింది. అయితే అభివృద్ధి పనులపై ఫుల్ ఫోకస్ పెట్టింది. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభించింది. ఈ నెలలోనే రెండు కీలక పథకాలకు శ్రీకారం చుట్టనుంది. అయితే రాజకీయంగా పట్టు పెంచుకునేందుకు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా పెద్ద ఎత్తున నామినేటెడ్ పదవులను ప్రకటించింది. అయితే ఇప్పుడు ఏడాది పాలన సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇంకా పెండింగ్లో ఉన్న నామినేటెడ్ పదవులతో పాటు మంత్రివర్గ విస్తరణ చేపట్టాలని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. మెగా బ్రదర్ నాగబాబుకు మంత్రి పదవి పై హామీ ఇచ్చారు. ఒకవేళ మంత్రివర్గ విస్తరణ జరిగితే నాగబాబు తో పాటు బిజెపి ఎమ్మెల్యే ఒకరికి క్యాబినెట్లో అవకాశం కల్పించే పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది.రాజ్యసభ పదవుల భర్తీ సమయంలో నాగబాబుకు సర్దుబాటు చేయలేకపోయారు. ఆ సందర్భంలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రకటన చేశారు. మెగా బ్రదర్ నాగబాబును రాష్ట్ర క్యాబినెట్లోకి తీసుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. అందుకు తగ్గట్టుగానే నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. కానీ ఇంతవరకు ఆయనకు మంత్రి పదవి ప్రకటించలేదు. ఎప్పుడు అనేది ఇంతవరకు స్పష్టత రావడం లేదు. అయితే ఇప్పుడు ఏడాది పాలన పూర్తవుతున్న తరుణంలో కొందరు మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు అసహనంతో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మంత్రివర్గ ప్రక్షాళన తప్పదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మారుతున్న లెక్కలతో మంత్రివర్గ ప్రక్షాళన తప్పదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సీఎం చంద్రబాబు సైతం ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచిస్తున్నారు. అయితే కొందరి మంత్రుల పనితీరులో మార్పు రాకపోవడంతో వారిని మార్చేందుకు సిద్ధపడుతున్నట్లు ప్రచారం సాగుతోంది.ప్రస్తుతం రాష్ట్ర క్యాబినెట్లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. 25 మంది మంత్రులకు గాను 24 మంది



మాత్రమే ఉన్నారు. ఖాళీగా ఉన్న ఆ స్థానాన్ని నాగబాబుతో భర్తీ చేస్తారు. అదే సమయంలో బిజెపికి మరో మంత్రి పదవి కేటాయించాలన్న డిమాండ్ వస్తోంది. ఇప్పటికే కేంద్రంలో తెలుగుదేశం పార్టీకి రెండు మంత్రి పదవులు కేటాయించారు. ఈ లెక్కన ఏపీలో కూడా బిజెపికి మరో మంత్రి పదవి ఇవ్వాలని కేంద్ర పెద్దలు కోరుతున్నట్లు సమాచారం. అయితే ఇప్పుడు బిజెపికి మంత్రి పదవి ఇవ్వాలంటే ఒక మంత్రి ఉద్వాసన ఖాయం. అయితే ఒకరినే మంత్రి పదవి నుంచి తొలగిస్తే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. పనితీరు బాగాలేని ఓ ముగ్గురు నుంచి ఐదుగురు మంత్రులను తొలగిస్తే.. వారి స్థానంలో కొత్త వారికి అవకాశం ఇవ్వొచ్చని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే అనవసరంగా తేనె తుట్టను కదుపుతారా? అన్నది ఒక అనుమానమే.పనితీరు బాగా లేకపోవడంతో.. మహానాడు విజయవంతంగా పూర్తయింది. టిడిపి శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఇటువంటి పరిస్థితుల్లో ఓ ముగ్గురు మంత్రులను తప్పిస్తారని ప్రచారం జరుగుతోంది. వారి పనితీరు ఏమాత్రం ఆశాజనకంగా లేదని తెలుస్తోంది. ఇంతకుముందే సీఎం చంద్రబాబు పలుమార్లు వారిని హెచ్చరించినట్లు సమాచారం. ముఖ్యంగా గోదావరి జిల్లాకు చెందిన ఓ మంత్రి పనితీరు అస్సలు బాగోలేదని.. ఆయనపై వివాదాలు నడుస్తున్నాయని ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ఓ మంత్రి సైతం పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారని తెలుస్తోంది. ఈ జాబితాలో రాయలసీమ జిల్లాకు చెందిన ఓ మంత్రి కూడా ఉన్నారని సమాచారం. అయితే టీడీపీలో చాలామంది ఆశావహులు ఉన్నారు. అనవసరంగా ఇప్పుడు మంత్రి పదవులను గెలికితే అసలుకే ఎసరు వస్తుందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. అందుకే సీఎం చంద్రబాబు ఆచితూచి నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# శ్రీ శైలం ప్రాజెక్టుకు పొంచి ఉన్న ప్రమాదం

**కర్నూలు :** తెలుగు రాష్ట్రాలకు కీలకమైన శ్రీశైలం డ్యామ్‌కు పెద్ద ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు. గతంలోనే పలు నిపుణుల బృందాలు, ప్యానళ్లు, కమిటీలు డ్యామ్‌ను పరిశీలించాయి. శ్రీశైలం ప్రాజెక్టు గేట్ల నుంచి నీరు కిందపడే ప్రాంతంలో భారీ గుంత ఏర్పడి.. అది అంతకంతకూ పెరిగి పునాదులు బయటపడే వరకు వెళ్లింది అంటున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ శ్రీశైలం డ్యామ్ దుస్థితిపై గతంలోనే ఆందోళన వ్యక్తం చేసింది. అసలు శ్రీశైలం డ్యామ్ ఎందుకు ప్రమాదంలో చిక్కుకుంది?.. ఎలా ఆ సమస్యను ఎలా పరిష్కరించాలనే చర్చ జరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర ప్లంజ్‌పూల్ గుంత పెద్దది కావడం వల్ల డ్యామ్‌కు ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు.డ్యామ్ దగ్గర నీరు భూమిని కోసుకుంటూ వెళ్లడంతో.. డ్యామ్ అడుగు భాగానికి కూడా ఆ గుంత వ్యాపిస్తుందని.. దాని వల్ల డ్యామ్ పునాదులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందంటున్నారు. ఇలా శ్రీశైలం ప్రాజెక్టుకు పెద్ద ప్రమాదం పొంచి ఉందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెబుతోంది. శ్రీశైలం డ్యామ్ స్పిల్‌వే నుంచి గేట్లు ఎత్తి నీళ్లు కిందకు వదిలిన సమయంలో.. ఎత్తైన ప్రదేశం నుంచి నీళ్లు నేలపై పడితే గుంతలా ఏర్పడుతుంది. ఇప్పుడు శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర కూడా అదే జరుగుతోంది.. శ్రీశైలం డ్యామ్ గేట్లు తెరిచన సమయంలో నీళ్లు పడిన చోట భూమిపై గుంత ఏర్పడి ప్రాజెక్ట్ పునాదుల వరకు వెళుతోంది.. దానిని ప్లంజ్ పూల్ అంటారు. అలా నీళ్లు పడటంతో రివర్ బెడ్‌ను కోసేస్తోంది.. ఆ క్రమంలో గుంత పెద్దదిగగా మరుతుంది. అక్కడ గుంత చాలా లోతు ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.వాస్తవానికి 1980లోనే ఈ సమస్య ఉందని గుర్తించారు.. దాని కోసం యాప్రాన్‌ను రక్షణగా నిర్మించారు. అలాగే ఇబ్బందులు రాకుండా స్టీల్ సిలిండర్లను ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటుతో ఎత్తు నుంచి నీళ్లు కిందపడినా భూమి కొట్టుకుపోకుండా ఉంటుంది. కానీ 2009లో వరదలతో ఆ స్టీల్ సిలిండర్లు కూడా కొన్ని కొట్టుకుపోగా.. మరికొన్ని ధ్వంసం అయ్యాయి. ఆ గుంతను సెట్ చేయడానికి, అక్కడ మళ్లీ స్టీల్ సిలిండర్లు పెట్టడానికి, ఆ ప్లంజ్ పూల్ విస్తరించకుండా తక్షణ ఏర్పాట్లు చేయడానికి.. ఎడమ, కుడి వైపుల నది ప్రవాహం ఎక్కువగా వచ్చిన సమయంలో కొండచరియలు విరిగిపడకుండా, కోతకు గురికాకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. గతంలో రిపేర్లకు రెండున్న కోట్లు అడిగితే రూ.40 లక్షలే ఇచ్చారని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెబుతోంది. ప్లంజ్ పూల్ పూర్తిస్థాయిలో రీడిజైన్ చేయాలన్నారు. మోడ్రన్ జియో టెక్నికల్ ఎక్విప్‌మెంట్ ఉండాలని సూచించారు.. ఈ ఎక్విప్‌మెంట్ ఉంటే డ్యామ్‌కు ఇబ్బందులుంటే పసిగట్టి అలర్ట్



చేస్తుంది అంటున్నారు.గతంలోనే ఈ ప్లంజ్‌పూల్ గుంత వల్ల శ్రీశైలం డ్యామ్‌కు ఇబ్బంది ఉందని నిపుణుల బృందాలు హెచ్చరించాయి. అయితే ఇటీవల ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై అధ్యయనం కోసం రూ.14 కోట్లు మంజూరు చేసింది అంటున్నారు. ప్రాజెక్టులోని ప్లంజ్‌పూల్ సమస్యపై అధ్యయనం చేయడానికి సీడబ్ల్యూపీఆర్‌సీకి అనుమతి ఇవ్వాలని ఇంజనీర్లు ప్రభుత్వానికి నివేదిక పంపారు. అలాగే ఇటీవల దీనిపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశంలో చర్చించారు. తెలంగాణ అధికారులు వెంటనే అధ్యయనం చేయించాలని కోరారు.. ఏపీ ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని బోర్డు సూచించింది. ప్రాజెక్టు ఇంజనీర్లు చంద్రబాబు ప్లంజ్‌పూల్ సమస్య, మరమ్మతుల గురించి వివరించారు. దీనిపై ఏపీ ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కేఆర్ఎంబీ సూచించింది. అయితే ఆ తర్వాత ఈ సమస్య పరిష్కారం దిశగా అడుగులుపడలేదు అంటున్నారు

### నిండు కుండలా ప్రాజెక్టులు

భారీ వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు పెడుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాల ప్రభావంతో?కృష్ణా బేసిన్ లోని ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. జురాల నిండుకుండలా ఉండగా? మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది.కొద్దిరోజులుగా ఏపీకి ఎగువన ఉన్న రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రభావంతో కృష్ణమ్మ పరుగులు మొదలయ్యాయి. బేసిన్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ పరిధిలోని జూరాల నిండుకుండను తలపిస్తోంది. జూరాలతో పాటు సంకుశుల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారుజూరాలకు వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో? కొన్ని గేట్లు కొంత మేర పైకి ఎత్తిని నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు జూరాల జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తిని కూడా ప్రారంభించారు. ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాల్వలకు నీటిని విడుదల చేస్తున్నారు.ఇక జూరాల నుంచి కృష్ణమ్మ పరుగులు పెట్టడంతో.. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో డ్యామ్ లోని నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది ఉదయం రిపోర్ట్ ప్రకారం?. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 826 దాటింది. నీటినిల్వ 46 టీఎంసీలకుగా నమోదైంది. ఎగువ నుంచి 55,999 క్యూసెక్కుల వరద వస్తుండగా?ఔట్ ఫ్లో 800 ఉంది. వరద ప్రవాహం కొనసాగుతున్న క్రమంలో? నీటినిల్వలు మరింత పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.శ్రీశైలం పూర్తి స్దాయి నీటి మట్టం 885 అడుగులుగా ఉంటుంది. ఫలితంగా శ్రీశైలం డ్యామ్ నిండడానికి మరికొన్ని రోజులు పడుతుంది. పూర్తిస్థాయిలో డ్యామ్ నిండాలంటే 885 అడుగులకు నీరు చేరాల్సి ఉంటుంది. పూర్తిస్థాయిలో నిండిన తర్వాత గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తారు. ఎగువ రాష్ట్రాల్లోనే కాకుండా ఏపీలోనూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో?. శ్రీశైలం ప్రాజెక్ట్ ఈసారి ముందుగానే నిండటం ఖాయంగానే కనిపిస్తోంది.మరోవైపు నాగార్జున సాగర్ లో పరిస్థితి చూస్తే ఇవాళ ఉదయం రిపోర్ట్ ప్రకారం నీటిమట్టం 512.4 గా ఉంది. ఇక 135.78 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇన్ ఫ్లో 10,176 గా ఉండగా? 10,176 క్యూసెకుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఇక పులిచింతల ప్రాజెక్టు వద్ద పరిస్థితి చూస్తే?. 159.77 అడుగుల నీటిమట్టం ఉంది. 25.29 టీఎంసీల నీటి నిల్వ ఉంది.ఇన్ ఫ్లో నిల్ ఉండగా? ఔట్ ఫ్లో 300 క్యూసెక్కులుగా ఉంది. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండిన తర్వాత? గేట్లు ఎత్తితే పులిచింతలకు భారీగా వరద నీరు వచ్చి చేరే అవకాశం ఉంటుంది. మరోవైపు ప్రకాశం బ్యారేజీకి స్వల్పంగా వరద నీరు చేరుతోంది

## అరాచక శక్తులను కాపాడటానికి రాజకీయాన్ని వాడుకోవద్దు

-మొదటిపేజీ తరువాయి

పూర్తయిపోతుందన్నారని.. ఈ గంజాయి బ్యాచ్‌ను చూసుకునే ఆయన అలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. లా అండ్ ఆర్డర్ అంటే ఈ బ్యాచ్‌కు భయం లేకుండా తయారయిందని చెప్పారు. ఎన్నికల పోలింగ్ రోజు సుధాకర్ అనే వ్యక్తిని మీ పార్టీకి చెందిన గంజాయి బ్యాచ్ దాడి చేయడం నిజం కాదా? అని వైఎస్ జగన్‌ను మంత్రి నాదెండ్ల మనోహర్ సూటిగా ప్రశ్నించారు. అరాచక శక్తులను కాపాడటానికి రాజకీయాన్ని వాడుకో వద్దంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌కు హితవు పలికారు. తెనాలి పర్యటనపై ఆలోచించుకోవాలని వైఎస్ జగన్‌కు ఈ సందర్భంగా ఆయన కీలక సూచన చేశారు. గత ఐదేళ్లలో ఈ బ్యాచ్ ఎంత మందిని ఇబ్బంది పెట్టారన్నారు. ఇక తెనాలిలోని ఐతా నగర్‌లో ఎంతో మంది తల్లులు భయభ్రాంతులకు గురయ్యారన్నారు. గంజాయి మత్తు ద్వారా ఎంతో మంది యువత చెడు మార్గం పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి కోసం ఒక యువకుడు తల్లినీ కొట్టడానికి కూడా వెనకాడటం లేదన్నారు. వల్లభా పురం అనే గ్రామంలో గంజాయి విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని చెప్పారు. మీ హయంలో లా అండ్ ఆర్డర్ కోసం మీరు ఏమి చేశారంటూ వైఎస్ జగన్‌ను ఆయన సూటిగా నిలదీశారు. తెనాలిలో పర్యటించి వైఎస్ జగన్ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. గతంలో అమలాపురంలో కులాలు మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందాలని చూసిన విషయాన్ని అప్పుడే మర్చిపోయారా? అంటూ వైఎస్ జగన్‌కు మంత్రి నాదెండ్ల మనోహర్ చురకలంటించారు.

## రాజీనామా చేస్తా..

-మొదటిపేజీ తరువాయి

సవాల్ చేశారు. ఈ మేరకు నారా లోకేష్ తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్' లో.. 'ఫేక్.. ఫ్యాక్ట్' అంటూ జగన్ ఫొటోతో కూడిన ఒక పోస్ట్ చేశారు.

ఆ పోస్ట్ లో లోకేష్ ఏం చెప్పారంటే.. 'వైఎస్ జగన్ గారికి ఓపెన్ ఛాలెంజ్.. మీరు చేసిన ఆరోపణలు నిరూపిస్తే నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తాను. మీరు చేసిన ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పండి చాలు. ఆరోపణలు చేయడం, పారిపోవడం జగన్ రెడ్డి గారికి కొత్తేమీ కాదు. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ మీరు తీవ్ర ఆరోపణ చేశారు. నేను స్పష్టంగా మరోసారి చెబుతున్నా.. ఉర్సా కంపెనీకి విశాఖలోని ఐటి పార్క్ హిల్ – 3 లో ఎకరం కోటి రూపాయలు చొప్పున మూడున్నర ఎకరాలు కేటాయించాం. కాపులుప్పాడలో ఎకరం యాభై లక్షల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించాం. బురదజల్లి ప్యాలస్ లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండి. ఛాలెంజ్‌కు సిద్ధమా జగన్ రెడ్డి గారు?' అంటూ సవాల్ చేశారు నారా లోకేష్.

ఇంకా, నారా లోకేష్ తన పోస్ట్‌లో ఏమన్నారంటే.. 'మీ ఐదేళ్ల విధ్వంస పాలనలో ఒక్క కంపెనీ తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నాం. పెద్ద ఎత్తున పెట్టుబడులు రాబడుతున్నాం. కంపెనీలు రావడం, యువతకు ఉద్యోగ అవకాశాలు రావడం చూసి మీరు తట్టుకోలేకపోతున్నారు. ఈనో వాడండి కాస్త రిలీఫ్ వస్తుంది.' అంటూ సెటైరికల్ చురకలంటించారు నారా లోకేష్. మరి ఈ సవాల్‌ను వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకుంటారో.. లేదో చూడాలి.ఇంటర్నెట్ డెస్క్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్, ఫన్నీ.. ఫన్నీ సెటైర్లు విసిరారు ఏపీ మంత్రి నారా లోకేష్. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ జగన్ చేసిన ఆరోపణలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు లోకేష్. బురద జల్లి ప్యాలస్‌లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండంటూ సవాల్ చేశారు. ఈ మేరకు నారా లోకేష్ తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్' లో.. 'ఫేక్.. ఫ్యాక్ట్' అంటూ జగన్ ఫొటోతో కూడిన ఒక పోస్ట్ చేశారు. ఆ పోస్ట్ లో లోకేష్ ఏం చెప్పారంటే.. 'వైఎస్ జగన్ గారికి ఓపెన్ ఛాలెంజ్.. మీరు చేసిన ఆరోపణలు నిరూపిస్తే నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తాను. మీరు చేసిన ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పండి చాలు. ఆరోపణలు చేయడం, పారిపోవడం జగన్ రెడ్డి గారికి కొత్తేమీ కాదు. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ మీరు తీవ్ర ఆరోపణ చేశారు. నేను స్పష్టంగా మరోసారి చెబుతున్నా.. ఉర్సా కంపెనీకి విశాఖలోని ఐటి పార్క్ హిల్ – 3 లో ఎకరం కోటి రూపాయలు చొప్పున మూడున్నర ఎకరాలు కేటాయించాం. కాపులుప్పాడలో ఎకరం యాభై లక్షల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించాం. బురదజల్లి ప్యాలస్ లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండి. ఛాలెంజ్‌కు సిద్ధమా జగన్ రెడ్డి గారు?' అంటూ సవాల్ చేశారు నారా లోకేష్. ఇంకా, నారా లోకేష్ తన పోస్ట్‌లో ఏమన్నారంటే.. 'మీ ఐదేళ్ల విధ్వంస పాలనలో ఒక్క కంపెనీ తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నాం. పెద్ద ఎత్తున పెట్టుబడులు రాబడుతున్నాం. కంపెనీలు రావడం, యువతకు ఉద్యోగ అవకాశాలు రావడం చూసి మీరు తట్టుకోలేకపోతున్నారు. ఈనో వాడండి కాస్త రిలీఫ్ వస్తుంది.' అంటూ సెటైరికల్ చురకలంటించారు నారా లోకేష్. మరి ఈ సవాల్‌ను వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకుంటారో.. లేదో చూడాలి.

## ఆ మూడు శాఖలపైనే జనసేన దృష్టి

**విజయవాడ :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ తమ పార్టీకి కేటాయించిన మూడు శాఖలపై మాత్రం ఫోకస్ పెట్టారు. ఉప ముఖ్యమంత్రిగా మిగిలిన శాఖలను ఆయన ఇటీవల కాలంలో పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం ఏర్పాటయిన తొలినాళ్లలో హోంశాఖపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు అప్పుడు సంచలనమే అయ్యాయి. హోంమంత్రికి చేతకాకుంటే తాను ఆ శాఖను తీసుకోవాల్సి వస్తుందని కూడా అని ఆయన ఒకరకంగా టీడీపీకి కేటాయించిన శాఖలపై కూడా కాస్త కటువుగానే వ్యవహరించేవారు. కానీ గత కొద్ది రోజుల నుంచి మాత్రం తమ పార్టీకి కేటాయించిన శాఖల పర్యవేక్షణకు మాత్రమే పరిమితమయినట్లు కనిపిస్తుంది. మిగిలిన శాఖల జోలికి ఆయన పోవడం లేదు.ప్రధానంగా తాను నిర్వహిస్తున్న గ్రామీణాభివృద్ధి శాఖతో పాటు అటవీ శాఖపై కూడా ఇప్పటికే పట్టు సంపాదించిన పవన్ కల్యాణ్ స్థానిక సంస్థలకు నిధులను విడుదల చేయడంలో సక్సెస్ అయ్యారు. గ్రామీణ రహదారులను మెరుగుపర్చేందుకు కూడా నిధులను కేటాయించారు. ప్రతి గ్రామంలో రక్షిత మంచినీటి సదుపాయాన్ని కల్పించేలా తగిన చర్యలు తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాటు వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలను కూడా రాష్ట్రానికి తీసుకు వచ్చి గ్రామీణాభివృద్ధి పాలనలో గతంలో ఎన్నడూ రాని విధంగా నిధులు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ నేతలతో ఉన్న సత్సంబంధాలతో మెరుగ్గా నిధులను రాష్ట్రానికి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఇక తన పార్టీకి చెందిన కందుల దుర్గేష్ కు పర్యవేక్షిస్తున్న సినిమాటోగ్రఫీ, టూరిజంపైన కూడా పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ముఖ్యంగా సినీ థియేటర్లలో బంద్ కు ఎగ్జిబిటర్లు పిలుపు నిచ్చిన తర్వాత పవన్ కల్యాణ్ స్వయంగా రంగంలోకి దిగారు. థియేటర్లలో సోదాలు, దాడులు చేయిస్తూ ఆహార పదార్థాల ధరలను తగ్గించేలా చర్యలు తీసుకున్నారు. తన సినిమా హరిహర వీరమల్లు రిలీజ్ కు ముందు ఈ బంద్ నిర్ణయం పై ఆగ్రహంతో పవన్ ఈ దాడులు చేయిస్తున్నారన్న విమర్శలు వినిపించినప్పటికీ థియేటర్లలో ఆహార వస్తువుల ధరలు పది నుంచి ఇరవై శాతానికి తగ్గిస్తూ యాజమాన్యాలు నిర్ణయం తీసుకోవడంతో పవన్ చర్యల వల్లనేనని ప్రజలు భావిస్తున్నారు. మరో ముఖ్యమైన శాఖ పౌర సరఫరాల శాఖ. ఈ శాఖ చాలా కీలకమైనది కూడా. పేదలతో నిత్యం టచ్ లో ఉండే శాఖ కావడంతో పవన్ దీనిపై కూడా దృష్టిపెట్టారు. పవన్ కల్యాణ్ నేరుగా రంగంలోకి దిగి రేషన్ దుకాణాలను ఈ రోజు నుంచి రెండు పూటలా నిర్వహించేలా ఆదేశాలు విడుదల చేయించగలిగారు. అంతేకాదు ఆదివారం కూడా రేషన్ సరుకులు ఇవ్వాలని తెలిపారు. రేషన్ ను గత ప్రభుత్వం వాహనాల ద్వారా అందచేయడం వల్ల ఎక్కువగా దుర్వినియోగం అవుతుందని, అందుకే రేషన్ దుకాణాల ద్వారానే పంపిణీ చేయాలని నిర్ణయించడం వెనక కూడా పవన్ కల్యాణ్ ఆలోచన ఉంది. రేషన్ దుకాణాల్లో బియ్యంతో పాటు నూనె, పప్పు వంటి వస్తువులను కూడా చౌకగా సరఫరా చేయాలని నిర్ణయించారు.మొత్తం మీద పవన్ కల్యాణ్ మూడింటిపైనే దృష్టి పెట్టినట్లు కనిపిస్తుంది. తమకు అప్పగించిన శాఖల్లో వైఫల్యం ఉండకూడదన్నది ఆయన ఆలోచనగా ఉంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.